# క్రాంతి

లోపలి పేజీల్లో...


గాజా స్ట్రిప్ పై దాడి ....... 5
చిలీలో ప్రజా పోరాటం ....... 9
ఆజాదీకా అమృత్ ....... 15
గ్లోబలైజేషన్ ....... 31
ఐ.సి.ఎస్.పి.డబ్ల్యు.ఐ ....... 41
సి.పి.పి. సంఘీభావం ....... 44
అమరుల సంస్మరణ ....... 46



సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి, తెలంగాణ,ఎ.ఓ.బి కమిటీల అధికార పత్రిక

సంపుటి: 47 సంచిక: 3 జూలై - సెప్టెంబర్ 2022 వెల: పది రూపాయలు


## అమెరికా ప్రపంచాధిపత్య వ్యూహానికి బలికానున్న తైవాన్

అమెరికా అధ్యక్షుడు ఇటీవల "తైవాన్ రక్షణకు పూనుకుంటాం" అని ప్రకటన చేశాడు. కొన్ని రోజుల ముందు రక్షణ శాఖ కార్యదర్శి మార్క్ ఎస్పర్ తైవాన్‌కు అట్లాంటిక్ కమీషన్ ప్రతినిధి వర్గాన్ని తీసుకు వెళ్లి ఒక అమెరికా యుద్ధ నౌక, యుఎస్ఎస్ బెన్‌ఫోల్డ్, మిస్సైల్ విధ్వంసక వాహకం తైవాన్ జలసంధిలో ప్రవేశించినట్లు అయితే, ఒకే చైనా విధానానికి ముగింపు పలికినట్లే అన్నాడు. యుఎస్ మిలిటరీ ఈ మధ్యకాలంలో 4 అమెరికా యుద్ధనౌకలను తైవాన్

అమెరికన్ సామ్రాజ్యవాదం ఒక పక్కన రష్యాకి వ్యతిరేకంగా ఉక్రెయిన్‌లో పరోక్ష యుద్ధాన్ని నడుపుతూ, 'తైవాన్' కేంద్రంగా చైనాకి వ్యతిరేకంగా మరో యుద్ధరంగాన్ని ప్రారంభించే చర్యలను కొనసాగిస్తున్నది. అమెరికా ప్రభుత్వం మరియు నాటో కూటమి రష్యాను రెచ్చ గొట్టి, పశ్చిమ సరిహద్దుల దాకా వాటి మిలటరీ కూటములను విస్తరించుకుంటున్నాయి. ఆసియా పసిఫిక్ భూ భాగంలో తమ ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి.




తూర్పు ప్రాంతంలో మోహరించింది. అవి యుఎస్ఎస్ రీగన్ కారియర్ స్ట్రైక్ గ్రూపు, ది యుఎస్ఎస్ ట్రిపోలీ, యుఎస్ఎస్ యాంటీ ఈటమ్ మరియు యుఎస్ఎస్ హిగ్గిన్స్. ఈ నేపథ్యంలోఅమెరికా స్పీకర్ నాన్సి పెలోసి మిలటరీ వైమానిక రక్షణలో తైవాన్‌కు చేసిన అధికారిక పర్యటన చైనాను రెచ్చగొట్టడానికే.

### చారిత్రక నేపథ్యం:

అమెరికా సామ్రాజ్యవాదులు దీర్ఘకాలంగా ఆసియాలో తమ ఆధిపత్యం కోసం తైవాన్‌ని పావుగా వాడుకున్నారు. ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లో అమెరికా వ్యూహంలోని భౌగోళిక, రాజకీయ

అవసరాలకి అనుగుణంగా తైవాన్‌ని ఒక ఆర్థిక, మిలటరీ శక్తిగా అభివృద్ధి పరిచింది. "ఫస్ట్ ఐలాండ్ చైన్'లో తైవాన్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా గుర్తిస్తున్నది. చైనా అభివృద్ధి చెంది, విస్తరించి సామ్రాజ్యవాదంగా మారే క్రమంలో అమెరికాకు తైవాన్ అవసరం వ్యూహాత్మకంగా మరింత పెరిగింది. తైవాన్‌లో గ్రూపులను ప్రోత్సహించి, అధికంగా నిధులు వెచ్చించి చైనా చేసే విలీన ప్రయత్నాలను బలహీనపరిచేందుకు తైవాన్ స్వతంత్రం కోసం పోరాడమని వారిని ప్రోత్సహించింది. తైవాన్ మిలటరీ బలాన్ని పెంచడానికి నిధులను గుమ్మరించింది.

తైవాన్ ప్రజలు చైనాలో 85 శాతంగా వున్న హాన్ జాతికి చెందిన వారు. 17వ శతాబ్దం నుంచి చైనాలో భాగంగా వున్నారు. చైనాలోని మింగ్ రాజుల ఆధీనంలో వున్న ఆదివాసుల ద్వీపాలను దచ్చి, స్పానిష్ వలస పాలకులు ఆక్రమించారు. వారిని అక్కడి నుండి తరిమి వేసి క్వింగ్ సామ్రాజ్యం కలుపుకుంది.

18,19 శతాబ్దాలంతటా తైవాన్ చైనాలో అంతర్భాగంగానే వుంది. సామ్రాజ్యవాదంగా ఎదిగిన జపాన్ 1895లో తైవాన్‌ని తన వలసగా మార్చుకుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఓటమి పాలై 1945లో ఆ భూ భాగాలను విడిచి పెట్టే వరకు ఆ ద్వీపాలన్నీ జపాన్ ఆధీనంలోనే వున్నాయి. అదే సం॥ చైనాలో అధికారంలో చాంగ్-కై-షేక్ నాయకత్వంలోని కొమింగ్‌టాంగ్ ప్రభుత్వం తైవాన్‌లో జపాన్ లొంగుబాటుని ఆమోదించింది. 1945-1949 వరకు అమెరికా మద్దతు వున్న చాంగ్-కై-షేక్ ప్రభుత్వానికి, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని విప్లవ శక్తులకి మధ్య అంతర్యుద్ధం జరిగింది. 1949 అక్టోబర్ 1న సిపిసి దేశ వ్యాప్త విజయాన్ని, ప్రజల ప్రజాస్వామిక గణతంత్ర చైనాని ప్రకటించింది. 1949 డిసెంబర్‌లో ఓడిపోయిన కొమింగ్‌టాంగ్ బలగాలు చైనా ప్రధాన భూ భాగాన్ని వదిలి 20 లక్షల మంది ప్రజలతో తైవాన్‌కి తిరోగమించాయి. అక్కడ వాళ్లు చైనాకి చెందిన యుద్ధకాల రాజధానిని ఏర్పరచి ప్రధాన భూ భాగాన్ని తిరిగి చేజిక్కించుకోడానికి యుద్ధం చేసే లక్ష్యాన్ని ప్రకటించారు.

వియత్నాం, కొరియాలలో చేసిన విధంగానే అమెరికా బలగాలను తైవాన్‌కు పంపి విప్లవ శక్తులకు వ్యతిరేకంగా రాజకీయంగా, మిలటరీ పరంగా స్థానిక ప్రతీఘాతుక శక్తులకు మద్దతు యిస్తూ ప్రోత్సహించింది. విప్లవ శక్తులను అణచవేయడానికి కొరియా పై దాడి చేసిన అమెరికా దాన్ని ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలుగా విభజించడంలో విజయవంతం అయ్యింది. దక్షిణ కొరియాలో మిలటరీ స్థావరాలని ఏర్పరచడం ద్వారా ఆ విభజనను స్థిరీకరించింది.

ప్రారంభంలో వియత్నాం దక్షిణ భాగంలో అనేక చిన్న, చిన్న రాజ్యాలకు మద్దతు యిస్తూ వందల, వేల సంఖ్యలో ప్రతీఘాతుక గెరిల్లా దళాలను పంపి వియత్నాంను విభజించగలిగి నప్పటికీ, కామ్రేడ్ హొచిమిన్ నాయకత్వంలో ఎర్రసైన్యం 10 సం॥ల పాటు అమెరికా బలగాలతో వీరోచితంగా పోరాడి అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఓడించింది. మొత్తంగా అమెరికా సామ్రాజ్యవాద బలగాలు ఓడిపోయి, యింటిదారి పట్టడంతో వియత్నాం ఒకే దేశంగా అవతరించింది.

1949లో అమెరికా తనకి అనుకూలతలు సృష్టించుకోడానికి తైవాన్ జలసంధిలోకి యుద్ధనౌక 7వ ఫీట్‌ను పంపింది. అది వాస్తవానికి చైనాలో మరో అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టే ప్రయత్నమే. చైనా రిపబ్లిక్‌ని నిలవరించడానికి, ఓడిపోయిన చాంగ్-కై-షేక్‌ని లొంగదీసుకుని అదే సమయంలో తైవాన్‌లో కొమింగ్‌టాంగ్ ప్రభుత్వానికి రాజకీయ, మిలటరీ, ఆర్థిక మద్దతు యివ్వడానికి ఉద్దేశించిందే. మొత్తం చైనాకి ప్రాతినిధ్యం వహించే విధంగా అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది తైవాన్ ప్రాంతాన్ని మాత్రమే పరిపాలించింది. అమెరికా మద్దతుతో కొమింగ్‌టాంగ్ 1947-1979 దాకా సైనిక పాలనను కొనసాగించింది. తైవాన్‌లో కమ్యూనిస్టులకు, దేశభక్తులకు వ్యతిరేకంగా తీవ్ర అణచివేతను కొనసాగించింది. 1,50,000 మంది ప్రజల్ని చంపటమో, జైల్లోపెట్టడమో చేసింది. కొమింగ్‌టాంగ్ ప్రభుత్వాన్ని రక్షించడానికి అమెరికా తైవాన్ జలసంధిలో అమర్చేందుకు తైవాన్‌కు మిస్సైల్ బ్యాటరీలను అందించింది. 1954లో తైవాన్‌తో అమెరికా ద్వైపాక్షిక రక్షణ ఒప్పందాన్ని చేసుకున్నది. యుఎస్-తైవాన్ రక్షణ కమాండ్‌ను ఏర్పరిచి 25 సం॥ల పాటు 30,000 అమెరికా బలగాలను ఆ ద్వీపంలో వుంచింది.

1950ల్లో కా॥మావో, సిపిసి నాయకత్వంలో భూసంస్కరణలు పూర్తికావటంతో 1954లో ఆర్థిక విస్తరణ, ఉత్పాదకతలో అభివృద్ధి జరిగింది. భూసంస్కరణలు విజయవంతంకావటం, పెద్ద ఎత్తున ప్రజలు కదలటంతో పారిశ్రామికీకరణ మొదలై 1950ల చివరికి వేగవంతం అయ్యింది. మరియు సోషలిస్టు సమాజానికి అనుగుణంగా పరిశ్రమలు, వ్యవసాయం మార్పు చెందాయి. చైనాలో సోషలిస్టు విప్లవం విజయవంతం అయ్యింది. చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌లో సామ్రాజ్యవాద అనుకూల పెట్టుబడిదారీ విధానం వుండేలా అమెరికా వ్యూహాత్మకంగా పని చేసింది.

ప్రపంచ బ్యాంకు తైవాన్‌ని (దక్షిణ కొరియాలాగానే) భూ సంస్కరణల అమలుకు అనుమతించింది. అమెరికా (జపాన్‌తో కలిసి) తైవాన్‌లో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్‌ల తయారీకి, అసెంబ్లింగ్‌కి మరియు ద్రవ్య సర్వీసులకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చి వ్యాపారాభివృద్ధికి తోడ్పడింది. 1950లలో తైవాన్ దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 30 శాతం అమెరికా ఆర్థిక సహాయం నుంచి ప్రత్యక్షంగా వచ్చినదే. తైవాన్‌లో ప్రకృతి వనరులు తక్కువగా వున్నప్పటికీ, దిగుమతుల పైనే ప్రధానంగా ఆధారపడుతున్నప్పటికీ వార్షిక, వాణిజ్య మిగులు నుండి స్థానిక పెట్టుబడిదారులు పెద్ద మొత్తంలో పెట్టుబడులను పోగు చేసుకోగలిగారు. వారి స్వంత పరిశ్రమల్లో తిరిగి పెట్టుబడిగా పెట్టారు. 1981-'86 వరకు 74 శాతం తైవాన్ ఆర్థికాభివృద్ధి అమెరికా మార్కెట్‌కు ఎగుమతులు చేయడంతో

అనుసంధానించబడింది.

అమెరికా యితర సామ్రాజ్యవాదులు కూడా వ్యాపారానుకూలంగా వుండే యిదే తరహా పెట్టుబడులను తైవాన్, దక్షిణ కొరియా, హాంగ్‌కాంగ్, సింగపూర్‌లకు అందించారు. ఆసియన్ టైగర్లుగా పిలవబడే యివి కృత్రిమంగా అభివృద్ధి చెందినవి. ప్రధానంగా అమెరికా, జపాన్ సామ్రాజ్యవాదులు 1950ల తరువాత చైనాలో వచ్చిన ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వ్యతిరేకంగా వీటిని తయారు చేశాయి.

**'ఒకే చైనా' గా ప్రకటన:** 1972లో రిచర్డ్ నిక్సన్ మరియు ఛైర్మన్ మావోల మధ్య జరిగిన ఒప్పందాలలో చైనా ప్రజా రిపబ్లిక్‌ని చైనా మొత్తానికి చెందిన ప్రభుత్వంగా గుర్తించింది. షాంఘై విజ్ఞప్తిలో కూడా అమెరికా తైవాన్‌ను చైనాలో భాగంగా గురిస్తూ ఒకే చైనాగా ప్రకటించింది. దీనికి కట్టుబడి వుంటామని, ఈ విధానాన్ని ప్రశ్నించమని ప్రధాన భూ భాగంలోని ప్రజలు, తైవాన్ ద్వీపంలోని ప్రజలు శాంతియుత ఒప్పందానికి రావడానికి మేం అనుకూలం అని అమెరికా ప్రకటించింది. అమెరికా సైన్యాన్ని తైవాన్ నుండి ఉపసంహరించుకోవడానికి 7 సం॥ సమయం పట్టింది. అప్పటికి అమెరికా, తైవాన్ ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కూడా ముగిసింది. ఆ తర్వాత కూడా తైవాన్‌కు అమెరికా మిలటరీ మద్దతును కొనసాగించింది.

1977లో చైనా కమ్యూనిస్టు పార్టీ ఆధునిక రివిజనిస్టుల చేతిలోకి వెళ్లింది. పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరిగింది. చైనాలోని పెట్టుబడిదారీ వర్గం అమెరికా సామ్రాజ్యవాదులతో చేయి కలిపి, సోషలిస్టు వ్యవస్థను విచ్ఛిన్నం చేసింది. చైనా ప్రధాన భూ భాగానికి, తైవాన్‌కి మధ్య సంబంధాలు పెరిగాయి. తైవాన్ నించి ప్రధాన భూ భాగానికి పెట్టుబడులు అనుమతించబడ్డాయి. ఫాక్స్‌కాన్ కంపెనీ, తైవాన్ సెమీకండక్టర్ మేన్ ఫ్యాక్చరింగ్ కంపెనీ (టిఎస్ఎమ్‌సి), ప్రపంచంలోనే పెద్ద 2 ఎలక్ట్రానికల్ అసెంబ్లర్స్ మరియు మేన్‌ఫ్యాక్చరింగ్‌లను కూడా అనుమతించారు. 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చేరినప్పటి నుండి చైనా ప్రపంచంలోని అతిపెద్ద అసెంబ్లీ లైన్ ఫ్యాక్టరీగా పనిచేసింది. కార్మికుల జీతాలు తగ్గించడంతో విదేశీ పెట్టుబడులను రికార్డు స్థాయిలో మిళితం చేసుకుంది. చైనాలోని బడా పెట్టుబడిదారులు కమ్యూనిస్టు పార్టీ పై ఆధిపత్యం సంపాదించటంతో వారు ప్రభుత్వ వనరులను, ప్రభుత్వ సౌకర్యాలను ఉపయోగించుకుని ప్రైవేట్ పెట్టుబడిని పోగు చేసుకున్నారు.

చైనా ప్రధాన భూ భాగములోని మరియు తైవాన్‌లోని బడా పెట్టుబడిదారీ వర్గం చైనాలో పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరగడంతో లాభపడ్డారు. వారి మధ్య నిరంతరం యిచ్చిపుచ్చుకోడానికి వీలుగా తాత్కాలిక కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు. చైనా పునరేకీకరణ విషయాన్ని భవిష్యత్తుకు విడిచి పెట్టి, స్నేహభావంతో పరిష్కరించుకోవాలని అనుకుంది. 1990లో మాజీ సోవియట్ యూనియన్‌ను, 2000లో చైనా( ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారులు)ను ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలోకి అమెరికా ఆహ్వానించింది. అమెరికన్ సామ్రాజ్యవాదులు చైనాను కొన్ని సం॥ పాటు నయా ఉదారవాద విధానాల పాలనలో భాగస్వామిగా పరిగణించారు. వ్యాపారంలో దానికి "అత్యంత అనుకూలమైన దేశం"గా గుర్తింపు యిచ్చారు. చైనాలో ఉత్పత్తికి అమెరికన్ కంపెనీలు సాంకేతికత, నైపుణ్యం మున్నగు అవుట్ సోర్స్ విషయాల్లో సహకరించారు. చైనాలో చౌకగా దొరికే శ్రామిక సైన్యాన్ని అవకాశంగా తీసుకుని ఐ ఫోన్‌లను యితర అమెరికా బ్రాండు ఉత్పత్తులను చేశారు.

ఈ విధంగా పెద్దెత్తున అందించిన అవుట్‌సోర్సింగ్ అమెరికా ఆర్థికం మీద, వ్యూహాత్మక విధానాల మీద వ్యతిరేక దిశలో (బేక్ ఫైర్) ఫలితాలు వచ్చాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఉత్పాదకత తక్కువ కావటంతో క్రమంగా నష్టపడి ద్రవ్య సంక్షోభం పెరిగింది. అమెరికా ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ఆత్మరక్షణా విధానంలోకి నెట్టబడటంతో పాటు సామ్రాజ్యవాదుల మధ్య పోటీ మరియు తగాదాలు తీవ్రస్థాయికి వెళ్లడానికి కారణం అయ్యింది. దాని ఫలితంగా చైనాకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం పెరిగింది. చైనా ప్రభుత్వ కంట్రోల్‌లోని సంస్థలను నిర్వీర్యం చేయాలని ప్రయత్నించింది. చైనాతో అమెరికా విదేశీ వ్యాపార లోటు పెరిగింది. అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ ఆధిపత్యానికి చైనాను వ్యూహాత్మక ప్రమాదంగా గుర్తిస్తున్నారు. ఆసియాలో అమెరికాకు కీలకంగా సహకరిస్తున్న తైవాన్ కేంద్రంగా రాజకీయ వ్యూహాన్ని రచించారు. అప్పటి నుండి అమెరికా విధానంలో క్రమంగా దూకుడు, తైవాన్‌ను యుద్ధానికి సిద్ధపరచడం పెరిగింది. చైనాలో తయారైన ఉత్పత్తుల మీద అమెరికా వాణిజ్య ఆంక్షలను విధించటం మొదలెట్టింది. చైనా ప్రభుత్వం కోసం గూఢచర్యానికి పాల్పడిన హవాయి కంపెనీ పై కూడా ఆంక్షలు విధించింది. ఆధునిక సెమీ కండక్టర్స్‌ను తయారు చేసే అభివృద్ధి చెందిన సాంకేతికతను చైనాకు ఎగుమతి చేయడం పై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. మిలటరీ వ్యూహంలో భాగంగా అమెరికా క్వాడ్ రక్షణ కూటమి (యు.ఎస్, జపాన్, ఇండియా మరియు ఆస్ట్రేలియా)ని చైనాను చుట్టుముట్టే లక్ష్యంతో క్రియాశీలం చేసింది. అది యింకా నాటో కూటమిని అట్లాంటిక్ సముద్రానికి ఆవల జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియాలను కలుపుకుని మరింత విస్తరించాలని మాడ్రిడ్‌లో జరిగిన గత సమావేశంలో నిర్ణయించింది. ఇంకా మిలటరీ కూటమికి చైనా ఒక వ్యూహాత్మక ప్రమాదం అని ప్రకటించింది.

అమెరికన్ సామ్రాజ్యవాదులు తైవాన్‌ను భౌగోళిక, రాజకీయ వ్యూహంలో భాగంగా చైనాతో వున్న తగాదాలో కీలకమైనదిగా చూస్తోంది. అందువలన తైవాన్‌తో వున్న మిలటరీ ఒప్పందాన్ని నిరంతరం బలపరచానుకున్నారు. 2019 నుండి తైవాన్ 17 బిలియన్ డాలర్ల విలువైన మిలటరీ సామగ్రిని అమెరికా నుండి కొనుగోలు చేసింది. గత 2 సం॥ల్లోనే బైడెన్ ప్రభుత్వం మూడుసార్లు తైవాన్‌కి ఆయుధాలు అమ్మింది. కిందటి సం॥ అమెరికా బలగాలు

తైవాన్ మిలటరీకి శిక్షణ యిచ్చాయి. అలాగే అమెరికా యుద్ధనౌకలు తైవాన్ జలసంధి గుండా దక్షిణ చైనా సముద్రంలోకి స్వేచ్ఛగా తిరగడం పెరిగింది.

దక్షిణ చైనా సముద్రంలో మరీ ముఖ్యంగా తైవాన్ విషయంలో చైనాకు వ్యతిరేకంగా అమెరికా కవ్వింపు చర్యలు ప్రపంచాన్ని యుద్ధపు అంచుల్లోకి నెడుతున్నాయి. ఈ మధ్యకాలంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన 1972 నాటి షాంఘై పత్రికా ప్రకటనలను ఉల్లఘించడమే. చైనాతో కలిసి అమెరికా సంతకం చేసిన "ఒకే చైనాను గుర్తించడం, తైవాన్ పరిస్థితిని గురించిన ప్రశ్నను, తైవాన్ జలసంధికి ఇరువైపుల వున్న చైనా ప్రజల అధికారానికి వదిలి పెట్టడం" అన్న ఒప్పందానికి భిన్నం. నాన్సీ పెలోసీ పర్యటనకు ముందు అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి, అట్లాంటిక్ కౌన్సిల్‌కు చెందిన యుద్ధ డేగలతో కలిసి "ఒకే చైనా విధానానికి" అంతం పలకాలని పిలుపు నిచ్చాడు.

ఈ రెచ్చగొట్టే చర్యలు కొత్తవి కావు. ప్రధానంగా చైనాకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టినవి. తైవాన్‌ను 'ఆసియా ఇరుసు' అనడం ఒబామా కాలం నుండి వుంది. ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు దక్షిణ చైనా సముద్రంలోను, ఫిలిప్పైన్స్ సముద్రంలోను, తైవాన్ పశ్చిమ సముద్రాలలో మిలటరీ బలగాలను పెంచడంలతో పాటు క్వాడ్‌ను పునరుద్ధరించడం, చైనాను వ్యూహాత్మక ప్రమాదంగా నాటో ప్రకటించడంలతో పాటు ఈ ఇరుసు కూడా అందులో భాగమే.

ఇదే సందర్భంగా తైవాన్ స్వయం ప్రతిపత్తి (లేదా) చైనాతో పునర్నిర్మాణ సమస్యకు చైనా చూపే మిలటరీ పరిష్కారాన్ని వ్యతిరేకించాలి.

ఫిలిప్పైన్స్ దేశాన్ని తటస్థం చేయడానికి లేదా వారి యుద్ధ చర్యలకు స్ప్రింగ్ బోర్డుగా వాడుకోడానికి అమెరికా, చైనా రెండూ ఫిలిప్పైన్స్‌లో రక్షణ స్థావరాల కోసం ప్రయత్నిస్తున్నాయి.

చైనా నౌకలను, జెట్‌లను తైవాన్ దగ్గరలో మోహరించింది. తైవాన్ సమీపంలో 8 చైనా నేవీ వెసల్స్, 23 ఎయిర్‌క్రాఫ్ట్స్ కనబడినట్లు తైవాన్ మంత్రి వర్గం చెప్పింది. 10 విమానాలు తైవాన్ జలసంధికి చైనా మెయిన్ లాండుకు మధ్య వారధిగా వున్న మధ్యమ భాగంలో ఎగురుతున్నాయి. యుఎస్ రెండు యుద్ధ నౌకలను తైవాన్ జలసంధికి పంపిన తర్వాతనే ఒక రోజు ఆలస్యంగా చైనా మోహరింపులు చేసింది. ఏ రకమైన కవ్వింపు చర్యలకైనా జవాబివ్వడానికి సిద్ధమని చైనా హై ఎలర్ట్ ప్రకటించింది. శాంతి, సుస్థిరతల విచ్ఛిన్నానికి తైవాన్ జలసంధిలో అమెరికా ప్రయత్నిస్తున్నదని చైనా ఆరోపిస్తున్నది. స్వయం పాలన గల తైవాన్‌ను చైనా తన భూ భాగంగా చూస్తూ, తైవాన్‌కు పై స్థాయి అమెరికా అధికారులు రావడం దాని సార్వభౌమాధికారం పై దాడి, 'ఒకే చైనా విధానాన్ని' ఉల్లంఘించడంగా చైనా భావిస్తున్నది.

తైవాన్ జలసంధి గుండా అమెరికా పాత యుద్ధ నౌకల ప్రయాణం పిఎల్‌ఏను ఎప్పటికీ ఓడించలేదనీ, యుఎస్ యుద్ధ నౌకల మొత్తం ప్రయాణాలను పర్యవేక్షిస్తున్నామని, అంతా తమ కంట్రోల్‌లోనే వుందని పిఎల్‌ఏ ప్రకటించింది.

### తైవాన్ మిలటరీ బడ్జెట్:

గురువారం తాయిపీ(తైవాన్ రాజధాని)లో ప్రభుత్వం 19 బిలియన్ డాలర్ల మిలటరీ బడ్జెట్ 2023 ను ప్రతిపాదించింది. అమెరికా నుండి కొత్త ఫైటర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి ఇది భారీ పెంపుదల. అమెరికా తైవాన్‌కు ఆయుధాలు, మిలటరీ పరికరాలను అమ్ముతుంది.

తైవాన్ జలసంధిలో పిఎల్‌ఏ అన్ని విధాల సర్వసన్నద్ధతతో వున్నదని, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొని తైవాన్ సార్వభౌమాధికారాన్ని, రక్షణను కల్పించి, అలాగే తైవాన్ జలసంధిలో శాంతిని, సుస్థిరతను కాపాడతానని బలంగా చెపుతున్నది.

తైవాన్ ప్రాంతీయ అధికారులు శుక్రవారం తైవాన్ చుట్టూ 8 పీఎల్‌ఏ నేవీ వెసల్స్, 35 పీఎల్‌ఏ ఎయిర్ క్రాఫ్ట్‌లను కనుగొన్నట్లు చెబుతున్నారు.

అమెరికా యుద్ధోన్మాదాన్ని, చైనా మిలటరీకరణను వ్యతిరేకిద్దాం :యుద్ధాలను ప్రేరేపించడానికి వాణిజ్య, ఆర్థిక ఆంక్షల్ని విధించడం, మిలటరీపరంగా ఒత్తిడి తేవటం ద్వారా శత్రు సామ్రాజ్యవాద దేశాలను రెచ్చగిట్టిన సుదీర్ఘ చరిత్ర అమెరికన్ సామ్రాజ్యవాదానికి వుంది. సుదీర్ఘకాల స్థబ్ధత, మాంద్యంలోకి పడిపోతామన్న భయాలు పెరగడంతో మిలటరీ పారిశ్రామిక వాడలకు అనుకూలంగా లాభాలు చేకూర్చేందుకు తన ఆర్థిక పరిస్థితిని బలపరుచుకోడానికి అమెరికా బరితెగించి యుద్ధానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తోంది. ఉక్రెయిన్‌లో రష్యాకు వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న పరోక్ష యుద్ధం (ప్రాక్సీవార్) రేతియాన్, లాక్‌హీడ్-మార్టిన్ మరియు యితరులు తమారు చేసే మిస్సైల్స్, డ్రోన్లు లాంటి సామాగ్రిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయటం ద్వారా ఆ కంపెనీలకు అధిక లాభాలను సమకూర్చిపెడుతోంది. పెరిగిన అమెరికా యుద్ధోన్మాదం మొత్తం ప్రపంచాన్ని ప్రమాదాల్లోకి నెడుతున్నది. సామ్రాజ్యవాద యుద్ధోన్మాదుల మధ్య తైవాన్ దేశం నలిగిపోయి చిక్కుల్లోపడేలా చేస్తున్నాయి.

ప్రపంచ శ్రామిక వర్గం, ప్రజలతో ఐక్యమై ఆసియాలోనూ యితర చోట్ల అమెరికా చేస్తున్న యుద్ధోన్మాద చర్యలను వ్యతిరేకించాలి. అన్ని దేశాల్లోని విప్లవ శ్రామిక శక్తులు నిర్మాణయుతం కావాలి. కమ్యూనిస్టు మార్గదర్శక పార్టీని నిర్మించి బలోపేతం చేయాలి. ప్రజా సమూహాలకి నాయకత్వం వహించి విప్లవ సాయుధ ప్రతిఘటనను, అన్ని పోరాట రూపాలను నిర్వహించటం ద్వారా ప్రజల వర్గ రాజకీయ శక్తిని అభివృద్ధి చేయాలి. తైవాన్ ప్రజలకు మద్దతును అందించాలి


**సామ్రాజ్యవాదం నశించాలి. ప్రపంచ ప్రజల నంబర్‌వన్ శత్రువు అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి.**

# గాజాస్ట్రిప్ పై ఇజ్రాయిల్ సృష్టించిన మారణహోమంలో 17 మంది పిల్లలతో సహా 49 మంది బలి

2022 ఆగస్టు మొదటి వారంలో పాలస్తీనాకు చెందిన గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయిల్ మరో విడుత బాంబుదాడులు, మిస్సైల్ దాడులకు పాల్పడి 17 మంది పిల్లలుతో సహా 49 మందిని హత్య చేసింది. ఆ దాడులలో 49 మంది పాలస్తీనా పౌరులు చనిపోవడంతో పాటు 400 మందికి పైగా గాయపడ్డారు. 141 చదరపు మైళ్ళ విస్తీర్ణం కల స్వల్ప భూభాగం దీర్ఘకాలంగా ఇజ్రాయిల్, ఈజిప్టు దేశాల మిలిటరీ చక్రబంధంలో మగ్గుతున్నది. అక్కడ నివసిస్తున్న 23 లక్షల పాలస్తీనీయులపై తరచుగా ఇజ్రాయిల్ మిలటరీ దాడులకు పాల్పడుతున్నది. అందులో భాగంగా ఈసారి ఏకపక్షంగా వందల సంఖ్యలో బాంబులు, మిస్సైల్స్‌తో మూడురోజులు పాటు ఏకధాటిగా దాడులు చేసింది. జన సమర్ధంగా వున్న జనావాసాల్లో ప్రజలను, ఆస్తులను లక్ష్యంగా చేసుకుని యుద్ధ విమానాలు నిరంతరం దాడులు చేశాయి. ఈ దాడులు మే 2021 దాడులను తలపిస్తున్నాయి. ఇజ్రాయిల్ ఇటువంటి హంతకదాడులకు 2005 నుండి 8 సార్లు పాల్పడింది. ఈ దాడులలో వందలాది ఇళ్ళు ధ్వంసం అయ్యాయి. అందులో కొన్ని పూర్తిగా ధ్వంసం కాగా, మరికొన్ని నివసించడానికి వీలు లేకుండా దెబ్బ తిన్నాయి.

పాలస్తీనాలో ప్రజలు ప్రతి ఒక్కరు భయాందోళనతో వున్నారు. గాజాలో నెలకొన్న ఈ క్లిష్ట పరిస్థితి పాలస్తీనాలోని కుటుంబాలకు కష్టమే. అయితే, ఎవరూ ఒంటరిగా లేరని వారికి తెలుసు. 3 రోజుల వరుస దాడిలో చనిపోయిన 17 మంది చిన్నారులు సహా మొత్తం 49 మందికి శ్రద్ధాంజలి ఘటించడానికి పువ్వులు, కొవ్వొత్తులతో పెద్ద సంఖ్యలో ప్రజలు మ్యూజియంకు వచ్చి మౌనం పాటించారు. ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా 74 సంవత్సరాలుగా జరుగుతున్న పోరాటాన్ని కొనసాగించాలని తీర్మానించుకున్నారు. అక్కడ మృతవీరుల పేర్లని ప్రకటించడంతో పాటు పిల్లల ఫోటోలు ప్రదర్శించారు.

మధ్య ప్రాచ్యంలో అమెరికాకు సాయుధ దన్నుగా ఇజ్రాయిల్ వుంది. జూలై 13-15 తేదీల మధ్య బైడెన్ ఇజ్రాయిల్‌ను సందర్శించడం, తరువాత వరుసగా ఈ దాడులు జరుగడంతో ఈ దాడుల వెనుక తోడు దొంగల కుట్రలు ప్రపంచానికి వెల్లడైనాయి. ఈ సంవత్సరం ప్రాంరభంలో ఇజ్రాయిల్ మిలటరీ జెనీన్‌లో ఒక క్యాంపెయిన్ నిర్వహించి 30 మంది పాలస్తీనీయులను



హత్య చేసి, వందలాది మందిని గాయపరిచింది. ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సు (ఐ.డీ.ఎఫ్.) నాయకుడు యుద్ధోన్మాది ఒడెడ్ బస్యూక్ ఇస్లామిక్ జిహాద్‌కు సంబంధించిన రక్షణ విభాగంలోని సీనియర్లని ఐ.డీ.ఎఫ్. విజయవంతంగా హత్య గావించిందని ఈ దాడుల సందర్భంగా ప్రకటించాడు.

ఈజిప్టు, ఖతార్, జోర్డాన్ యితర ప్రతిఘాతుక అరబ్ నియంతృత్వ దేశాలు, అమెరికా వందిమాగదులు హింసను ఆపడానికి మధ్య వర్తిత్వానికి పూనుకున్నాయి. వారిచ్చిన కాల్పుల విరమణ ప్రకటనను బైడెన్ యంత్రాంగం నాటకీయంగా ఆహ్వానిస్తూ ఒక సంక్షిప్త ప్రకటనను విడుదల చేసింది. దీర్ఘకాలంగా ఇజ్రాయిల్‌కు స్థిరమైన మద్దతును ఇవ్వడాన్ని బైడెన్ ప్రస్తావిస్తూ ఇజ్రాయిల్ ప్రభుత్వానికి ఎల్లకాలం తమ మద్దతు వుంటుందని మరోసారి పాలస్తీనీయుల నరసంహారంలో తన వ్యూహాత్మక పాత్రను చాటుకున్నాడు.

మధ్య ప్రాచ్యంలో ముఖ్యంగా పాలస్తీనీయులపై తరచుగా ఇజ్రాయిల్ తలపడుతున్న యుద్ధోన్మాద దాడులకు ప్రతిఘాతక అమెరికా తొత్తు ప్రభుత్వాలతో గానీ, యూరప్ సామ్రాజ్యవాదులు, ఐక్య రాజ్య సమితి మధ్యవర్తిత్వంతో గాని పరిష్కారం దొరకదని గత చరిత్ర వెల్లడి చేస్తున్నది. ప్రపంచ ప్రతిఘాతుకతకు, సైన్యకరణకు కేంద్రంగా వున్న వాషింగ్టన్ “శాంతి చర్చలకు” ఒంటరిగా మధ్యవర్తిత్వం వహించినా అది శ్మసాన శాంతినే కోరుకుంటున్న విషయం జగద్విదితమే. ఎందుకంటే, సమస్యలకు మూలము, కేంద్రము, నేటి దుస్థితికి కారణం మధ్య ప్రాచ్యంలో తన ఆధిపత్యం కోసం ఇజ్రాయిల్‌ను సృష్టించిన అమెరికానే తప్ప వేరెవరూ కాదు. ఒకవైపు యుద్ధోన్మాద దాడులు మరోవైపు భరించలేని దారిద్ర్యం పాలస్తీనాలో తాండవిస్తోంది. జనాభాలో 50 శాతం నిరుద్యోగం, ధ్వసం అవుతున్న పాలస్తీనా పరిస్థితిని చూసిన పర్యాటకులు “పాలస్తీనా ఒక విశాలమైన జైలు” అని వాపోతున్నారు. గతంలో గాజా పవర్ ప్లాంటు ఉన్నప్పుడు అక్కడ 11 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా వుండేది. కానీ, ఇజ్రాయిల్, ఈజిప్టులు ఇంధన సరఫరాను నిలిపివేయడంతో పవర్ ప్లాంట్ మూతపడింది. ముమ్మరమైన సైనిక దాడులతో పాటు అమెరికా తొత్తు ప్రభుత్వాలు అనుసరిస్తున్న పాలస్తీనా ప్రజా వ్యతిరేక వైఖరితో అక్కడి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది.

గాజాకు సరఫరా అవుతున్న మందులు వైద్య సంబంధమైన ఇతర అవసరాలు అనేక సంవత్సరాలుగా నిలిచిపోయినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. యుద్ధ పీడిత పాలస్తీనీయుల ప్రయోగశాలలకు అవసరమైనవి, బ్లడ్ బ్యాంక్, ఎక్స్‌రే ప్లాంట్, సర్జరీ పరికరాలు అందనీయడం లేదు. దాంతో ఆపరేషన్లు లాంటి అత్యవసర సర్వీసులు కూడా నిలిచిపోయి ప్రజలను హత్య చేస్తున్నవి. అనేక రకాల అనారోగ్య సమస్యలు సృష్టించడంలో భాగంగా డ్రైనేజి, నీటి సరఫరాలకు అవసరమైన పైపులను కూడా నిలిపి వేశారు. ఆఖరికి గాయపడిన వారిని బయట ఆస్పత్రికి పంపకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచారు. పరిస్థితులు దారుణంగా తయారవడంతో పాటు పశ్చిమం వైపు గోడ వద్దకు ముస్లింలు రాకూడదని ఇజ్రాయిల్ పాలకులు వారిపై ఆంక్షలు విధించారు.

పాలస్తీనా ఇస్లామిక్ జిహాదీ (పీ.ఐ.జే.) గాజా నుండి ఇజ్రాయిల్‌పై పూర్తి స్థాయి దాడులు జరపడానికి సన్నాహాలు చేసుకుంటున్నది అనే పేరుతో దక్షిణ ఇజ్రాయిల్ ప్రాంతంలోని పట్టణాలు, గ్రామాలలోకి బలగాలను పంపి ఇజ్రాయిల్ రోడ్లు మూసివేసింది. 10 బెటాలియన్ల బోర్డర్ రిజర్వ్ గార్డ్‌లను సిద్ధం చేసింది. ఈరెజ్, కెరేమ్ షాలోం అనే గాజా సరిహద్దుల్ని కూడా మూసివేసింది. నిత్యావసరాలను (తిండి, కట్టెలతో సహా), రోగులను, వర్క్ పరిమిట్ వున్న 14,000 మంది పాలస్తీనీయులను బందీలను చేసింది.

గత కొన్ని వారాలుగా గాజాలో పాలస్తీనీయులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ బలగాలు వరుస అరెస్టులు, దాడులు, హత్యలు కొనసాగిస్తున్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరాలు చేస్తూ, ఇతర అనేక విషయాల్లో పాలస్తీనాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్‌ను రెచ్చగొడుతున్నది.

పాలస్తీనాపై వరుసగా ఇజ్రాయిల్ జరుపుతున్న సైనిక దాడులను ప్రపంచ కార్మిక వర్గం నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నది. ప్రపంచ ప్రజల నంబర్ వన్ శత్రువు అమెరికా సామ్రాజ్యవాద వైఖరిని ఖండిస్తూ పాలస్తీనా ప్రజలకు అండగా ప్రపంచ కార్మిక వర్గం నిలిచింది.

సామ్రాజ్యవాద వ్యతిరేక, సోషలిజం లక్ష్యంగా ప్రపంచ కార్మికవర్గ ఉద్యమం మరింత బలపడడం, మధ్య ప్రాచ్యంలోని జాతుల విముక్తి ఉద్యమాలు బలపడడం ద్వారా అరబ్బు, ఇజ్రాయిల్, టర్కీ, మరియు కుర్దిస్ కార్మికులు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తమ సమైక్య పోరాటాలను కొనసాగించడం ద్వారానే పాలస్తీనా ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ❍

**(10వ పేజీ తరువాయి.....)**

ఖండించాయి. (నాటోకు రాజకీయంగా సన్నిహితంగా వుండే స్వీడన్, ఫిన్లాండ్, మాల్డోవా, ఆస్ట్రియా, జార్జియా). రష్యాలో పుతిన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలను తీవ్రం చేశారు. బెలరస్‌లో ప్రస్తుత సైనిక దాడులను సమర్థించే లుకాషెంకో ప్రభుత్వ భూమికను తప్పు పట్టారు. ఉక్రెయిన్‌లో నాటో, ఈయూ దేశాల తొత్తు జెలెన్‌స్కీ ప్రభుత్వంతో ఎలాంటి ఎత్తుగడలపరమైన పొత్తును పెట్టుకోలేదు. ప్రపంచంలో యుద్ధ తరంగాల వైపూ ఆకర్షితమై తన దేశాన్ని అందులోకి దింపిన తమ దేశ బూర్జువా నుండి అది దూరంగా వుంది.

ప్రపంచంలోని మిగితా అన్ని దేశాలు సామ్రాజ్యవాద అమెరికా, బ్రిటన్, రష్యా, యూరోపియన్ ప్రభుత్వాల ప్రయోజనాలను వ్యతిరేకించారు. కాబట్టి మేం మా 4 మార్చ్ అప్పీల్‌పైన సంతకం పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ❍

# శ్రీలంక సంక్షోభానికి ఏకైక పరిష్కారం నూతన ప్రజాస్వామిక విప్లవమే

ద్వీప దేశమైన శ్రీలంక అంతటా రెండు రకాల దృశ్యాలు కనబడుతున్నాయి. 2022 ప్రారంభం నుండి ఈ దృశ్యాలు కనబడుతున్నవి. ఒకటి, రోజుల తరబడి కిరోసిన్ వంటి నిత్యావసరాల కోసం ప్రజల పడిగాపులు, రెండు, నెలల తరబడి ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న సమరశీల ప్రజా నిరసన ప్రదర్శనలు. ప్రజల నిరసన ప్రదర్శనలకు హడలెత్తిన రాజపక్ష కుటుంబ సభ్యులు వరసగా ప్రభుత్వ పదవులకు రాజీనామా చేశారు. తుదకు మే 9న ప్రధాన మంత్రి మహీందా రాజపక్ష, జూన్ 9న ఆర్థిక మంత్రి బసిల్ రాజపక్ష, జూలై 13న దేశం నుండి పారిపోయిన అధ్యక్షుడు గోటబయ రాజపక్ష జూలై 15న రాజీనామాలు చేశారు. జూలై 20న శ్రీలంక పార్లమెంట్ తాత్కాలిక అధ్యక్షుడుగా వున్న రణీల్ విక్రమసింగేను పార్లమెంట్ విధిలేక దేశ అధ్యక్షుడిగా ఎన్నుకుంది.

ప్రజల నిరసనల ద్వారా అధికారాన్ని మార్చడం శ్రీలంక దేశ చరిత్రలో మొదటిసారి జరిగింది. జాతి, మత, సామాజిక అంతస్తులకు అతీతంగా శ్రీలంక మెజారిటీ సింహళులు, తమిళులతో ఐక్యమయ్యారు. అలాగే మెజారిటీ బౌద్ధులు మైనారిటీ ముస్లింలు, క్రిస్టియన్‌లతో ఐక్యమయ్యారు. శాంతియుతంగా గుమిగూడడం, స్వేచ్ఛగా భావాలను పంచుకోవడం, విస్తృతంగా కదిలి ప్రచారం చేయడం ద్వారా శ్రీలంకలోని యావత్ ప్రజలను ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమైక్య పరిచి విజయం సాధించారు.

శ్రీలంకలో నెలకొన్న తీవ్ర అల్లకల్లోల పరిస్థితులను, దానికి కారణమైన ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని చక్కదిద్దడం అక్కడి పాలకవర్గాలకు చెమటలు పట్టిస్తోంది. అక్కడి సంక్షోభ పరిష్కారానికి వర్తమాన ప్రభుత్వం తిరిగి సామ్రాజ్యవాదుల పైన వారి ప్రపంచ ద్రవ్య సంస్థలపైనే ఆధారపడుతున్నవి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుగలిగే రాజకీయ విశ్వాసాన్ని అందించలేక పోతున్నవి. దానితో శ్రీలంకలో సాధారణ పరిస్థితులు నెలకొనడం లేదు. ఎందుకంటే, దోపిడీ పాలకవర్గాలు అంతకు మించి మౌలిక సామాజిక సంబంధాలను మార్చలేవు కనుక!

2011లో ఈజిప్టులో ప్రజా వెల్లువ (అరబ్ స్ప్రింగ్) వచ్చిన సందర్భంగా, ట్యూనీషియాలో ప్రజా వెల్లువ (జాస్మిన్ విప్లవం) వచ్చిన సందర్భంగా తిరుగుబాటుకు కార్మికవర్గ నాయకత్వం, నిర్దిష్ట ప్రణాళికా లేని కారణంగా ఆ వెల్లువలను అంతిమంగా సామ్రాజ్యవాద అనుకూల శక్తులే హైజాక్ చేశాయి. బర్మాలో కూడా వచ్చిన ప్రజా వెల్లువ తుదకు సైనిక దురాక్రమణకి దారి తీసింది. ఇప్పుడు శ్రీలంకలో అదే దోపిడీ పాలకవర్గాల నుండి మరీ ముఖ్యంగా ఓటమి చెందిన కూటమికి చెందిన రణీల్ విక్రమసింగే ప్రభుత్వాధినేత అయ్యాడు. ఇప్పటికే చాలా మంది నిరసనోద్యమ నాయకులు బంధించబడ్డారు. ఇతరులను వెంటాడుతున్నారు. నిజానికి ఈ సమస్య శ్రీలంక కార్మిక వర్గం సరైన వ్యూహం, ఎత్తుగడలను రూపొందించుకుని పరిష్కరించాల్సిందే!

రణీల్ విక్రమ సింగే అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన 24 గంటల లోపల శ్రీలంక రక్షణ బలగాలు కొలంబోలోని గల్లేపేస్ (నెలల తరబడి ప్రజలు నిరసన తెలిపిన ప్రాంతం)పై దాడి చేశాయి. ఈ దాడిలో మూడు రకాల బలగాలతో పాటు పోలీసు స్పెషల్ టాస్క్ ఫోర్స్ కూడా పాల్గొంది. అనేక మంది నిరసనకారులను కొట్టి హింసించారు. 9 మందిని అరెస్టు చేశారు. కొద్ది మంది నిరసనకారులు గాయపడి ఆస్పత్రిలో చేరారు. ఈ చర్య శ్రీలంక ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థిరత్వానికి నష్టం కలిగిస్తుందని, ప్రజలపై వ్యతిరేక ప్రభావం పడుతుందని శ్రీలంక బార్ అసోసియేషన్ హెచ్చరించింది. దీనిపై విచారణ జరిపి సంబంధిత ప్రభుత్వ అధికారులపై చర్య తీసుకోవాలని కోరింది. దేశంలో అనేక సార్లు ఎమర్జెన్సీని ప్రకటించడాన్ని ఐక్యరాజ్య సమితి హ్యూమన్ రైట్స్ హై కమిషనరేట్ తీవ్రంగా ఖండించింది. ప్రజల నిరసనలు ఇంకా కొనసాగుతున్నాయి. రణీల్ విక్రమసింగే రాజీనామా డిమాండ్ ప్రధాన డిమాండ్‌గానే ముందుకు వచ్చింది. అధ్యక్షుని ఎగ్జిక్యూటివ్ అధికారాలని తొలగించాలని, చట్టాన్ని మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**శ్రీలంక ఇంతటి దారుణ పతనానికి కారణాలు తెలుసుకుందాం–**

అనేక సముద్ర మార్గాలున్న శ్రీలంక ద్వీప దేశంపై వ్యూహాత్మకంగా ఇండియా, చైనా, అమెరికాలు కన్నువేసి అనేక దశాబ్దాలుగా కుట్రలు చేస్తున్నాయి. 1953 నాటి కొరియా యుద్ధం తరువాత రెండు దశాబ్దాల పాటు శ్రీలంక అలీనోద్యమం (నాన్ అలయిన్డ్ మూవ్‌మెంట్–నామ్)లో సభ్య దేశంగా వుండి సోషలిస్టు చైనాకి దగ్గరయ్యింది. ఆనాడు బియ్యం దిగుమతి చేసుకుని రబ్బర్ ఎగుమతి చేసింది. కానీ, తదనంతరం నూతన సోషల్ సామ్రాజ్యవాదంగా మారిన చైనా దానిని మంచి అవకాశంగా తీసుకొని అప్పులిచ్చి లొంగతీసుకునే విధానంతో శ్రీలంకను తన నియంత్రణలోకి తెచ్చుకున్నది. శ్రీలంక ప్రభుత్వం తమిళులపై జరిపిన జాత్యాహంకార దాడులను, జాతి హననాన్ని చైనా సమర్థించింది.

శ్రీలంక తమిళ ప్రజల జాతీయోద్యమానికి భారత దేశం సమర్థించే పేరుతో కొంత కాలం నాటకమాడింది. కానీ, తరువాత అది శ్రీలంక ప్రభుత్వంతో కుమ్మక్కై తమిళ జాతి వుద్యమాన్ని ఊచకోత కోయడంలో కీలక పాత్ర పోషించింది. వివిధ సందర్భాలలో భారత విస్తరణవాదులు శ్రీలంకను తమ అదుపులోకి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవేవీ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. చైనాకు వ్యతిరేకంగా దక్షిణాసియాలో భారత్‌ను నిలపడంలో అమెరికా సామ్రాజ్యవాదులు నిరంతరం కుట్రలు పన్నుతునే వున్నారు.

కరోనా మహమ్మారి, ఈస్టర్ బాంబు దాడులు, ప్రస్తుత ఉ

క్రెయిన్ యుద్ధం లాంటి ప్రబల కారణాలతో శ్రీలంక పర్యాటన రంగం కుదేలయ్యి ప్రజల ఆదాయాలు పడిపోవడంతో ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరమైంది. ప్రపంచ ఆర్థిక, ద్రవ్య సంక్షోభం, అదుపు లేకుండా నిరంతరం పెట్రోల్ ధరలు పెరగడం మరిన్ని సమస్యల్ని సృష్టించాయి. వీటన్నింటి కంటే ముఖ్యమైనవి, ప్రధానమైనవి ప్రజా వ్యతిరేక నియో లిబరల్ ఆర్థిక విధానాలు. వాటిలో భాగంగా అక్కడి పాలకవర్గాలు అనుసరిస్తున్న విదేశీ, స్వదేశీ కార్పొరేట్ అనుకూల విధానాలు. అక్కడ తాండవిస్తున్న అవినీతి, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం, కార్పొరేటు వర్గాలకు అనుకూలమైన బ్యురోక్రాట్స్ సలహాలు అన్నీ జత కలిసి దేశాన్ని దివాళా తీయించాయి. ప్రభుత్వ సంస్థల్ని తాకట్టు పెట్టడం, అమ్మివేయడం జరిగింది. నోట్లు అధికంగా ముద్రించటంతో ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెరిగిన ధరలు, నిరుద్యోగం, విద్యా, వైద్య సౌకర్యాలు కొరవడటం ఆకలి, దారిద్ర్యాన్ని పెంచాయి. ప్రజలు రేషన్‌ల కోసం ఒక పక్కన క్యూలలో నిలబడుతూనే, మరో పక్కన నిత్యం ఉద్వేగంతో నిరసన ప్రదర్శనల్లో పాల్గొంటూ తమ ప్రభుత్వ వ్యతిరేకతను సమరశీలంగా చాటుతున్నారు. దోపిడీ నాయకులను పరుగులు పెట్టిస్తున్నారు. నూతన దేశాధ్యక్షుడు రణిల్ విక్రమ సింగేకి వ్యతిరేకంగా కూడ నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీలంకలో అంతర్యుద్ధం ఇంకా ముగియలేదు.

నూతనంగా అధికార పగ్గాలందుకున్న రణిల్ విక్రమసింగే మరోసారి రుణం కోసం ఐ.ఎమ్.ఎఫ్. దగ్గరికి వెళ్లక తప్పలేదు. అమెరికా, యూరప్ యూనియన్‌లకు చెందిన బాండ్లు బ్లాక్ రాక్ వంటి హెడ్జ్ ఫండ్స్, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ప్రపంచ బ్యాంకు, చైనా, జపాన్‌ల నుండి తెచ్చిన విదేశీ రుణాలు వేటలు వేసుకున్నాయి. శ్రీలంకను ఈ దుస్థితికి చేర్చడంలో వాటిదే ప్రధాన భూమిక. తిరిగి వాటి పంచనే చేరడం దోపిడీ వర్గాల నైజాన్ని తెలుపుతోంది.

అర్జెంటీనాలో ఇదే జూలై 9న ఐ.ఎమ్.ఎఫ్.కు వ్యతిరేకంగా, రుణ ఒప్పందాలను ఉపసంహ రించాలంటూ రుణ ఒప్పందాలకి నిరసనగా ప్రజలు పెద్దఎత్తున కదిలి నయా ఉదారవాద విధానాలను నిరసించారు. ఇక్కడ శ్రీలంకలో జూలై 9, తదనంతర పరిణామాలు పాలకవర్గాలు మళ్ళీ శ్రీలంకను ఐ.ఎమ్.ఎఫ్. కబంధ హస్తాల్లోకి లాక్కుపోతున్నాయి. నయా ఉదారవాదం వద్ద నిజమైన పరిష్కారం లేదని ప్రజా ప్రదర్శనలు ఎత్తిపడుతున్నాయి. శ్రీలంకలో కార్మిక, కర్షక ఐక్యతతో నాలుగు వర్గాల ఐక్య సంఘటన నిర్మించి కార్మికవర్గ నాయకత్వంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని జయప్రదం చేయడమే ఏకైక పరిష్కార మార్గం. ❍

---

(30వ పేజీ తరువాయి.....)

పట్టణాలు, కమ్యూనిటీలు, గనుల ప్రాంతాలు, కోకా పంట పొలాలు సందర్శించి అక్కడ అమలవుతున్న అమానవీయ పరిస్థితులను, ఓటమిపాలైన తమ మూలవాసీ ప్రజల బాధలను కళ్లార చూసింది.

బార్టిలోనా సిసా చకల్‌తయాలోని ఎల్ అల్టో, కల్వరిలోని కిల్లి కిల్లి, పొటోపొటో లోయ పంపహసి పీఠభూమిలలో తలెత్తిన పితూరీల సందర్భంగా సైనిక శిక్షణా శిబిరాలు నిర్వహించింది. 1781లో, స్పెయిన్ దురాక్రమణదారుల క్షమాభిక్షకు మోసపోయిన ఆమె సహచరులతో మోసగించబడి జైలు పాలైంది. చెఱసాలలో ఆమెను విపరీతమైన చిత్రహింసలకు గురిచేసినప్పటికీ ఆమె నుండి సహచర మూలవాసీ పోరాటయోధుల పల్లెత్తు సమాచారాన్ని శతృవులు రాబట్టలేక పోయారు. ఆమె విడుదలకు ఆమె సహచరుడు టూపాక్ కటారీ అనేక విఫల ప్రయత్నాలు చేశాడు. కానీ, స్పానిష్ దురాక్రమణదారులు తృణీకరించారు. అంతిమంగా, తాను విశ్వసించిన బార్టిలోనా పినతండ్రి మోసంతోనే కటారీ పట్టుబడ్డాడు. పాలకవర్గాలకు తమ ప్రయోజనాలను వ్యతిరేకించే, పితూరీలకు పాల్పడే తిరుగుబాటుదార్ల పట్ల ఎంతమాత్రం దయాదాక్షిణ్యాలు వుండేవి కావు. బార్టిలోనా సిసా ఎదురుగానే తన సహచరుడైన టుపాక్ కటారీ శరీరాన్ని ప్లాజా దే పెనస్ వద్ద 1781 నవంబర్ 14 నాడు తునాతునకలు చేశారు. 1782 సెప్టెంబర్ 5 నాడు బార్టిలోనాను గుర్రం తోకకు తాళ్లతో బంధించి ఆమె తుది శ్వాస విడిచేవరకు ఈడ్చుకువెళుతూ హత్య చేశారు.

తమ మూలవాసీ ప్రజల కోసం తుదివరకూ ఉద్యమించి అంతిమంగా వీరమరణం పొందిన బార్టిలోనా సిసా మహోన్నత త్యాగం అవిస్మరణీయమైనది. ఆ త్యాగమూర్తి సంస్మరణార్థం ప్రధానంగా లాటిన్ అమెరికా దేశాలలో ఆమె వీరగతి పొందిన రోజు సెప్టెంబర్ 5ను అంతర్జాతీయ మూలవాసీ మహిళా దినంగా పాటించడం శ్లాఘనీయం. ఆమె వీరోచిన వారసత్వ పరంపరను కొనసాగిస్తూ ఆ ప్రజలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో ధృఢంగా నిలుస్తారనీ మోసాలకు గురికాకుండా విజయాలు సాధిస్తారనీ ఆశిద్దాం. ❍

---

## మానవ హక్కుల కార్యకర్త తీస్తా సెతల్‌వాడ్‌ను విడుదల చేయండి

గుజరాత్‌లో 2002లో హిందుత్వ శక్తులు జరిపిన నరసంహారంలో అసువులు బాసిన వేలాది మందిలో ముఖ్యంగా ముస్లిం సోదరులలో ఏసాన్ జాఫ్రీ (మాజీ లోకసభ సభ్యుడు) ఒకరు. ఆయనను 67 మందితో పాటు సజీవంగా దహనం చేశారు. ఆయన జీవిత సహచరి పక్షాన నిలిచి న్యాయం కోసం పోరాడిన సామాజికి కార్యకర్త తీస్తా సెతల్‌వాడ్‌ను కోర్టుకు వెళ్లడాన్ని తప్పు పడుతూ సుప్రీం కోర్టు ఆమెకు శిక్ష విధించింది. దానిని వ్యతిరేకిస్తూ దేశంలోని అనేక మహానగరాలలో హిందుత్వ వ్యతిరేక శక్తులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు. ముంబాయిలోని దాదార్‌లో 1,000 మంది నిరసన ప్రదర్శన జరుపగా, జంతర్ మంతర్ వద్ద అలాంటిదే ప్రదర్శన జరిగింది. న్యాయం కోసం ప్రజలు పెద్ద ఎత్తున కదలడంతో ఇటీవలే సుప్రీం కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. న్యాయం కోసం నడుం బిగిస్తున్న వారందరికి క్రాంతి విప్లవ జేజేలు చెపుతోంది.

# అడవుల్లో గుత్త సంస్థలకు వ్యతిరేకంగా (చిలీ) మపుచే ప్రజాపోరాటం

2022 మే మధ్యలో చిలీలో గాబ్రియల్ బోరిక్ ప్రభుత్వం మపుచే, అరవుకో, బియో బియో రాష్ట్రాలతో పాటుగా అరవుకానియా ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించింది. ఇక్కడి విశాల అటవీ ప్రాంతాలలో పెద్దెత్తున భూ గుత్త సంస్థలు, కలప మాఫియా చట్టరహితంగా ఎస్టేట్లను స్వాధీనం చేసుకోవడాన్ని, భారీ మొత్తంలో కలపను తరలించడాన్ని అడ్డుకుంటున్న రైతాంగ సాయుధ ప్రతిఘటనను అణచివేయడానికి ప్రభుత్వం ఈ చర్యను చేపట్టింది. రైతాంగ ప్రతిఘటనను సైనిక చర్యలతో నిరంకుశంగా అణచివేయడానికి ఈ ప్రాంతాలలో శాంతిని నెలకొల్పే పేరుతో అక్కడి అంతర్గత ప్రజా భద్రతా మంత్రి ఇజ్కియా సిచెస్ బిలియన్ డాలర్లతో 34 సాయుధ శకటాలను, డ్రోన్‌లను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. ఆయన తన మంత్రిత్వ శాఖకు నూతన నిఘా వ్యవస్థను నెలకొల్పాలని ఆదేశించింది. రాజీకి సిద్ధంగా లేని మపుచే గ్రూపులను తుడిచిపెట్టడానికే ఈ చర్యలకు తలపడినట్లు ఆ విభాగ రహస్య నివేదికలు వెల్లడి చేసినట్లు అక్కడి మీడియా వార్తలు వెలువరించింది.

దక్షిణ చిలీలోని రైతాంగ పోరాటాలను అణచివేయకుండా అక్కడ అపారమైన లాభాలార్జిస్తున్న భారీ ఎస్టేట్ల వ్యవసాయ ఎగుమతులకు, విశాలమైన భూ ఖండాలను స్వాధీనపరచుకున్న గుత్త సంస్థలకు రక్షణ కల్పించలేమనే బోరిక్ ప్రభుత్వం ఈ చర్యకు తలపడింది. ప్రస్తుతం, చిలీలోని 70 శాతం భూ వనరులు భూ గుత్త సంస్థల స్వాధీనంలో వున్నవి. ప్రత్యేకించి, ఈ ప్రాంతంలోని కలప పరిశ్రమల కంగ్లామరేట్లు పది లక్షల హెక్టార్లను (25 లక్షల ఎకరాలు) ఆక్రమించికున్నాయి. మరోవైపు, 75 శాతం గ్రామీణ చిన్న రైతులు కేవలం 4 శాతం భూములను సగటున 15 ఎకరాల లోపున మాత్రమే కలిగివున్నారు. ఫలితంగా, లాటిన్ అమెరికాలో పెరూ తరువాత చిలీ రెండవ అతి పెద్ద భూ గుత్త సంస్థల కేంద్రీకరణ దేశంగా నిలిచింది. (2016 ఆక్స్‌ఫాం నివేదిక). సామ్రాజ్యవాదులకు ముఖ్యంగా యాంకీ (అమెరికా) సామ్రాజ్యవాదులకు సేవ చేసే బానిసలతో భారీ ఎస్టేట్లను నిర్వహించే నిరంకుశ స్వభావాన్ని కలిగివున్న (లాటిఫండా బ్యూరోక్రటిక్) చిలీ ప్రభుత్వం అక్కడి రైతాంగ పోరాటాలను సైనిక దాడులతో తుదముట్టించి యధాతథంగా అక్కడి భూ విధానాన్ని కొనసాగించడానికే ఈ చర్యలకు పాల్పడుతుందనేది స్పష్టం.



చిలీ రైతాంగం ప్రభుత్వ సైనిక అణచివేత చర్యలను దృఢంగా ప్రతిఘటిస్తున్నది. మపుచే లవ్కెంచే ప్రతిఘటన గ్రూప్ (ఆర్.ఎం.ఎల్) ఇటీవలే ఒక పోలీసు స్టేషన్‌పై సాయుధ దాడి జరిపింది. దానితో పాటు బోరిక్ ప్రభుత్వం సైన్యం అండదండలతో రైతాంగ భూములను అప్పగించిన హోటల్ క్యూరెఫ్‌ను అగ్నికి ఆహుతి చేసి భూముల దురాక్రమణను అనుమతించేది లేదని ప్రకటించింది. వాటితో పాటు మే నెలలోనే ఆ సంస్థ అక్కడి భారీ ఎస్టేట్ యాజమాన్య సంస్థ ట్రామ్సా కంపెనీకి చెందిన 33 వాహనాలను దగ్ధం చేసింది. ఈ కంపెనీకి చెందిన జువన్ రమిరేజ పెద్దఎత్తున స్థానిక రైతుల భూములను కైవశం చేసుకున్నాడనీ అనేక సంవత్సరాలుగా స్థానిక రైతులను దోచుకుంటున్నాడనీ వారి అస్థిత్వానికి, వారి భూములపై వారు పని చేయడానికి పరమ ఆటంకంగా మారాడనీ మపాచే రైతాంగం పేర్కొంది. నిజానికి వారి దాడి లక్ష్యం చిలీలో అతి పెద్ద వ్యవసాయక గుత్త సంస్థ అరావ్కో గ్రూపు అనీ, ట్రామ్సా దానికి ఒక సబ్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడనీ పేర్కొంది.

పోలీస్ స్టేషన్ మరియు హోటల్‌పై జయప్రదంగా దాడులు నిర్వహించిన తరువాత ఆర్.ఎం.ఎల్ విడుదల చేసిన ప్రకటనలో 'అణచివేత విధానాల అమలును బోరిక్ సోషలిస్టు పార్టీకి చెందిన దేశియాంగ శాఖ కార్యదర్శి మానువెల్ మోన్సాల్వేకు అప్పగించాడనీ, అతడే గతంలోనూ ఇలాంటి విధానాలనే అనుసరించాడనీ' తెలిపారు. అలాగే ముపాచేపై, ఆ ప్రాంత పేద ప్రజలపై దాడులు నిర్వహించి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన బడా వ్యాపారవేత్త ఫెర్నాన్డో ఫెంటెల్‌బాను తమ ప్రాంతం నుండి తరిమివేయడానికే హోటల్‌పై దాడి చేశామనీ ప్రకటించారు.

ముపాచే సమన్వయ అరావ్కో మల్లెకో (సీఏయం) "బలగాలను సంసిద్ధం చేయండి, ముపాచే జాతి స్వయం పాలన, అరవ్కానియా ప్రాంత స్వయం పాలన కోసం సాయుధ ప్రతిఘటనను కొనసాగించండి" అంటూ పిలుపునిచ్చింది.

రాజకీయ ఖైదీల బంధువులపై ప్రతిఘాతుక పోలీసులు దాడులు చేయడాన్ని సంస్థ ఖండించింది. లెబు జైలులో ములాఖత్తుల రోజు నాడు తమ వారిని చూడడానికి వెళ్లి వరుసలో నిలబడిన ముపాచే రాజకీయ ఖైదీల బంధువులను పోలీసులు ఏకపక్షంగా హింసించారు. ❍

ఇటలీ మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ విమర్శనాత్మక నోట్

# రష్యన్ సామ్రాజ్యవాద ఉక్రెయిన్ దురాక్రమణ సామ్రాజ్యవాద యుద్ధంపై కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ వైఖరి

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ వెబ్‌సైట్ ప్రచురించిన ప్రకటనపై పలు అంశాలలో ఏకీభావం వున్నప్పటికీ (నాటో పాత్రను, వర్తమాన యుద్ధంలో రష్యా భూమికను ఖండించడంలో) అంతిమంగా రెండు ముఖ్య విషయాలను ప్రపంచ వ్యాప్తంగా ఆమోదించలేకపోతున్నారు. మొదటిది, వారు మౌలికంగానే ఉక్రెయిన్ స్వభావాన్ని తప్పుగా విశ్లేషిస్తున్నారు. రెండవది, ప్రజలకు, కార్మికులకు వారు అందిస్తున్న సూచికలు (వివరాలు) చాలవు. వారి విశ్లేషణ విషయానికి వస్తే వారు ప్రధానంగా ఎక్కడ పొరపడుతున్నారంటే ఉక్రెయిన్‌ను 'సామ్రాజ్యవాద పీడిత దేశం'గా ప్రత్యేకించి రష్యా సామ్రాజ్యవాద పీడిత దేశంగా విశ్లేషిస్తున్నారు. నిజానికి మన అందరికి తెలిసినదాని ప్రకారం పీడిత దేశం అంటే అక్కడ ఉత్పత్తి సంబంధాలు అర్ధ వలస సంబంధాల చట్రంలో అర్ధ భూస్వామ్యంతో జత కలసిన నిరంకుశ పెట్టుబడిదారీ విధానంగా పేర్కొన బడుతాయి. కానీ, పై ప్రకటనను విడుదల చేసిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ వారి ప్రకారం, ఉక్రెయిన్ పీడిత దేశంగా మారడం అనేది కృశ్చేవ్ అంతరంగ కుట్రల ఫలితంగా యూఎస్ఎస్ఆర్ (సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ యూనియన్)లో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడడం, దానితో యూఎస్ఎస్ఆర్ లోని ఉక్రెయిన్ 'తిరిగి తన పాత స్థితికే' అంటే సోషలిస్టు దేశం నుండి అర్ధ-భూస్వామ్య దేశానికి చేరింది.

కానీ, దానికి భిన్నంగా మా అభిప్రాయం ఏమంటే, ఈ సిద్ధాంతం తప్పు. ఈ అవగాహన ఉక్రెయిన్‌లో వ్యవసాయం 'బాహ్య శక్తుల చేత' సాగిన 'బలవంతపు సమష్టి విధానం' అనే బూర్జువాల ఆరోపణలకు పరోక్షంగా ఊతం ఇచ్చేదే. ఆ సమయంలో రష్యా సహా యూఎస్ఎస్ఆర్ రష్యన్ బోల్షెవిక్కుల నాయకత్వంలో వుండింది. (ఇతర అనేక అంశాలతో పాటు అది జార్జియాకు చెందిన కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వంలో వుండింది)

తద్భిన్నంగా, అక్టోబర్ సోషలిస్టు విప్లవానికి ముందు మరియు యూఎస్ఎస్ఆర్ ఏర్పడిన కొద్ది సంవత్సరాల తరువాత సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ అనే పేరుతో ఒకే వ్యవస్థ ఆవిర్భవించింది. అది ఉత్పత్తి సాధనాలను సామాజికం చేసి రష్యా, జార్జియా, బెలరుస్, కజక్ మున్నగు జాతుల, శ్రామికుల, పేద, మధ్య తరగతి రైతుల క్రియాశీల మద్దతుతో సమష్టిగా ఉత్పత్తిని కొనసాగించింది. కృశ్చేవ్ కుట్రల పర్యవసానంగా, సీపీఎస్‌యూ 20వ కాంగ్రెస్ జరిగి యావత్ యూఎస్ఎస్ఆర్‌లో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడింది. ఉత్పత్తి సాధనాల సామాజికీకరణ ధ్వంసమైంది. దేశ వ్యాపిత సీపీఎస్‌యూ శ్రేణుల నుండి ఉదాహరణకు రష్యా అదే విధంగా ఉక్రెయిన్ (స్వయాన కృశ్చేవ్ లాగ) తదితర ఫెడరేషన్ లోని అన్ని ప్రాంతాల నుండి ఉద్భవించిన నూతన బూర్జువాల నాయకత్వంలో దేశం పెట్టుబడిదారీ విధానంగా పరిణమించింది.

సామ్రాజ్యవాద దేశాలు సహా సమస్త పెట్టుబడిదారీ దేశాలలోలాగే అక్కడ కూడ లాభాపేక్షతో అరాచక, అసమాన పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందింది. యూఎస్ఎస్ఆర్‌లోని ప్రతి దేశంలోనూ సామాజిక-ఆర్థిక తారతమ్యతలు, తేడాలు చోటుచేసుకున్నాయి. అక్కడి భౌగోళిక ప్రాంతాలకు అనుకూలమైన ఆర్థిక క్షేత్రాలకు పెట్టుబడులు ప్రవహించసాగాయి. వెనుకబడిన ప్రాంతాలకన్నా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు అధికంగా పెట్టుబడులు చేరి ఒకే దేశం లోని వివిధ ప్రాంతాల మధ్య కూడ అసమానతలు చోటుచేసుకున్నాయి. దానితో 1956 తరువాత ముందరి యూఎస్ఎస్ఆర్‌లోని ఉక్రెయిన్ సహా అన్ని దేశాలలో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించబడింది తప్ప నిరంకుశ పెట్టుబడిదారీ విధానం కాదు.

యూఎస్ఎస్ఆర్ విచ్ఛిన్నమై ఒకసారి స్వాతంత్ర్యం లభించిన తరువాత ఉక్రెయిన్ సహా రష్యన్ ఫెడరేషన్ పెట్టుబడిదారీ దేశాలుగా మిగిలిపోయాయి. ఆ తరువాత రష్యా ఫెడరేషన్ మరోసారి సామ్రాజ్యవాదంగా అంటే సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదంగా (1958-1992) అవతారమెత్తింది. కాబట్టి వర్తమాన ఉక్రెయిన్ స్వతంత్ర పెట్టుబడిదారీ దేశమే. అక్కడ పరిపాలిస్తున్న బూర్జువాజీ తను అభివృద్ధి కావడానికి ఎలాంటి అంతర్జాతీయ సంబంధాలను కొనసాగించాలనే విషయంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత దశాబ్దంలో అది పశ్చిమ దేశాల వైపు మొగ్గింది. ఇదే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మాజీ సోషలిస్టు పోలండ్‌కు కూడ వర్తిస్తుంది. అది కూడ పెట్టుబడిదారీ దేశమే. దానిని ఈయూ, నాటో కూటమి సాత్వికంగా 'ఉపయోగించుకోలేదు'. అక్కడి బూర్జువా ఈయూ, నాటోలలో విడదీయరాని 'మైనార్టీ షేర్‌హోల్డర్' గా భావిస్తూ రెండు అంతర్జాతీయ వ్యవస్థలుగా రూపొందిన ఇతర దేశాలతో కుమ్మక్కవుతోంది.

చివరగా, మేం భావించేదేమంటే, రష్యా సామ్రాజ్యవాద ఉక్రెయిన్ దురాక్రమణను వ్యతిరేకంగా ప్రకటన ఇవ్వడం, అదనంగా, రాజకీయ-సిద్ధాంత నిర్ణయాలు తీసుకునే హక్కుందని చెప్పడంతో వెంటనే అన్ని దేశాలలో సమీకరణలు ఆయా దేశాలలోని మార్క్సిస్టు లెనినిస్టు మావోయిస్టు పార్టీల సంస్థలు నిర్దిష్ట పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకోగలిగారు. నాటో దేశాలలో ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాద నాయకత్వంలోనున్న కూటమిలో వుంటూ తమ దేశ ప్రభుత్వాలు జోక్యందారీ విధానాలను అనుసరించడాన్ని

**(తరువాయి 6వ పేజీలో.....)**

# నాటోలో చేరనున్న స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాలు

డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్ మరియు ఫారో దీవులను కలిపి స్కాండినేవియన్ దేశాలు అంటారు. యూరప్ ఖండానికి ఉత్తర భాగంలో ధృవ ప్రాంతానికి దగ్గరలో ఈ దేశాలు వున్నాయి. స్కాండినేవియా దేశాల గురించి తెలుసుకుందాం.

**స్వీడన్** : యూరప్ ఉత్తర భాగంలో స్కాండినేవియా తూర్పు భాగాన్ని ఆక్రమించుకుని స్వీడన్ దేశం వుంది. 1600 కి.మీ పొడవు వుంది. 19వ శతాబ్దం ప్రారంభం నుండి వేగంగా పారిశ్రామికాభివృద్ధిని సాధించింది. మిశ్రమ ఆర్థిక విధానం అమలు జరుగుతోంది. ఇనుప ఖనిజం ఎక్కువ మొత్తంలో లభ్యమవుతుంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాల సమయంలో స్వీడన్ తటస్థంగా వుంది. నాటోలో చేరడాన్ని వ్యతిరేకించింది. ఐక్య రాజ్య సమితిలో సభ్య దేశంగా వుంటూ అనేక ప్రాంతాల మధ్య వచ్చిన తగాదాలను పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం వహించింది. 1995లో యూరోపియన్ యూనియన్(యు.ఇ)లో చేరినప్పటికీ యూరో కరెన్సీ విషయంలో వ్యతిరేకించింది.

**ఫిన్‌లాండ్** : బాల్టిక్ సముద్రం పై భాగంలో యూరోప్‌కు వాయవ్యంగా ఫిన్‌లాండ్ దేశం వుంది. ఫిన్‌లాండ్ 1917 రష్యా విప్లవం తర్వాత స్వతంత్ర దేశం అయ్యింది. రెండవ ప్రపంచ యుద్ధం నుండి 1991 వరకు ఫిన్‌లాండ్ సోవియట్ యూనియన్‌తో బలమైన ఆర్థిక సంబంధాలను కలిగి వుంది. 1991 నుండి యూరప్‌కు దగ్గరయ్యి యురోపియన్ యూనియన్‌లో పూర్తి స్థాయి సభ్యత్వం పొందింది.

నయా ఉదారవాద విధానాల ఫలితంగా ఏర్పడిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం దీర్ఘకాలంగా కొనసాగుతున్నది. సామ్రాజ్యవాదుల మధ్య పోటీ తీవ్రమై ముందుకు వస్తున్న యుద్ధాలు- అమెరికా ఆధిపత్యం కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా విధిస్తున్న ఆంక్షలు పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నాయి. మరో పక్కన ప్రపంచంలోని అనేక దేశాలలో నయా ఉదారవాద విధానాల కారణంగా ఆర్థిక, రాజకీయ కల్లోల పరిస్థితులు ఏర్పడి ప్రజలు తిరుగుబాట్లు చేస్తున్నారు. సంక్షోభం యిలా దీర్ఘకాలం కొనసాగితే సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని, ఉనికిని కూడా నిలబెట్టుకోవడం సాధ్యం కాదు.

మిలటరీ వ్యూహంలో భాగంగా అమెరికా క్వాడ్ రక్షణ కూటమి (యు.ఎస్, జపాన్, ఇండియా మరియు ఆస్ట్రేలియా)ని చైనాను చుట్టుముట్టే లక్ష్యంతో క్రియాశీలం చేసింది. అది యింకా నాటో కూటమిని అట్లాంటిక్ సముద్రానికి ఆవల జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియాలను కలుపుకుని మరింత విస్తరించాలని మాడ్రిడ్‌లో జరిగిన గత సమావేశంలో నిర్ణయించింది. ఇంకా మిలటరీ కూటమికి చైనా ఒక వ్యూహాత్మక ప్రమాదం అని ప్రకటించింది.

ప్రపంచ ఆర్థిక, రాజకీయ పరిస్థితులలో రాబోయే పరిణామాలకు పశ్చిమ దేశాలు భయపడుతున్నాయి. ఆ పరిణామాలను ఏ విధంగానైనా అడ్డుకోవడానికి పశ్చిమ దేశాలు తమ నాటో కూటమిని మరింత బలవత్తరం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగమే ఇటీవల స్కాండినేవియన్ దేశాలైన-స్వీడన్, ఫిన్లాండ్ లు నాటోలో సభ్యత్వానికి ధరఖాస్తు చేసుకోవటం.

### చరిత్ర

19వ శతాబ్దిలో స్కాండినేవియన్ దేశాల్లో పెట్టుబడిదారీ విధానం బ్రిటన్ సామ్రాజ్యవాదం తోడ్పాటు తో అభివృద్ధి చెందింది. తమ కన్నా ముందు పారిశ్రామికీకరణ జరిగిన బ్రిటన్‌ను ఆ తరువాత కాలంలో ఈ దేశాలు పారిశ్రామికాభివృద్ధిలో అందుకున్నాయి. యూరప్‌లోని మిగిలిన పారిశ్రామిక దేశాలు కూడా ఈ విధంగానే చేసాయి. ఈ దేశాలకు కేవలం బ్రిటన్ మార్కెట్ మాత్రమే కాకుండా, బ్రిటన్‌కు వలసలుగా వున్న దేశాల మార్కెట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. 1920-30ల వరకు ఈ పరిస్థితి కొనసాగింది.

స్కాండినేవియన్ దేశాలకు స్వంతంగా వలసలు లేకపోవచ్చు. కానీ ఆ దేశాలలో పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదం తోడ్పాటు లేకుండా జరగలేదు. ఆ దేశాలలో జరిగిన అభివృద్ధిని చూస్తే సామ్రాజ్యవాద దోపిడీ తీరుతెన్నుల సంక్లిష్టత అర్థమవుతుంది. సామ్రాజ్యవాద విధానం కొనసాగడంలో తక్కిన సామ్రాజ్యవాద దేశాలకున్నట్లే స్కాండినేవియన్ దేశాలకు కూడా వాటి ప్రయోజనాలు వాటికున్నాయి.

సామ్రాజ్యవాద ప్రపంచాధిపత్యం కొనసాగతున్నంత వరకు పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతునే వుంటుందనే రాజకీయ ప్రయోజనంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కూడా వుంటాయి. ఉష్ణ, సమశీతోష్ణ మండల ప్రాంతాలలో మాత్రమే లభించే ముడి సరుకులను ఈ స్కాండినేవియన్ దేశాలు కూడా పొందాలంటే ప్రపంచ దేశాల పై సామ్రాజ్యవాద ఆధిపత్యం కొనసాగాల్సి వుంటుంది.

సామ్రాజ్యవాద ప్రపంచ మార్కెట్ విధానంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాలు అభివృద్ధి చెందుతున్నాయి. అందుకోసం స్వంతంగా వలసలు అవసరం లేదు. గతంలో బ్రిటన్‌కు అనేక వలసలున్నాయి. ప్రపంచ మార్కెట్ అంతటికి ఒక్క బ్రిటన్ మాత్రమే సరుకులను అందించలేదు. యూరప్‌లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల సరుకులకు బ్రిటన్ మార్కెట్ కల్పించడంతో పాటు వాటికి అవసరమైన ముడిసరుకులకు అనుకూలంగా మార్గాన్ని తెరిచి సహకరించింది.

స్కాండినేవియన్ దేశాలు స్వీడన్, ఫిన్లాండ్‌ల నాటో సభ్యత్వానికి

టర్కీ అభ్యంతరం చెప్పింది. కుర్దిస్ శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్నందున టర్కీ అభ్యంతరం చెప్పింది. కుర్దిస్ శరణార్థులకు ఆశ్రయాన్ని ఉపసంహరించుకుంటే టర్కీకి అభ్యంతరం వుండదు. అందుకు స్వీడన్, ఫిన్లాండులు అంగీకరించాయి. నాటోలో చేరడానికి అడ్డంకులు తొలగినట్లే భావించవచ్చు.

స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాలు ఇప్పుడు నాటోలో చేరడానికి రష్యా విస్తరణవాదమే కారణం అని చెబుతున్నాయి. రష్యా ఒక వేళ విస్తరించగలిగినా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో వున్న, గతంలో భాగస్వామి అయిన ఫిన్‌లాండ్‌కు పరిమితం కావచ్చు కాని స్వీడన్ వరకు వచ్చే అవకాశం ఉంటుందా? వేచి చూడాల్సిందే.

ఉక్రెయిన్ పై రష్యా దాడి పరోక్షంలో అమెరికా సృష్టే. అమెరికా రష్యా పై చేస్తున్న పరోక్ష (పాక్సీవార్) యుద్ధంలో ఉక్రెయిన్ బలి అయినట్లే, చైనా-తైవాన్ అంతర్గత వివాదంలో అమెరికా చొరబడి తైవాన్‌ను బలి చేయబోతున్నది. రెండు సామ్రాజ్యవాద దేశాల మధ్య పెరిగిన ఆధిపత్య పోటీ కారణంగా తలెత్తుతున్న యుద్ధ పరిస్థితులలో ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా దెబ్బతింటున్నాయి.

ఈ నేపథ్యంలో అమెరికా క్యాంపును బలపరచడంలో భాగంగా నాటో తన సభ్య దేశాల సంఖ్యను పెంచుకుంటూ ఆసియాలో కూడా భాగస్వాములను చేర్చుకుని తన ఉనికిని ఆసియా పసిఫిక్ ప్రాంతానికి విస్తరించాలని చూస్తున్నది. అందులో భాగంగా గతంలో 1991 వరకు సోవియట్ యూనియన్‌లో భాగంగా వున్న ఫిన్‌లాండ్‌ను, ఎప్పుడూ ఏ కూటమిలోను చేరకుండా దూరంగా వుంటూ వచ్చిన స్వీడన్‌ను కొత్తగా నాటో కూటమిలోకి చేర్చుకుంటున్నాయి. ఈ రెండు దేశాలు ఇయులో భాగంగా వున్నాయి.

సోవియట్ యూనియన్ పతనానంతరం రెండు దశాబ్దాల క్రితం 1991లో మిన్స్‌లో అమెరికా, నాటో దేశాలు అంగీకరించిన ఒప్పందాన్ని ఏక పక్షంగా ఉల్లంఘిస్తూ గతంలో వార్సా కూటమిలో వున్న దేశాలను కలుపుకుంటున్నది. యుగోస్లోవేకియాలో యుద్ధంతో మొదలు పెట్టి బోస్నియా- హిర్జిగోనియా, సెర్బియా ఇలా ఒక దాని తర్వాత మరొకటిగా ఈ దేశాలను బలవంతంగా నాటోలో కలుపుకుంటున్నది. 2000 సం॥ నుండి ప్రారంభించిన ప్రయత్నాలు ఫలించి అదే దారిలో ఉక్రెయిన్‌ను కలుపుకున్నది. ప్రస్తుతం ఇప్పుడు స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల వంతు వచ్చింది. శాంతి చర్చలను ఆటంకపరుస్తూ ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగించే విధంగా యుఎస్-నాటో మిలటరీ మద్దతునిస్తున్నాయి.

**స్కాండినేవియా దేశాలు మరికొన్ని**

**డెన్మార్క్ :** యూరప్‌కు వాయవ్యంలో డెన్మార్క్ వుంది. దాన్ని అధికారికంగా కింగ్‌డమ్ ఆఫ్ డెన్మార్క్ అంటారు. 68 కి.మీ పొడవు గల యూరోపియన్ సరిహద్దు వుంది. ఈ కింగ్‌డమ్‌లో ఫారో ఐలాండ్స్ (18 దీవుల సమూహం), గ్రీన్‌లాండ్ భాగంగా వాన్నాయి. కానీ, అవి స్వయం ప్రతిపత్తి కలిగినవి (విదేశీ వ్యవహారాలు మినహా).

**నార్వే :** ఉత్తర యూరప్ స్కాండినేవియా ప్రాంతంలో నార్వే వుంది. నార్వే 1905లో స్వతంత్ర దేశం అయ్యింది. దీన్ని కింగ్‌డమ్ ఆఫ్ నార్వే అంటారు. ఇది 3,85,639 కి.మీ విస్తీర్ణంలో వుంది. దీనికి సముద్రతీర ప్రాంతం 21,925 కి.మీ. జనాభా-46,44,457(2008 లెక్కలు). ఆనాటికి 80 శాతం పట్టణ జనాభా, 20 శాతం గ్రామీణ జనాభా వుండింది. నార్వే దేశంలో అక్షరాస్యత 99 శాతం. వారి సగటు జీవిత కాలం 80 సంవత్సరాలు.

**ఐస్‌లాండ్ :** ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో గ్రీన్‌లాండ్, నార్వేలకు మధ్య ఐస్‌లాండ్ రిపబ్లిక్ వుంది. తూర్పు నుండి పశ్చిమానికి 485 కి.మీ, ఉత్తరం నుండి దక్షిణానికి 360 కి.మీ విస్తరించి గుండ్రంగా వుంటుంది. మత్స్య పరిశ్రమ ప్రధాన జీవనాధారం. దేశానికి ఆర్థిక వనరు కూడా అదే. ఎగుమతుల్లో సగం చేపల వుత్పత్తి నుండే జరుగుతోంది.

**ఫారో ఐలాండ్స్ :** ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో షట్‌లాండ్ దీవులకు, ఐస్‌లాండ్‌కు మధ్యన వున్నది. దీని విస్తీర్ణం 1400 చ.కి.మీ. ఇక్కడ ప్రధాన ఉత్పత్తి చేపలు, గొర్రెల పెంపకం మరియు వస్త్ర తయారీ. 1946 సెప్టెంబర్‌లో ఈ దీవులు బ్రిటీషు ఆక్రమణ నుండి స్వతంత్రం ప్రకటించుకున్నాయి. 1948లో కుదిరిన అంగీకారం ప్రకారం స్థానికంగా స్వయం ప్రతిపత్తి కలిగి వున్నప్పటికీ విదేశీ వ్యవహారాలు డెన్మార్క్ చూస్తుంది.




స్కాండినేవియా దేశాలు 1. డెన్మార్క్, 2. నార్వే, 3. స్వీడన్, 4. ఫిన్‌లాండ్, 5. ఐస్‌లాండ్ మరియు ఫారో దీవులు

# అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చిన అమెరికా-మార్కోస్-2 ఫిలిప్పైన్స్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రతిఘటించండి

ప్రజలు కాదని వ్యతిరేకించిన జూనియర్ ఫెర్డినాండ్ మార్కోస్ పది రోజుల్లోపల ఫిలిప్పైన్స్ రిపబ్లిక్ ప్రభుత్వ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమానికి దేశం సాక్షిగా నిలబడబోతోంది.

మాల్కనాంగ్ నుండి 36 సం॥ల క్రితం ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించి,తోసివేసిన మార్కోస్ కుటుంబం రాజకీయాధికార కేంద్రంలోకి తిరిగి వచ్చింది. రెండు దశాబ్దాల పాటు అధికార దర్పంతో వాళ్ళు విలాసవంతంగా, ఉల్లాసంగా జీవితాన్ని అనుభవించారు. జూనియర్ మార్కోస్‌ను ఫిలిప్పైన్స్ అధ్యక్షుడుగా ఎంపిక చేయడం మండుతున్న గాయాల పై ఉప్పు అద్దడం లాంటిది.

మార్కోస్-2 ప్రభుత్వం అక్రమ పద్ధతుల ద్వారా ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి అధికారాన్ని చేపట్టింది. జూనియర్ మార్కోస్ డ్యుటెర్టోతో కుమ్మక్కై బూటకపు ఆటోమేటిక్ కౌంటింగ్ విధానాన్ని ఉపయోగించుకుని అత్యధిక మెజారిటీతో గెలిచాడు. 3 కోట్ల 15 లక్షల ఓట్లను ఎలక్ట్రానిక్ మెషిన్‌లు గారడీ చేసినందుకు 'నిపుణులు' ఆమోదించారు. అధ్యక్ష అభ్యర్థిగా మరీ ముఖ్యంగా సోమరి, గతంలో ఉపాధ్యక్షుడుగా ఓడిపోయిన వాడికి ఇలా అత్యధిక ఓట్లు రావడం ఇదే మొదటిసారి.

విస్తృత స్థాయిలో సంస్థాగతంగా జరిగిన అవినీతి, అక్రమ విధానాన్ని మరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు. ఫిలిప్పైన్స్ ప్రజలను మూగవాళ్లను చేయడంలో మార్కోస్ విజయం సాధించాడని కొంతమంది ఆరోపిస్తున్నారు.

కానీ, ఫిలిప్పైన్స్ ప్రజలు మోసగించబడరు. వాళ్లు మార్కోస్-2 అధికారాన్ని నిరాకరిస్తారు. మార్కోస్ చారిత్రక తీర్పును ప్రతిఘటించడానికి దృఢంగా నిలబడి అన్ని ప్రయత్నాలు చేస్తారు. న్యాయం జరిగే వరకు వారి డిమాండ్‌ను ముందుకు తీసుకుని పోతారు. జూనియర్ మార్కోస్ ప్రభుత్వాధికారాన్ని వినియోగించుకుని ఇమెల్డాకు వ్యతిరేకంగా వున్న అవినీతి, దోపిడీలకు సంబంధించిన కేసులన్నింటినీ సందేహాస్పదంగా మార్చివేసి, ఆమెని పూర్తిగా శిక్ష నుండి తప్పించాలని, గడించిన వెయ్యి కోట్ల డాలర్లతో విలాసవంతంగా వుండడానికి వేస్తున్న పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వున్నారు.

జూనియర్ మార్కోస్ ప్రభుత్వాధికారాన్ని వినియోగించుకుని, తన అధికారాన్ని ప్రతిఘటించే వారిని అణచివేయడం, మాట్లాడకుండా చేస్తాడనే విషయం ప్రజలకు తెలుసు. జనవరి 30న "చట్ట వ్యతిరేక ప్రదర్శనకారులను" అనుమతించరని, న్యాయబద్ధంకాని ప్రభుత్వం అంటూ వ్యతిరేకించే వారందరినీ నిలిపివేస్తారని ఇప్పటికే పోలీసులు ప్రకటించారు.

మార్కోస్‌లు ప్రకటించిన విధంగానే అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్రను మార్చి రాసారు. మార్షల్ లా అమలు జరిగిన కాలాన్ని తప్పుడుగా "గోల్డెన్ ఇయర్స్" (బంగారు సంవత్సరాలు) అని రాశారు. అలాగే నిజాలను దాచిపెట్టారు. విస్తృత స్థాయిలో వున్న అవినీతి, దోపిడీని, ప్రజలపై నిర్బంధాన్ని, నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై అమలు చేసిన హింసను, హత్యలు లాంటి నిజాలను దాచిపెట్టారు.

మార్కోస్ పాలనలోని చీకటి రోజుల గురించి దృఢంగా నిలబడి నిజాలు వెల్లడించిన వారంతా యిప్పుడు లక్ష్యంగా మారారు. వారిని 'కమ్యూనిస్టులు'గాను లేదా చొరబాటుదారులుగాను ముద్ర వేసి లక్ష్యంగా పెట్టుకున్నారు.

జూనియర్ మార్కోస్ సంపదను రాబట్టుకోవడానికి, యింకా అధికారాన్ని వినియోగించి డబ్బు పోగు చేసుకునేందుకు పెద్ద వ్యాపారుల వద్ద లంచాలు తీసుకోవడం, ప్రభుత్వ కాంట్రాక్టుల నుండి (పర్సంటేజ్) వాటాలు తీసుకోవడం, నిరంతరం తమ రాచరికాన్ని, రాజకీయాధికారాన్ని విస్తృత పరుచుకోవడానికి వేసే పథకాల గురించి ప్రజలకు తెలుసు.

అమెరికా నాయకత్వంలో విదేశీ బ్యాంకులు, గుత్తపెట్టుబడిదారులు నిర్దేశించిన విధంగా నూతన ఉదారవాద విధానాలను యుఎస్-మార్కోస్-2 ప్రభుత్వం కొనసాగిస్తుందని ఫిలిప్పైన్స్ ప్రజలకు తెలుసు.

ప్రభుత్వం మధ్యలోనే దివాళా తీయడం (ఇప్పటికే 2022 బడ్జెట్ మొత్తం ఖర్చైపోయింది). డ్యుటెర్టే పాలనలో చేసిన అప్పులు మేటలువేయటం(పెరిగిపోవడం) తో ప్రజలపై భరించలేని స్థాయిలో మరిన్ని పన్నులు వేసే ప్రమాదం వుంది.

అభివృద్ధికి సంబంధించిన తప్పుడు వాగ్దానాలతో, ముఖ్యంగా పెద్ద ప్లాంటేషనులు, గనులు తవ్వకాల నుండి దేశ సహజ సంపదను దోచి, భూములను లాక్కుని విదేశీ గుత్తపెట్టుబడిదారులకు సేవలను విస్తృతం చేస్తున్నారని, అభివృద్ధిని ఆటంకపరుస్తున్నారని ఫిలిప్పినో ప్రజలకు తెలుసు.

అమెరికా, చైనా సామ్రాజ్యవాదులకు జూనియర్ మార్కోస్ ప్రభుత్వం లొంగివుంటుందనేది వాస్తవం. అమెరికా కంపెనీలు అమ్మిన ఆయుధాలు, బాంబుల మీద ఆధారపడి చొరబాటుదారులను నిరోధించే పేరుతో ప్రతీఘాతుక ప్రభుత్వం ప్రజల పై యుద్ధాన్ని సమర్ధిస్తున్నది.

ప్రతీఘాతుక ప్రభుత్వాధినేతగా జూనియర్ మార్కోస్ ఈ కుళ్లిన వ్యవస్థను నిలపడానికి ప్రధానంగా పాలక వర్గాలకు సేవ చేయడానికి అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కాపాడాలని భావిస్తున్నాడు.

తీవ్రమైన సంక్షోభ పరిస్థితులున్న వ్యవస్థలో జూనియర్ మార్కోస్ ప్రభుత్వం ప్రజల ప్రతిఘటనకు, సాయుధ విప్లవానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించి, అభివృద్ధి చేస్తుంది. కార్మికులు, రైతులు, అన్ని రంగాల పీడిత ప్రజలు ఒకే సమూహంగా ఐక్యమై వారి డిమాండ్ల సాధనకు, మంచి జీవితాల కోసం పోరాడాలి. పెరిగిన ధరలు, ఫీజులు, తక్కువ జీతాలు, నిరుద్యోగం, భూములు లేకపోవడం, భూ కబ్జాలు, వ్యవసాయోత్పత్తులకు కనీస ధరలు, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల డంపింగ్ లాంటి సమస్యలకు వ్యతిరేకంగా పోరాడాలి.

జూనియర్ మార్కోస్ పరిపాలనలో ఫిలిప్పైన్ సమాజం మైనారిటీ పాలక వర్గాలు- మెజారిటీ పీడితులు, దోపిడీకి గురవుతున్న ప్రజలుగా, అణచివేసే- పీడనకు గురవుతున్న వారుగా విభజింపబడ్డారు. ప్రజలు రోజురోజుకు పేదరికంలోకి, కష్టాల్లోకి దిగలాగబడుతున్నారు.

ఫిలిప్పైన్ ప్రజలు అవిశ్రాంతంగా లేచి, సంఘటితమై కదులుతున్నారు. ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ, విస్తరింపచేసి బలోపేతం చేస్తున్నారు.

అమెరికా, చైనాలకు ముఖ్యంగా అమెరికాకు లొంగిపోయిన జూనియర్ మార్కోస్ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టడాన్ని గుర్తించిన ప్రజలు మరింత అప్రమత్తంగా వుంటూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించాలి.

రాజకీయ నిర్బంధ దుర్భర పరిస్థితులు, వాక్, సభా స్వాతంత్రాలతో పాటు అన్ని రకాల భావ ప్రకటనలకున్న అన్ని అవకాశాలను అడ్డుకున్న పరిస్థితుల్లో ప్రజలు తమ మౌలిక, ప్రాథమిక హక్కుల కోసం సమర్థవంతంగా పోరాడాల్సిన అవసరాన్ని గుర్తించాలి. అన్ని రకాల నిర్బంధాలని మిలిటెంట్‌గా, సమర్థంగా ప్రతిఘటించాలి. అన్ని రకాల హక్కుల కోసం పోరాడాలి. వాటితో పాటు మార్కోస్ అధికార ప్రమాణ స్వీకారోత్సవానికి వ్యతిరేకంగా ప్రదర్శన చేయడానికి, మరియు భావాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను హరించే అన్నిరకాల పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడాలి.

చట్టబద్ధ పోరాటాలకు వున్న దారులు పూర్తిగా మూసివేయడంతో ఫిలిప్పినో ప్రజలు విప్లవ సాయుధ పోరాట మార్గం వైపు నెట్టబడుతున్నారు. యుఎస్-మార్కోస్-2 అక్రమ ప్రభుత్వం, నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తూ, ప్రజల ప్రజాస్వామిక హక్కులను అణిచివేయడంతో సాయుధ పోరాటం తక్షణ, తప్పనిసరి అవసరంగా, సంశయంలేనిదిగా మారిపోయింది.

**(21-6-2022 'అంగ్ బయాన్' సౌజన్యంతో)**

---

### ఇటలీ శ్రామిక మహిళల సమూహం - వైఖరి :

## సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా అంతర్యుద్ధం చేద్దాం

ఒకవైపు నియో-జారుల రష్యా పుతిన్, మరోవైపు అమెరికా/నాటో సామ్రాజ్యవాదుల ఆధిపత్య ప్రయోజనాలను కాపాడడానికి, వాటిని విస్తృతపరచడానికే తలపెట్టబడిన వర్తమాన సామ్రాజ్యవాద యుద్ధాన్ని శ్రామిక మహిళా సమూహం ఖండిస్తున్నది. ముడిపదార్థాల పైన, వ్యూహాత్మక భౌగోళిక సరిహద్దులపైన ప్రపంచ ఆధిపత్య శక్తుల లాభాలనాశించి కొనసాగిస్తున్న ఈ యుద్ధానికి మేం వ్యతిరేకం.

బాంబు దాడులకు గురవుతూ, తమ పిల్లా పాపలతో పరుగులు తీస్తూ లేద సామ్రాజ్యవాదుల దురాక్రమణ, దోపిడీ సంపదల కోసం వెళ్లి మరణిస్తున్న తమ మగవాళ్లను చూస్తుండిపోయిన ఉక్రెయిన్ మహిళల, ప్రజారాశుల పక్షం మేం మహిళలం నిలబడుతాం. సామ్రాజ్యవాద యుద్ధం అంటేనే ఎప్పుడైనా మహిళలకు మిగిలేది తమ జీవితాలలో దుఃఖం, ఫాసిస్టు హింస, సైనిక బలగాల చేత అత్యాచారాలు, దొమ్మీలు, విధ్వంసమే!

నియో నాజీ జెలెన్‌స్కీ ప్రభుత్వం ఇప్పటికే ఉక్రెయిన్ మహిళల జీవితాలను నాశనం చేసింది. అమెరికా సమర్థిత ఉక్రెయిన్, రష్యా సమర్థిత వేర్పాటువాదుల మూలంగా బద్ధలైన సైనిక ఘర్షణలు సులభంగా తమ జీవితాలలోకి ఆయుధాలకు, విషాదాలకు దారులు వేసిన ఫలితంగా ఇప్పటికే లైంగిక, గృహహింస పెచ్చుమీరింది. రణభూమిలోని మహిళలు సైనికుల లైంగిక హింసతో సతమతమవుతున్నారు. ఉద్యోగాలలో ఉక్రెయిన్ మహిళలు తీవ్ర వివక్షతకు గురవుతున్నారు. ఇటలీ సహ యూరప్ దేశాలలో విలాసవంతమైన పర్యాటకులకు బలవంతంగా ఒళ్లు అమ్ముకుంటూ సేవలందించ డానికి వివశులవుతున్నారు.

సామ్రాజ్యవాద యుద్ధం కోసం ఉపయోగించే ఏ ఆయుధమైనా, ఏ సైనికుడైనా మహిళల విషయంలో మాత్రం హింస, మరింత అణచివేతలకే తప్ప వారి రక్షణ, విముక్తి కోసం ఎంత మాత్రం కాదు. మహిళలుగా మేం అందుకోసం సిద్ధంగా లేం! యుద్ధాలు, లాభాలు వాళ్లవి, మరణాలు, విధ్వంసం మావి. డ్రాగి ప్రభుత్వం సహ యురోపియన్ సామ్రాజ్యవాద దేశాలు ఇటలీ సామ్రాజ్యవాదుల మరియు అమెరికా/నాటో ప్రయోజనాలు వాటి రక్షణలో భాగంగా మమ్మల్ని "త్యాగాలు చేయాలనీ" కోరుతూ ఉక్రెయిన్ ప్రభుత్వానికి సైన్యాలను, డబ్బును, సైనిక సామగ్రిని, ఆయుధాలను అందజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మేం ఖండిస్తున్నాం. మేం ఉక్రెయిన్ మహిళలకు, ప్రజలకు అందించే అత్యుత్తమ సహాయమంటే, మా సామ్రాజ్యవాద దేశానికి వ్యతిరేకంగా మేం పోరాడడమే! మొదట మహమ్మారీ సమయంలో తరువాత ఇపుడు వారి యుద్ధ భారాన్ని పీడనను మాపై రుద్దడానికి తామంతా సవ్యంగానే వున్నామని తమకు తాముగా కితాబులిచ్చుకునే ప్రభుత్వాలు, దేశాల పక్షాన మేం వుండదలచుకోలేదు.'మనమంతా సమైక్యంగా పోరాడుదాం, మనం ఒక శక్తి' అంటూ మేం ఈ యుద్ధంలో ముందు పీఠిన నిలిచి గట్టిగా నినదించ దలచుకున్నాం. ❍

# 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' పేరుతో హిందుత్వ దళారీ పాలకుల నియంతృత్వానికి వేడుకలు

భారత దేశంలో సామ్రాజ్యవాద అనుకూల హిందుత్వ దళారీ పాలకుల నిరంకుశ పాలన కొనసాగుతున్నది. కుల, మత, జాతి విద్వేషాలతో, హింసా దౌర్జన్యాలతో దేశంలో స్మశాన శాంతిని నెలకొల్పుతున్నారు. 75 సం॥ల 'స్వతంత్రాన్ని' (అధికార మార్పిడిని) పండుగ చేసుకుంటూ ప్రధాని మోదీ ఢిల్లీ ఎర్రకోట పై 9వ సారి 3 రంగుల జెండా ఎగురవేశాడు.

ఇదే సందర్భంలో-1. గుజరాత్‌లో మత మైనారిటీల పై 2002లో మారణహోమం సృష్టించి, బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం జరిపి, 3 ఏళ్ల పిల్లతో సహా 14 మందిని హత్య చేసిన 11 మంది రేపిస్టులు, హంతకులను విడుదల చేసి స్వాగత, సత్కారాలతో పాదపూజలు చేశారు. మత మైనారిటీల మండుతున్న గాయాల పై కారం చల్లారు.

2. మరొక పక్క రాజస్థాన్ రాష్ట్రం జాలోర్ జిల్లా సరానా గ్రామంలోని సరస్వతీ విద్యా మందిర్‌లో 9 సం॥ల దళిత బాలుడు ఇంద్రా మేఘవాల్ అగ్రవర్ణాల వాళ్లు తాగే మంచినీటి కుండలో నీళ్లు ముంచుకుని తాగినందుకు ఉపాధ్యాయుడు చైల్‌సింగ్ కుల దురహంకారంతో తీవ్రంగా హింసించటంతో ఆ బాలుడు ఆస్పత్రిలో 24 రోజులు చావు బతుకుల మధ్య తన్నుకులాడి చివరికి ఆగస్టు 13న ప్రాణాలు విడిచాడు. ఆగస్టు 13-15 వరకు ప్రభుత్వం ప్రకటించిన 3 రోజుల 3 రంగుల జెండా పండుగ ప్రారంభమయిన రోజునే ఆ బాలుడు మరణించాడు. స్వతంత్ర వేడుకల సందర్భంగా నమోదైన కుల హత్య యిది. తమిళనాడులో 24 జిల్లాలలో 386 గ్రామాల్లో జరిపిన సర్వేలో దళితులు సర్పంచులు అయ్యినప్పటికీ ఆగస్టు 15న 3 రంగుల జెండాను ఆవిష్కరించకుండా అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారనే వాస్తవం వెలుగు చూసింది. 'అమృత' భారతంలో అంటరానితనం దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో ఈ రకంగానే కొనసాగుతున్నది.

3. ఆగస్టు 13న మరోచోట ఒరిస్సా రాష్ట్రం నవరంగ్‌పూర్ జిల్లాలో 3 గ్రామాలు కోపస్‌బాటా, సరియాబాటా, లఖడీపఖానాలకు చెందిన 100 కుటుంబాల కువీ ఆదివాసీ ప్రజలు 30 ఎకరాల భూమిలో మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. ఆగస్టు 13 ఉదయాన వన సురక్షా సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో 3 గ్రామాల పై దాడి చేసి, ఇళ్లను నేలమట్టం చేసి, విధ్వంసం సృష్టించారు. మొక్కజొన్న తోటలోకి పశువులను తోలి పంటను తొక్కించి, ఆదివాసీ ప్రజల బతుకులను నాశనం చేశారు.

దేశంలోని మత మైనారిటీలు, దళితులు, ఆదివాసీలు, మహిళల పై జరుగుతున్న వివక్ష, హింసా దౌర్జన్యాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. రోజూ ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు అనేకం రాజ్యం అండతో దోపిడీ పాలక వర్గాలు నిరంతరం కొనసాగిస్తూనే వున్నాయి.

పై పరిస్థితులకు మూలాలు భారత అర్ధవలస- అర్ధభూస్వామ్య వ్యవస్థలోనే వున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి అమలవుతున్న భూస్వామ్య, సామ్రాజ్యవాద అనుకూల విధానాల్లోనే వున్నాయి. అవి నేడు నయా ఉదారవాద విధానాలుగా, ఫాసిస్టు రాజ్యంగా, హిందూమతోన్మాదంగా కొనసాగుతున్నాయి.

200 ఏళ్ల వలస పాలనకి వ్యతిరేకంగా ప్రజలు అనేక దశల్లో పోరాడితే బ్రిటీషు వాళ్లతో కుమ్మక్కు అయిన భారత దళారీ వర్గాలు అధికార మార్పిడి చేసుకుని అదే స్వతంత్రం అంటున్నారు. ప్రజల స్వేచ్ఛా స్వతంత్రాలను, స్వావలంబనను, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి సామ్రాజ్యవాద విధేయతను, భూస్వామ్య కుల, మత తత్వాలను కూడగట్టుకుని ఈ అధికార మార్పిడి జరిగింది. నిజంగా దేశం గురించి, ప్రజల స్వేచ్ఛా స్వతంత్రాల గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే వారంతా దేశద్రోహులు, టెర్రరిస్టులు అవుతున్నారు. అటువంటి వారిని నిర్బధించడం, కాల్చి చంపడం దేశభక్తిగా మారింది.

నేడు రాజ్యాన్ని నయా ఉదారవాద విధానాలు నడిపిస్తున్నాయి. అందుకే రాజ్యం సంపూర్ణంగా గుత్త పెట్టుబడి కోసం, భూస్వాముల ప్రయోజనాల కోసం, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి ప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తోంది. రాజ్యం చిన్న, మధ్య తరహా ఉత్పత్తిదారులకు, రైతులకు మద్దతును ఉపసంహరించుకున్నది. వ్యవసాయ రంగంలోకి అగ్రి బిజినెస్ కంపెనీలు చొరబడడానికి అనుమతించి రైతాంగాన్ని ఆత్మహత్యలకి పురికొల్పుతోంది. లేని ఉద్యోగాల కోసం యువత పట్టణాలకి వలస పోయేలా చేస్తోంది. నిరుద్యోగ సైన్యాన్ని యిబ్బడి ముబ్బడిగా పెంచి శ్రమశక్తి విలువను తగ్గేవిధంగా చేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తోంది.

జీడిపి, ఉత్పాదకత పెరిగినట్లు కనబడినా ఉపాధి పెరుగుదల రేటు సగానికి పడిపోయింది. ఉద్యోగులను తగ్గించి మిగిలిన ఉద్యోగాలను తక్కువ వేతనాలిచ్చి కాంట్రాక్టు కార్మికులతో నింపి, అవుట్ సోర్సింగ్ విధానాలు అనుసరిస్తూ పెట్టుబడిదారులకు మరిన్ని లాభాలను చేకూర్చుతోంది. సంపన్నుల ఆస్తులు మేటలు వేయడం, పేదరికం పెరగడం రెండూ నయా ఉదారవాద విధానాల సృష్టే.

2014, 2019 ఎన్నికల్లో బడా వ్యాపార సంస్థలు (కార్పొరేట్లు) హిందుత్వ పార్టీ అధికారంలోకి రావడానికి ఆర్థికంగా సహాయ పడడమే కాకుండా తమ నియంత్రణలోని మీడియాతో పూర్తి మద్దతునిచ్చాయి. ప్రతిఫలంగా అధికార బీజేపీ ప్రభుత్వం వారి సంపదలు పెరగడానికి, వారిని కాపాడడానికి సహకరిస్తోంది. వీరి

కుమ్మక్కును, ప్రజా వ్యతిరేక విధానాలను, మత విద్వేషాలను వ్యతిరేకిస్తున్న వారిని రాజ్యం ఫాసిస్టు విధానాలతో అణచివేస్తున్నది.

అక్రమ అరెస్టులు, సుదీర్ఘ కాల నిర్బంధం, బెయిల్‌కోసం, విచారణ కోసం సుదీర్ఘ కాలం నిరీక్షించడం, అక్రమంగా నివాస స్థలాల నుండి బలవంతంగా తొలగించడం ఈ నాలుగింటినీ భారత ప్రధాన న్యాయమూర్తి తప్పు పట్టారు. ఇవి పూర్తి స్థాయి ఫాసిస్టు రాజ్యం లక్షణాలు. ప్రొఫెసర్ సాయిబాబాకి జీవిత ఖైదు శిక్ష, భీమా కోరెగాం అక్రమ కేసులో అరెస్టులు, జైల్లో సరైన వైద్యం అందకుండా చేసి స్టాన్ స్వామి, నర్మద, పాండు నరోటీల నిర్బంధ హత్యలు, సామాజిక కార్యకర్తలయిన హిమాంసు కుమార్, తీస్తా సీతల్‌వాడ్‌ల పై తప్పుడు కేసులు, ఝార్ఖండ్‌లో రూపేష్ (విలేఖరి) అరెస్టు యివి అన్నీ ఫాసిస్టు దాడిలో భాగమే, అప్రజాస్వామికమే.

కార్పొరేట్లతో అధికార పార్టీకి సన్నిహిత సంబంధాలు వుండడం, ఒక నిస్సహాయ మైనారిటీ మతం పై ద్వేషాన్ని రెచ్చగొడుతూ వుండడం, అణచివేతకు, నిర్బంధానికి ప్రభుత్వ వ్యవస్థలనే కాక అసాంఘిక శక్తులను కూడా ఉపయోగించడం అనే ఈ మూడు విషయాలు కూడా ఫాసిజం అనుసరించే విధానాల్లో భాగమే. ఇది 1930ల నాటి ఫాసిజం కన్నా, ఎమర్జెన్సీ విధించిన ఇందిరా నియంతృత్వం కన్నా ప్రమాదకరమైనది. ఇది నయా ఉదారవాద విధానాల ఫలితంగా వచ్చింది. ఇది కొన్నిసార్లు రాజ్యాంగం ముసుగులో మరికొన్ని సందర్భాలలో నగ్నంగా బహిర్గతమై, భయపెడుతున్నది. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన చర్చలు జరిపే వాతావరణం లేకపోవటం, వాక్సభాస్వాతంత్రాలు నియంత్రణకి గురికావటం, ముఖ్యమైన విధానాల పట్ల కూడా శాసన వ్యవస్థల్లో చర్చ లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు చేసి అమలు చేయటం, ప్రత్యామ్నాయ భావాల పట్ల అసహనాలు పెరగడం లాంటి ప్రమాదకర ధోరణులు రాజ్యమేలుతున్నాయి.

1.లౌకిక ప్రజాస్వామ్యం, 2.ఆర్థిక సార్వభౌమత్వం, 3.సామాజిక న్యాయం, 4.ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు) అనే నాలుగు రాజ్యాంగ మౌలిక విలువల పైన బీజేపీ ప్రభుత్వం ప్రమాదకర దాడి చేస్తున్నది. 2019 ఆగస్టు 5న కశ్మీర్ ప్రత్యేక అధికారాల చట్టం 370, 35(ఎ) చట్టాలను రద్దు చేసి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు(జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్)గా విభజించింది. ఇప్పుడు 25 లక్షల స్థానికేతరులకు ఓటు హక్కు కల్పించే పేరుతో కశ్మీరీ ప్రజలను మైనారిటీలను చేసే కుట్ర చేస్తున్నది.

బీజేపీ నిరంకుశ పోకడలు కేవలం రాజకీయ రంగంలోనే కాక సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా ప్రజల్ని బాధలకు గురి చేస్తున్నాయి. గోవధ, గోమాంసం తినడంలను నిషేధించడం, ప్రజలను అదుపు చేసే చర్యలు (మోరల్ పోలీసింగ్), విద్యా సంస్థలను, సాంస్కృతిక కార్యక్రమాలను అదుపు చేయడం లాంటివన్నీ హిందుత్వ నిరంకుశ రాజ్య లక్షణాలే. ఒక పక్కన బాబ్రీ మసీదును కూల్చి సుప్రీం కోర్టు అండతో రామ మందిర నిర్మాణాన్ని చేస్తూన్న హిందూమతోన్మాదులు ఇప్పుడు గ్నానవాపి మసీదులో శివలింగం వుందంటూ కొత్త వివాదాన్ని తెర కెక్కిస్తున్నారు. నిత్యం ముస్లిం మత భావనల పై దాడి చేస్తూ అభద్రతాభావానికి గురిచేస్తున్నారు.

బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా నోట్ల రద్దు, జీఎస్‌టీ లాంటి చట్టాలు ప్రవేశపెట్టడంతో దేశంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఫెడరల్ సంబంధాలకు విఘాతం కలిగింది. కొత్త భూసేకరణ చట్టం, మూడు కొత్త సాగు చట్టాలు ప్రాధమికంగా ప్రజావ్యతిరేకమైనవి, లోపభూయిష్టమైనవి. ప్రజలు దీర్ఘ కాలం పోరాడడంతో ఆ చట్టాలను ప్రభుత్వం వుపసంహరించుకున్నది. జాతీయ జనాభా పట్టిక (ఎన్ఆర్‌సి), పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ), ఇటీవల ప్రకటించిన అగ్నిపథ్ పథకం దేశ ప్రజలలో చీలికలకు, సంఘర్షణలకు దారి తీసాయి. యువతలో, నిరుద్యోగులల్లో నిరాశ నిస్పృహలను నింపి ఆగ్రహావేశాలు రగిలించాయి.

ప్రజల ఖాతాల్లోకి 15 లక్షల రూపాయలు జమ చేయడం, 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనడం, దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్(5 లక్షల కోట్లు) డాలర్లకు అభివృద్ధి చేస్తామనడం, బహిరంగ మల విసర్జన జరగని ప్రదేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దుతామనడం, ప్రతి ఇంటికి విద్యుత్ పథకం లాంటి ఎన్నో ఎన్నికల సందర్భంగా యిచ్చిన హామీలను నెరవేర్చలేదు. ఇప్పుడు మరికొన్ని కొత్త హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజల్ని మాయ చేస్తూనే ఎన్నికల ప్రజాస్వామ్యం నాటకాన్ని రక్తి కట్టిస్తున్నారు.

మోదీ, షా అనుసరించిన కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా ఆర్థికాభివృద్ధిని మించి అసమానతలు పెరిగి అధిక భాగం ప్రజానీకం కనీసావసరాలు తీరడం లేదు. భారత దేశంలో 23 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. 71 శాతం జనాభా అంటే 90 కోట్ల ప్రజలకు పోషకాహారం అందడం లేదు. పేదరికం, నిరుద్యోగాలకు తోడు కరోనా మహమ్మారి విజృంభణ కాలంలో లాక్‌డౌన్ తెచ్చిన కష్టాలు, ఉద్యోగాలు కోల్పోవడంతో లక్షలాది కార్మికుల జీవితాలు దుర్భరం అయినటు వంటి పరిస్థితులు నేటికీ చక్కబడలేదు. ఉక్రెయిన్ యుద్ధంతో పెరిగిన చమురు, నిత్యావసరాల ధరలు, ద్రవ్యోల్బణంతో కార్మికుల నిజవేతనాలు పడిపోవడం, మధ్య తరగతి ప్రజలు కూడా రోజువారీ అవసరాల కోసం వెతుక్కోవడం, పేద ప్రజలకు ఉపాధి కరువై ఆకలి, ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. విద్యా, వైద్యం, ఆహార భద్రత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుంటూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుండటంతో 75 సం॥ గడిచినా పేదల జీవితాల్లో మెరుగుదల లేదు సరికదా రోజు రోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి.

1947 నాటికి డాలర్ విలువ 4.76 రూపాయలుగా వుండేది. 2014లో ఎన్‌డిఏ అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ విలువ 63 రూ॥లు వుంది. అది నేడు 80 రూ॥లను దాటి పోయింది. డాలర్ విలువ పెరగడం అంటే నిత్యావసరాల ధరలు

చుక్కలనంటడమే.

ప్రభుత్వ రంగ సంస్థల్ని లాభదాయకంగా నడుస్తున్న స్టీల్‌ప్లాంట్, నవరత్నాలు, ఎల్ఐసి లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను ప్రైవేట్‌పరం చేయటం, మార్కెట్ శక్తులకు అపరిమితమైన స్వేచ్ఛని యివ్వటం ప్రజా వ్యతిరేకమైన చర్యలే. రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్‌పరం చేయటం దేశ రక్షణకు, సార్వభౌమాధికారానికి భంగకరం.

1950-51 నాటికి దేశం నికర అప్పు 2,565 కోట్ల రూ॥లు. 2021 మార్చ్ నాటికి అనేక లక్షల కోట్లకి చేరింది. గత ఏడు సం॥లలో 73,44,754 కోట్ల రూ॥లు మోదీ ప్రభుత్వం కొత్తగా అప్పులు తెచ్చింది. దేశ జీడీపీలో విదేశీ రుణం 21.1 శాతంగా వుంది.

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాల ఫలితంగా వ్యవసాయ పారిశ్రామిక రంగాలు తీవ్ర సంక్షోభంలో వున్నాయి. వ్యవసాయ రంగంలో ప్రస్తుతం అవసరం లేని యాంత్రీకరణ వలన పని దినాలు 140 రోజుల నుండి 60 రోజులకి తగ్గిపోయాయి. ఉపాధి లేక ప్రజలు వలసపోతున్నారు. ఈ ఏడాది మార్చ్ నాటికి దేశ జనాభా 140.40 కోట్లకి చేరింది. ఆంధ్రరాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ కూలీలు 60 శాతం వున్నారు. పరిశ్రమల్లో యంత్ర వినియోగం కార్మికుల శ్రమను తగ్గించేదిగా కాకుండా కార్మికుల తొలగింపుకు దారితీసింది. ఫలితంగా పట్టణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. గ్రామీణ పేదరికంతో పాటు పట్టణ పేదరికం కూడా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో దేశీయ మార్కెట్ కుంచించుకుపోతోంది. భారత దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.

## అమ్మకానికి దేశభక్తి-కాషాయ మార్కెట్‌లో ఘర్ ఘర్ తిరంగా కారు చౌక

(అ)మృత్ కాల్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా మోదీ జుంలా జిమ్మిక్కులు కుప్పలు తెప్పలుగా బయటపడుతున్నాయి. తమ గత చరిత్రకు సంఘ్ పరివార్ మసిబూసి మారేడుకాయ చేయడానికే మోదీ అండ్ కంపెనీ అట్టహాసంగా ఆగమేఘాల మీద 75 సంవత్సరాల స్వతంత్ర్య దిన వేడుకలను జరుపతలపెట్టిందనీ దేశంలోని అసలైన స్వాతంత్ర్య యోధులు సహేతుకమైన విమర్శను ఎక్కుపెట్టారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న చరిత్ర లేని కాషాయ దండు తమ హీన చరిత్రను మరుగున పరుచుకోవడంతో పాటు భారత రాజ్యాంగానికి, జాతీయ పతాకానికి వ్యతిరేకంగా వారు సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్న తమ కుట్రలు బయట పడకుండా కొనసాగించడంతో పాటు ప్రజలను పక్కదారులు పట్టించే కసరత్తు తప్ప ఇది మూడు రంగుల జెండాపై అభిమానంతో కాదన్నది విజ్ఞులకు తెలువనిది కాదు. ఈ కసరత్తు వెనుక జాతీయ జెండా నియమావళిలో అనుమతించబడని మార్పులు సైతం చోటుచేసుకున్నవి. ఘర్ ఘర్ తిరంగా కోసం అనేక దుశ్చర్యలు, దౌర్జన్యాలు పేదల జీవితాలతో చెలగాటమాడినవని అనేక ఉదాహరణలు వెల్లడి చేస్తున్నవి.

భారత తంతి తపాలా శాఖవారిపై కోటి జెండాల పంపిణి ఆదేశం పిడుగుపాటైంది. భారత రైల్వే శాఖలోని ఉద్యోగుల వేతనాలపై జెండా కోసం రూ.38 కోత విధించారు. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలపై జెండా భారాన్ని మోపారు. బీజేపీ పాలిత రాష్ట్రం హర్యానాలో చౌక ధరల దుకాణం నుండి రూ.20 చెల్లించి జెండా కొనని వారికి సరుకులు దొరుకవనీ పత్వా జారీ చేశారు. ఉత్తరాఖండ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మహేంద్ర భట్ జెండా లేని వారి ఇంటి ఫోటో తీసి తనకు పంపాలనీ హుకూం జారీ చేశాడు. ముఖ్యంగా ఇది ఈ దేశ ముస్లింలను శంఖిస్తూ వారిని లక్ష్యంగా చేసుకొని చేసిన ప్రకటన తప్ప వేరు కాదు. నిజానికి ఈ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీ, మతం, కులం, భాషా మున్నగు దురభిమానాలకు అతీతంగా విశాల ప్రజారాశులు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. వాస్తవంగా పాల్గొనని వారంటే కాషాయ భక్తులే! అందుకే వారికి జెండా కారు చౌక సరుకైంది. అమ్మకానికి దేశభక్తి మంచి వనరైంది. అధికారం కోసం దేశభక్తిని చాటుకుంటున్న కుహనా దేశభక్తుల అసలు మూఖాలను ఈ వేడుకలు మరోసారి నగ్నపరిచాయి.

దేశానికి లాంఛనప్రాయ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్నాయనీ కేంద్ర ప్రభుత్వం జరుపతలపెట్టిన (అ)మృత మహోత్సవాలు గతంలో ఎన్నడూ లేనంత బహిష్కరణకు గురి కావడం దేశంలో పెంపొందుతున్న ప్రజా చైతన్యానికే కాదు, హిందుత్వ శక్తుల దాష్టీకానికి పరకాష్టగానే భావించాలి. భారత స్వాతంత్ర్య వుద్యమంలో ఏమాత్రం భాగం కాని హిందుత్వ శక్తులు ఈనాడు అధికార దాహంతో దాని ఫలాలను అనుభవించాలనే కౌటిల్యంతో అట్టహాసంగా పూనుకోవడాన్ని దేశంలోని అనేక వామపక్ష, దేశభక్త సంస్థలు, ప్రగతిశీల, ప్రజాస్వామిక, లౌకిక శక్తులు, సంస్థలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి. ఆ దుష్ట శక్తులు జాతీయ జెండాను బహిరంగంగానే దౌర్జన్యంగా అమ్మకానికి పెట్టడం మొదలు ఆదివాసుల ఇళ్లను తగుల పెట్టడం, కారావాస శిక్ష అనుభవిస్తున్న వారిని హత్య చేయడం వరకు కొనసాగిస్తున్న ఫాసిస్టు చర్యలను ఖండిస్తూ హిందుత్వ శక్తుల వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ఐక్యం కావలసిన అవసరాన్ని తక్షణ కర్తవ్యంగా భావించడం దేశంలో పెంపొందుతున్న విప్లవకర పరిస్థితులకు తిరుగులేని సంకేతం.

1857- ప్రథమ భారత స్వతంత్ర పోరాటం మొదలై నేటికి 165 సం॥లు పూర్తయ్యింది. సుదీర్ఘకాలంలో అనేక మార్పుల పర్యవసానంగా సామ్రాజ్యవాదానికి జాతి మొత్తానికి మధ్య వుండాల్సిన విభజన రేఖ స్థానభ్రంశం చెందింది. ఒక పక్కన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, దానితో లంకె వేసుకుని దేశీయ గుత్త పెట్టుబడి, భూస్వామ్యం వుండగా, మరో పక్క పీడిత ప్రజలంతా వున్నారు. రోజు రోజుకీ అసమానతలు పెరిగి వర్గ విభజన-వర్గ పోరాటాలు పెరుగుతున్నాయి. నేడు పోరాటానికి లక్ష్యాలు స్పష్టం. నేడు స్వతంత్ర పోరాటం అంటే కార్మిక వర్గ నాయకత్వంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడమే. ❍

# బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం, హత్యలు చేసిన దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని ఖండిద్దాం!

'రేరెస్ట్ ఆఫ్ ద రేర్ క్రైమ్స్' (అరుదైన వాటిలో కల్లా అరుదైన నేరం) అనదగ్గ నేరాలకు నిష్కృతి లేదు. బిల్కిస్ బానో కేసును ఆ కోణంలో చూడకపోవడం మానవత్వం నిర్వచనానికి సవాల్. జైళ్లలో మగ్గుతున్న నేరస్తులలో వ్యక్తిగతంగానో, పార్టీ పరంగానో నచ్చిన వారిని ఎంపిక చేసుకుని వదిలేయడం అధికరణ 161 ఉద్దేశం కానే కాదు. అందుకే రాజ్యాంగం కంటే రాజ్యాంగ నీతి గొప్పదని అంబేద్కర్ అన్నాడు. గుజరాత్ ప్రభుత్వం లక్షలాది మంది ఖైదీలలో బిల్కిస్ కేసులోని నేరస్థులనే ఎంపిక చేసుకుని వారికే క్షమాభిక్ష ఎందుకు యిచ్చింది?

బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం చేసి, ఆమె కుటుంబానికి చెందిన 7గురిని ఘోరంగా హత్య చేసి జీవిత ఖైదు శిక్ష పడిన 11 మంది నిందితులను వారి సత్ప్రవర్తన, వయసు చూసి "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" సందర్భంగా గుజరాత్ బీజేపీ ప్రభుత్వం వారిని క్షమించి విడుదల చేసింది. ఈ విధంగా గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేయడం బిల్కిస్ బానో మీద జరిగిన సామూహిక అత్యాచారం కన్నా హేయమైనది. ఈ నరహంతకుల్ని విడుదల చేయడాన్ని 'క్రాంతి' నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. బీజేపీ ప్రభుత్వం చేసిన హేయమైన చర్యని దేశ వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాస్వామిక సంస్థలు, లౌకికతత్వంతో, మానవత్వంతో ఆలోచించే వారు అందరూ ఖండిస్తూ ఆందోళన చేపట్టాల్సిందిగా 'క్రాంతి' పిలుపునిస్తోంది.

ఈ కేసు పూర్వాపరాల కోసం 20 ఏళ్లు వెనక్కి వెళితే నేటి భారత ప్రధానే నాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న కాలమది. గోద్రా ఘటన తర్వాత గుజరాత్ రాష్ట్రంలో చెలరేగిన మత కలహాల్లో, నరసంహారంలో ముస్లిం సముదాయంలోని వేలాది మంది ముస్లిలు చంటి పిల్లలు, గర్భస్థ శిశువులతో సహా క్రూరాతి క్రూరంగా హత్యగావించబడ్డారు. వేలాది మంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ముస్లింల ఆస్తులను లూటీ చేసి, ఇళ్ల నుండి తరిమివేస్తే వేలాది మంది ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని పారిపోయారు. ఈ నరసంహారంలో పీడితులైన వేలాది మంది పీడితుల్లో బిల్కిస్ బానో కూడా వుంది. 2002 మార్చి 3వ తేదీన దహోడ్ జిల్లాలోని లింఖెడా తాలూకాలో నరహంతకుల దాడి నుండి తప్పుకోడానికి బిల్కిస్ బానో తన కుటుంబంతో సహా గ్రామస్తులతో కలిసి ఒక ట్రక్కులో ఊరొదిలి పోతుండగా జరిగింది దారుణం. మూడు జీపుల్లో ట్రక్కును వెంటాడి, వేటాడి చెరపట్టిన ఉన్మాదులు అత్యంత ఆటవికంగా దాడి చేశారు. బిల్కిస్ బానో మూడేళ్ల పాపను బండ కేసి కొట్టగా ఆ పసి బిడ్డ నెత్తురు ముద్దయి అసువులు బాసింది. 5 నెలల గర్భిణి అయిన బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం. తర్వాత ఆమె కుటుంబంలోని మరో యిద్దరు మహిళలపై కూడా సామూహిక అత్యాచారం చేసి, ఆ ట్రక్కులో వున్న 14 మందిని నరికి చంపారు. వారిలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన వారే 7గురు వున్నారు. అందరితో పాటే బిల్కిస్ బానో కూడా చనిపోయిందని భావించి వెళ్లిపోయారు.

అయితే ఆమె అనూహ్యంగా బతికింది. నేరస్తులంతా తమ గ్రామస్థులే కావడంతో గుర్తు పట్టింది. ఆ పైన న్యాయం కోసం పోరాడింది. పోలీసులు, పోస్టుమార్టమ్ చేసిన డాక్టర్లు, ఫోరెన్సిక్ నిపుణులతో సహా ప్రాసిక్యూషన్ కూడా నిందితులకే వంత పాడగా విచారించిన కోర్టు కేసుని మూసివేసింది. దీని వెనుక వున్న ప్రభుత్వ పాత్రని అర్థం చేసుకున్న బిల్కిస్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు మొరపెట్టుకుంది. సుప్రీం కోర్టునూ ఆశ్రయించింది. ఫలితంగా 2004లో కేసు తిరిగి సిబిఐకి రిఫర్ చేశారు. ఆ తరువాత అనేక మలుపులు తిరిగి, గుజరాత్ ప్రభుత్వం నుండి ఎదురవుతున్న ప్రతికూలతల మూలంగా కేసు ముంబాయి హైకోర్టుకు బదలాయించారు. చివరికి 2008లో ప్రత్యేక న్యాయస్థానం నేర నిర్ధారణ చేసి 11 మంది నిందితులకు యావజ్జీవకారాగార శిక్ష విధించింది. సుప్రీంకోర్టు శిక్ష ఖరారు చేస్తూ, 50 లక్షలు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నష్ట పరిహారంగా యివ్వమంటే, బిల్కిస్ బానో దాన్ని తిరస్కరించింది.

2014 నాటి విధానం అమల్లో వున్నా గానీ (ఈ విధానం ప్రకారం నిందితులను విడుదల చేసే అవకాశం లేదు కాబట్టి) శిక్ష పడే సమయానికి అమల్లో వున్న 1992 నాటి విధానం ప్రకారం శిక్షా కాలాన్ని తగ్గించాలనే వాదనతో నిందితులు 14 ఏళ్లు జైలులో గడిపాం కనుక తమని విడుదల చేయమని సుప్రీం కోర్టుని అడిగితే, దాన్ని పరిశీలించమని సుప్రీం కోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది. కోర్టు సూచన మేరకు గుజరాత్ ప్రభుత్వం దీనిపై కలెక్టర్ సారధ్యంలో 10 మందితో కమిటీ వేసింది. ఈ కమిటీలో బీజేపీతో నేరుగా సంబంధం వున్న వాళ్లే నలుగురు వున్నారు. అందులో ఇద్దరు బీజేపీ శాసన సభ్యులు-సి.కె.రావుల్జీ, సుమన్ చౌహాన్. గోద్రా జిల్లా కలెక్టర్, గోద్రా మాజీ మున్సిపల్ కౌన్సిలర్, యింకా బీజేపీ మహిళా విభాగం కార్యకర్త స్నేహా బెన్ భాటియా వున్నారు. వీరిలో ఒక్కరు కూడా నిందుతుల విడుదలని వ్యతిరేకించేవారు లేరు. ఈ కమిటీ బిల్కిస్ బానో అభిప్రాయాన్ని కనీసం అడిగింది కూడా లేదు.

ఈ కమిటీ సిఫారస్ మేరకు 14 ఏళ్లు శిక్షా కాలం పూర్తి అయినందు వలన, దోషుల వయసును, నేర స్వభావాన్ని, జైలులో వారి సద్వర్తనను దృష్టిలో వుంచుకుని వారిని విడుదల చేశామని గుజరాత్ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి (హోంశాఖ) రాజ్‌కుమార్ ఏ మాత్రం తడబడకుండా, నిస్సిగ్గుగా వివరణ యిచ్చాడు. 75 ఏళ్ల 'అమృత మహోత్సవాల' సందర్భంగా ఈ

ఏడాది జూన్‌లో కేంద్ర ప్రభుత్వం వివిధ కేసుల్లో దోషుల విడుదలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక విధానం ప్రకారం విడుదల చేయకూడని దోషుల జాబితాలో రేప్ కేసు నిందితులు కూడా వున్నారు. అయినా కానీ గుజరాత్ ప్రభుత్వం దాన్ని తోసిరాజని వారిని విడుదల చేసింది. ఈ విధంగా హిందుత్వ శక్తులు, ప్రభుత్వ యంత్రాంగం,న్యాయ వ్యవస్థ కలిసి గూఢుపుఠానీ చేసి దోషుల్ని విడుదల చేశాయి. హిందుత్వ శక్తు పరిరక్షణ కోసం బీజేపీ న్యాయ ప్రక్రియని కూడా దుర్వినియోగం చేయడానికి ఏ మాత్రం వెనుకాడదని అడుగడుగునా రుజువు అవుతూనే వుంది. ప్రభుత్వాలకు వున్న విచక్షణాధికారాలను విచక్షణారహితంగానే గాక వివక్షతో వినియోగిస్తే ఇలా ఎన్ని ఘోరాలైనా జరుగుతాయి.

బీజేపీ నాయకుల అత్యాచారాల చరిత్ర అందరికీ తెలిసిందే. ఖతువాలో 8 ఏళ్ల బాలిక పై సామూహిక అత్యాచారం చేసిన నిందితులకి బీజేపీ ఎమ్ఎల్ఏలు, నాయకులు నిర్లజ్జగా మద్దతు యిచ్చారు. ఉనావ్‌లో మైనర్ బాలిక పై బీజేపీ శాసన సభ్యుడే అత్యాచారం చేసి దాన్ని బయటపెట్టిన ఆ కుటుంబాన్ని ఎన్నో విధాలుగా హింసించి సాక్ష్యం లేకుండా చంపించిన చరిత్ర అందరికీ తెలిసిందే. అసలు గుజరాత్ మారణహోమంలో నరేంద్రమోదీకి, అమిత్ షాకి, హిందుత్వ ఫాసిస్టు బీజేపీ, ఆర్ఎస్ఎస్ అగ్ర నాయకులందరికీ ముఖ్య పాత్ర వుంది. కానీ, కోర్టు వీరందరికీ క్లీన్ చిట్టీ యిచ్చి వదిలి వేసింది. ఫాసిస్టు హిందుత్వ శక్తుల చేతుల్లో రాజ్యాధికారం వుంది కాబట్టి, వారు ఆడింది ఆట, పాడింది పాట అవుతోంది. ఇలాంటి బీజేపీ నేతలు, విశ్వ హిందూ పరిషత్తు నేతలు, కార్యకర్తలు జైలు నుండి విడుదలైన 11 మంది నిందితులకు సాదరంగా ఆహ్వానం పలికి, హారతులు యిచ్చి, మిఠాయిలు పంచారంటే యిందులో ఆశ్చర్యపడాల్సింది ఏముంది? ఈ అమానుషమైన చర్య మైనారిటీల పట్ల వారి వైఖరిని, నైజాన్ని, క్రూరత్వాన్ని, కుటిలత్వాన్ని చాటుతోంది.

ఆగస్టు 15 నాడు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో 'మహిళల్ని అవమానించే అన్ని విషయాల నించి వారిని ముక్తిగావించే సంకల్పాన్ని కలిగి వుండి, వారిని గౌరవించాలి' అని అన్నాడు. అదే రోజున ఈ రేపిస్టులు, హంతకులు జైలు నుండి విడుదలై వచ్చారు. ఇదేనా మోదీ ప్రభుత్వం మహిళలకి యిచ్చే గౌరవం. హిందుత్వ ఫాసిస్టుల రెండు నాల్కల ధోరణికి, కపటత్వానికి యిది ఒక ఉదాహరణ మాత్రమే.

మోదీ ప్రభుత్వం రేపిస్టులను, హంతకులను జైలు నుండి విడుదల చేస్తూ ప్రజల పక్షాన పోరాడిన వారిని అరెస్టులు చేసి జైలుకి పంపిస్తోంది. గుజరాత్ మారణకాండలో పీడితులైన బాధితుల పక్షాన పోరాడుతూ, వారికి అండగా నిలిచిన తీస్తా సీతల్‌వాడ్‌ని అరెస్టు చేయించింది. ఛత్తీస్‌ఘడ్‌లో గొంపాడు గ్రామంలో జరిగిన నరసంహారాన్ని వ్యతిరేకిస్తూ న్యాయ పోరాటం చేస్తున్న హిమాంశు కుమార్‌కి కూడా 5 లక్షల జరిమానా విధించి, జైలు శిక్ష విధించింది. బీజేపీ పాలనలో ప్రజా కంటకులు స్వేచ్ఛగా బజార్లలో తిరుగుతుంటే, ప్రజల పక్షాన పోరాడేవారు జైలు పాలై సంవత్సరాల తరబడి జైళ్లలో మగ్గిపోతున్నారు.

బిల్కిస్ బానో ఈ పరిణామాలతో మరింత వేదనకి గురవుతున్నది. వారికి లభిస్తున్న ఘన సత్కారాలు, తన చుట్టూ వుండేవారే వారికి మిఠాయిలు పెట్టి, పాద నమస్కారాలు చేయటం చూసి ఆమె, ఆమె కుటుంబ సభ్యులు భయంతో బతుకుతున్నారు. 20 ఏళ్ల గాయం మళ్లీ తిరగబెట్టిందనీ, కుటుంబంతో రహస్య జీవితమే గుడుపుతున్నామనీ, తనకి, తన కుటుంబ సభ్యులకి ప్రాణ రక్షణకి భరోసా కల్పించాలని బిల్కిస్ బానో ప్రభుత్వాన్ని కోరుకుంటోంది. బిల్కిస్ బానోకి, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలి.

గుజరాత్ మారణకాండలో ఏం జరిగిందనేది, ఎవరు దోషులనేది ప్రపంచమంతా తెలిసినప్పటికీ దోషులు నిరాటంకంగా దేశ పాలకులై, ప్రధాన మంత్రిగా, మంత్రులుగా దేశంలోని పాలనా విధానాలను శాసిస్తున్నారు. ఒకవైపు మైనారిటీల పై క్రూరమైన, నీచమైన దాడులకు పాల్పడుతూ వేదికల పై నీతులు వల్లించడం ఈ నీతిబాహ్యులకే చెల్లింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని విర్రవీగే ఈ హిందూత్వ మదాంధులకు పీడిత ప్రజలందరూ ఐక్యమై తమ పోరాట శక్తితో బుద్ధి చెప్పి, మట్టి కరిపించాలి. అప్పుడే దేశంలోని వేలాది మంది బిల్కిస్ బానోలకి న్యాయం జరుగుతుంది. ❍

## '20 ఏళ్ల నాటి గాయం మళ్లీ సలుపుతోంది' బిల్కిస్ బానో పత్రికా ప్రకటన పూర్తి పాఠం

"రెండు రోజుల క్రితం 2022 ఆగస్టు 15న, ఎవరైతే నా జీవితాన్ని, నా కుటుంబాన్ని బీభత్సమైన దాడిలో నాశనం చేసి, నా మూడేళ్ల కూతుర్ని నానించి దూరం చేశారో ఆ 11 మంది నిందితుల్ని స్వేచ్ఛగా వదిలేశారని విన్నాక 20 ఏళ్ల నాటి గాయం మళ్లీ సలుపుతోంది. నేను మాటలు రాక, మాన్పడిపోయాను.ఈ రోజు నేను చెప్పే మాట యిదే– ఏ మహిళకి అయినా న్యాయం ఇలా ఎలా ముగుస్తుంది? మన భూమి మీద వున్న ఉన్నత న్యాయస్థానాలను నేను నమ్మాను. ఈ వ్యవస్థను నమ్మాను. నేను నెమ్మదిగా గాయాన్ని భరిస్తూ బతకడం నేర్చుకుంటున్నాను. ఈ నిందితుల విడుదల నాకు ప్రశాంతత లేకుండా చేసి, న్యాయం పట్ల వున్న విశ్వాసాన్ని సడలించి వేసింది. నా బాధ, న్యాయం కోసం నా ఆవేదన నా గురించి మాత్రమే కాదు యింకా న్యాయం కోసం కోర్టులలో పోరాడుతున్న ప్రతి ఒక్క మహిళ కోసం.

ఇంత పెద్ద, అన్యాయమైన నిర్ణయాన్ని తీసుకోవడానికన్నా ముందు నా భద్రత గురించి గానీ, క్షేమాన్ని గురించి గానీ ఎవరూ విచారించ లేదు. దయచేసి ఈ రకమైన హాని నాకు తలపెట్ట వద్దని గుజరాత్ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేసుకుంటున్నాను. భయం లేకుండా, ప్రశాంతంగా జీవించే హక్కుని నాకు తిరిగి యివ్వండి. దయచేసి నేను, నా కుటుంబం భద్రంగా వుండే విధంగా హామీ యివ్వండి". ❍

# భారత రాష్ట్రపతిగా తొలి ఆదివాసీ మహిళ ఎన్నిక ద్రౌపది ముర్ము ఏ వర్గానికి ప్రతినిధి?

భారత దేశానికి 'స్వాతంత్రం' వచ్చి 75 సం॥ పూర్తయ్యాయి. మొదటిసారిగా ఒక ఆదివాసీ మహిళ భారత దేశ ప్రథమ పౌరురాలుగా ఎన్నిక చేయబడింది. ఆమె ఒక మహిళ మరియు ఆదివాసీ ప్రజ. అంత మాత్రమేనా ఆదివాసీ ప్రజా సమూహంతో, భారత సమాజంలో ఆమెకు ఏమైనా విశిష్టత వున్నదా? అనేవి ముందుకొస్తున్న ప్రశ్నలు. ఇప్పుడు ఆదివాసీ ప్రజా సమూహం నుండే రాష్ట్రపతిని, అందునా మహిళను భారత దళారీ దోపిడీ వర్గాలు ఎందుకు ఎంపిక చేసుకున్నాయి?

కుల, మత, వర్గ పాలనకు సాధికారిత సాధించడంలో భాగంగా, ప్రజల్ని ఏమార్చడానికి చేసిన ఎంపిక తప్ప ఇది మరొకటి కాదు. తమ వర్గ ప్రయోజనాలకు ఏమాత్రం ఆటంకం కాని వ్యక్తిని అడ్డుపెట్టుకుని పీడిత వర్గాల దృష్టి మళ్లించి మాయ చేయడం దోపిడీ వర్గాలు మొదటి నుండి అనుసరిస్తున్నదే. నిన్నటి వరకు రాష్ట్రపతిగా 4 సం॥లు బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు అన్ని విధాల సహకరించిన రామనాథ్ కోవిందు దళిత రాష్ట్రపతి. అదే విధంగా సహకరించే ఆదివాసీ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము భవిష్యత్తులో పని చేయవచ్చు. అంతకన్నా భిన్నంగా జరగడానికి ఈ దోపిడీ వ్యవస్థలో సాధ్యం కాదు. దళితులు, ఆదివాసులు, మహిళల జీవితాల్లో ఏమైనా మార్పులు వస్తాయని ఆశించడం అత్యాశనే.

ద్రౌపది ముర్ము ఝార్ఖండ్ గవర్నర్‌గా వున్నప్పుడు న్యాయమూర్తుల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక న్యాయం యింకా సామాన్యుల చేతిలోకి రాలేదు. ముఖ్యంగా ఆదివాసులకు తగిన న్యాయం జరగలేదని అన్నారు. రాజ్యాంగంలో ఆదివాసీల ప్రయోజనాల పరిరక్షణకు వున్న ప్రత్యేక నిబంధనలను రాష్ట్రపతిగా ఆమె అమలు చేయగలుగుతుందా? రాజ్యాంగంలో కల్పించిన హక్కులన్నీ ప్రజలు పోరాడి సాధించుకున్నవే. 75 సం॥ల ఆచరణలో రాజ్యాంగంలోని నిబంధనలు అమలు జరిగిన తీరు భిన్నంగా, ప్రజా వ్యతిరేకంగా వుంటున్నది. అవి అన్నీ ఉల్లంఘనలకు గురవుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.టి జనాభా 10.45 కోట్లు అంటే 8.6 శాతం. 4 రాష్ట్రాల్లో తప్ప (హర్యానా, పంజాబ్, ఢిల్లీ, పుదుచ్చేరీ) మిగిలిన అన్ని రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను ఆదివాసీ ప్రజలు విస్తరించి వున్నారు. అత్యధిక నిరక్షరాస్యత కలిగి, దారిద్ర్య రేఖకు దిగువన, పోషకాహార లోపంతో అనేక అంటురోగాలు, మలేరియా జ్వరాలతో బతుకుతున్నారు.

గతంలో రాష్ట్రపతి నియమించిన యు.ఎన్.దేబర్, బి.డి.శర్మలతో కూడిన కమీషన్ ఆదివాసుల కోసం ప్రత్యేకించిన ప్రణాళికలు, పథకాలు సమీక్షించి ఆశించిన అభివృద్ధి జరగలేదని అన్నారు. 1. ఆదివాసీ తెగల అవసరాలు, అభివృద్ధి, వారి ఆకాంక్షలు, ఆందోళనలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 2. ఆదివాసీ ప్రజలను పెట్టుబడిదారీ వ్యవస్థకు బలి చేస్తున్నారు.

ఆదివాసుల సాంప్రదాయ భూములు ఆదివాసేతర పెత్తందారులు, భూస్వాములు ఆక్రమించుకుంటున్నారు. ఆదివాసీ తెగలలో భూమి లేని పేదలు పెరిగిపోతున్నారు. అటవీ హక్కుల చట్టం చాలా రాష్ట్రాలలో అమలు జరగలేదు. పైగా అటవీ భూములను కార్పొరేటు, ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సవరణ చట్టాలు తెచ్చింది. ఆదివాసీ తెగల అభివృద్ధిని దారి మళ్లించింది.

2019 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు 20 రాష్ట్రాలలో 42 లక్షల మంది పోడు పట్టా దరఖాస్తుదారులను భూమి నుండి తొలగించమని ఆదేశించింది. ఇది అటవీ హక్కుల చట్టం-2006 స్ఫూర్తికి వ్యతిరేకం. 2020 మార్చిలో జివో నెంబరు 3ను రద్దు చేసి స్థానిక ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కును రద్దు చేసింది. దోపిడీ వర్గాల పాలనలో భారత ప్రభుత్వం, న్యాయస్థానాలు ఆదివాసీ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి.

2022 అడవుల రక్షణ నియమ నిబంధనలు-చట్టంలో మార్పుల బిల్లు.

1. వాతావరణ శాఖ నిబంధన 6(బి) (2) ప్రకారం అటవీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించ వచ్చును. కలెక్టర్ అనుమతితో ఆ భూముల్లో చెట్లు నరికి భవనాలు నిర్మించవచ్చు. గనులు తవ్వవచ్చును.

2. ఇది 6(1ఎ), 6(1బి) లు జీవ వైవిధ్యం పై ఐక్య రాజ్య సమితి సదస్సులో రూపొందించిన ఆర్టికల్ (5) కు పూర్తి వ్యతిరేకం. దీనిపై భారత దేశం సంతకం చేసింది.

2003లో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం "అటవీ భూములను యితర పనులకు మళ్ళించడానికి గ్రామసభల ఆమోదం తప్పనిసరి". ప్రస్తుత సవరణలు ఆ తీర్పుకు ఉల్లంఘన.

1. షెడ్యూల్డ్ ప్రాంతాలలోని పంచాయితీ విస్తరణ చట్టం-పెసా

2. అటవీ హక్కుల చట్టం 3. భూసేకరణ చట్టం

గనులు, ఖనిజ వనరుల చట్టానికి కేంద్రం ప్రతిపాదించిన సవరణలు పై మూడు చట్టాలను ఉల్లంఘించడమే. అంతేకాదు జాతీయ ప్రయోజనాలను విస్మరించి ప్రైవేట్ మైనింగ్ యజమానుల ప్రయోజనాలకు అనుకూలంగా రూపొందించడమే యిది. కార్పొరేట్లు అడవులు ఆక్రమిచుకోవడానికే ఈ సవరణలు తీసుకు వచ్చారు.

భారత దేశంలో మొదట ప్రతిభాపాటిల్ తర్వాత ఇప్పుడు ద్రౌపది ముర్ము భారత దేశ ప్రథమ పౌరులుగా (భారత రాష్ట్రపతిగా) ఎన్నిక కాబడిన మహిళలు. 'స్వతంత్ర' భారతావనిలో మహిళల పరిస్థితి మరింత ఘోరంగా వున్నది. నయా ఉదారవాద విధానాలను మరింత దూకుడుగా అమలు చేస్తున్న భారత దళారీ దోపిడీ వర్గాలు దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను పెంచి పోషిస్తున్నారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ విధానాలు, వారి మనువాద సిద్ధాంతాలు, హిందుత్వ ఫాసిజం మహిళల పట్ల వివక్షను పెంచిపోషిస్తున్నాయి.

వ్యవసాయ, పారిశ్రామిక, సర్వీస్ రంగాలలోని మహిళల పరిస్థితి రోజు రోజుకు దిగజారుతున్నదే కానీ, మెరుగుపడుతున్నది లేదు. మహిళల పై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. కుల, మత విద్వేషాలు, వివక్షతల రూపంలో మహిళల పై భయంకరమైన హింస పెరిగిపోతోంది. న్యాయస్థానాలలో తీర్పులు పితృస్వామికంగా వుంటున్నాయి.

దేశ వ్యాప్తంగా ఈ మధ్యకాలంలో దళితుల పై నమోదైన నేరాలు ఒక 1,39,000 వున్నాయి.. ఒక్క 2018లోనే 42,793 వున్నాయి. 2020లో 50,000కు చేరాయి. ప్రధానంగా ఉత్తర ప్రదేశ్ ఆ తర్వాత బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. 2019,2020 సంIIలలో భారత దేశంలో 6,856 మంది దళిత మహిళల పై అత్యాచారాలు జరిగినట్లు కేసులు నమోదయ్యాయి. నమోదు కానివి యింకా అనేకం వుంటాయి.

బీజేపీ తన హిందుత్వ భావజాలాన్ని దళితులు, ఓబీసీలలో బలంగా నాటుతున్నది. ఆదివాసీ సమూహంలో కూడా వనవాసి కల్యాణ్ పేరిట దశాబ్దాలుగా కృషి చేస్తున్నది. తూర్పు, మధ్య భారతంలో ఝార్ఖండ్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లోని బొగ్గు, ఇనుము యితర ఖనిజాల వంటి ముడిసరుకులను కొల్లగొట్టడానికి అక్కడ ఆదివాసులను స్వస్థలాల నుండి నిర్వాసితులను చేస్తున్నారు. కాంగ్రెసు కేవలం అణచివేతతో మొదలుపెడితే, మోదీ, షాల ప్రభుత్వం సామ, దాన, భేద, దండోపాయాలను అనుసరిస్తోంది. ద్రౌపది ముర్మును అధ్యక్షురాలిగా చేయటంలోని మోదీ, షాల ఎత్తుగడలు, లక్ష్యాలు అందరికీ తేటతెల్లమే. అబ్దుల్‌కలాం, రాంనాథ్ కోవింద్‌లను దేశాధ్యక్షుల్ని చేయడం మైనారిటీల పట్ల, దళితుల పట్ల బీజేపీకి వున్న ప్రేమ కాదని అది ఒక కుట్రపూరిత ఎత్తుగడ అని గత కాలపు ఆచరణ రుజువు చేసింది. ఇప్పుడు ఆదివాసీలను, దేశ ప్రజలను మోసగించడానికే ద్రౌపది ముర్మును ఎంపిక చేశారు.

అటవీ హక్కుల చట్టానికి సవరణల పేరుతో ఆదివాసీల నుండి భూములు లాక్కోవడం, ఆదివాసీ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించకపోవటం, ఆదివాసీల పై రోజురోజుకీ పెరుగుతున్న దాడులకు, దోపిడికీ కారణమైన పాలక వర్గం ఆదివాసీల పై ప్రేమతో ఆమెని గౌరవించారని అనుకోలేం. అలాగే, ద్రౌపది ముర్ము సంఘపరివార్ భావజాలాన్ని ఒంటపట్టించుకున్న ఆదివాసీ మహిళ. ఒక మంత్రిగా, గవర్నర్‌గా ఆమె పనిచేసిన కాలంలో ఒరిస్సాలోని కళింగ నగర్ కాల్పుల్లో 13 మంది ఆదివాసులు మరణించినపుడు ఆమె స్పందించ లేదు. ఝార్ఖండ్‌లో పథల్‌గఢీ ఉద్యమ సందర్భంగా ఆదివాసీల పై అరెస్టులు, కాల్పులు జరిగాయి. వారిపై అణచివేత గురించి ఆమె నోరు విప్పలేదు.

ఇలా ఒక ఆదివాసీ సమాజానికి చెందిన ప్రతినిధిగా ఏనాడు స్పందించలేదని చెప్పడానికి అనేక ఉదాహరణలు వున్నాయి. అలాగే, కార్పొరేట్లకు అనుగుణంగా ఆమె అధికారం దుర్వినియోగం చేసిన ఉదాహరణలు వున్నాయి. కనీసం ఆదివాసులకు స్వయం పాలనాధికారం యిచ్చే పెసా చట్టం అమలు విషయంలో కూడా ఎన్నో విజ్ఞప్తులు చేసినప్పటికీ గవర్నర్‌గా తన అధికారాలు వుపయోగించలేదు. ఇటువంటి ద్రౌపది ముర్ము ఆదివాసీల స్వేచ్ఛా, స్వతంత్ర, సాంప్రదాయాన్ని నిలబెట్టుకుంటుందని విశ్వసించలేము. హిందుత్వవాదులు తమ పై తిరుగుబాటు చేస్తున్న వారిని అతిక్రూరంగా అణిచివుంచడం, కాకుంటే కొద్దిమందిని చీల్చి తమలో కలుపుకుని ద్వితీయశ్రేణి భాగస్వామ్యం యివ్వడం మన దేశ చరిత్రలో శతాబ్దాలుగా జరుగుతున్నదే. ద్రౌపది ముర్ము ఎన్నిక కూడా అందులో భాగమే.

13 ఆగస్టు 2022 వేకువ వేళ ఒరిశా రాష్ట్రంలోని నవరంగ్‌పుర్ జిల్లా కోవన్ బాట, లఖ్మిపఖానా, సారిబాట గ్రామాల కువ్వీ మూలవాసీ ప్రజల జీవితాలలో చీకటి అలముకుంది. ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో మన దేశంలో దశాబ్దాల క్రితం అనేక ఆదివాసీ గ్రామాలలో వెలసిన వన్ సంరక్షణ్ సమితీలు (వీ.ఎస్.ఎస్) ఆదివాసీ జీవితాలలో పాలకవర్గాల దోపిడీ, అణచివేతలకు జవాబుదారీతనం ఎరుగని అణచివేత సాధనాలయ్యాయి. ఆ మూడు గ్రామాలలోని 147 కుటుంబాల మూలవాసులు తమ సాగుభూములకు నూతన అటవీ చట్టం (2006) ప్రకారం పట్టాలు కావాలనీ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దాని ఫలితం వారి గూడాలను వీఎస్ఎస్ తగులపెట్టడం! వారి మక్కజొన్న పంటను భస్మీపటలం చేయడం!!

ఒకవైపు దేశ సుప్రీం కోర్టు మూడేళ్ల క్రితం మూలవాసులకు పట్టాలు ఇవ్వాల్సిన అవసరం లేదనీ ఆదేశాలు జారీ చేయడం, మరోవైపు అనధికారికంగా మూలవాసీ ప్రజలపై ఇలాంటి దారుణాలకు అధికారులు ఒడిగట్టడం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మూలవాసీ ప్రజా వ్యతిరేక, కార్పొరేటు వర్గాల అనుకూల వైఖరికి తిరుగులేని ఉదాహరణ.

75 ఏళ్ల చారిత్రక నేపథ్యంలో ఆదివాసులు, మహిళలే కాక, దళితులు, మత మైనారిటీలు, వెనుకబడిన వర్గాల వారు అనేక సమస్యల సుడిగుండంలో పడి నలిగి పోతున్నారు. పీడిత వర్గాల పై దోపిడీ, అణచివేతలను కొనసాగించడానికి, ఈ వ్యవస్థను కాపాడేందుకు, ప్రజల దృష్టిని మళ్లించే పీడక వర్గాల ఎత్తుగడలో భాగమే ద్రౌపతి ముర్ము ఎన్నిక. తమకు అనుకూలమైన భావజాలం వున్న ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశారు. ద్రౌపది ముర్ము ఎన్నిక వలన ఆదివాసులకు, పీడిత ప్రజలకు మేలు జరగదు.

**పీడిత ప్రజలు పోరాడి సాధించుకునేదే నిజమైన రాజ్యాధికారం.**

# మూడేళ్ల జగన్ పాలనలో ఆర్థిక, రాజకీయ సంక్షోభం

2019 ఎన్నికల్లో గెలిచి మే 30న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రాన్ని, రాష్ట్రంలోని సంపదని తన సొంతాస్తి అన్నట్లుగా చూస్తున్నాడు. రాజశేఖరరెడ్డి చనిపోయిన తరువాత ఆ సానుభూతితో అధికారంలోకి రావాలని ఎంతో ప్రయత్నించినా గానీ సాధ్యం కాలేదు. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను తన సొంతం చేసుకోగా, లెక్కకు మించిన ఆస్తులు కేసులతో కటకటాల వెనక్కి వెళ్లాడు. తరువాత రాజకీయ లావాదేవీలతో బెయిల్ మీద బయటికి వచ్చాడు. రాజశేఖర రెడ్డి పేరు చెప్పుకుని 'ఓదార్పు యాత్ర' పేరుతో ప్రజల సానుభూతి పొందడానికి ఆంధ్ర రాష్ట్రంలో పాదయాత్ర చేశాడు. ప్రజలని తన వైపు తిప్పుకోవడానికి 'నవరత్నాలు' అంటూ రైతు భరోసా, ఫీ రియింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, మద్యనిషేధం, అమ్మఒడి, ఆసరా-చేయూత, పేదలందరికీ ఇళ్లు, పెన్షన్ల పెంపు వంటి 9 సంక్షేమ పథకాల హామీలను పెద్ద ఎత్తున ప్రచారం చేశాడు. వెనుకబడిన కులాలను చీల్చడం కోసం ఎన్నో పథకాలను ప్రకటించాడు. ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రచారంతో హోరెత్తించాడు. అవినీతికి మారు పేరుగా నిలిచిన చంద్రబాబు నిరంకుశ పాలన పట్ల ప్రజలకి వున్న వ్యతిరేకత కారణంగా వై.ఎస్.జగన్‌మోహన రెడ్డి గెలిచాడు.

ముఖ్యమంత్రి అయ్యాక వెనక బడిన కులాల వారికి ఉప ముఖ్యమంత్రి పదవులను, మంత్రి పదవులను యిచ్చి మంత్రులు, ఎమ్ఎల్ఏలు ముఖ్యమంత్రి మాట జవదాటకుండా చూసుకున్నాడు. సంక్షేమ పథకాలు పేరుతో కొద్దిమందికి డబ్బులు పంచుతూ, ప్రజలలో తన పలుకుబడి పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు.

జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత గత చంద్రబాబు ప్రభుత్వం చేసిన నిర్ణయాలను తిరగదోడుతూ, అవినీతి వెలికి తీయడానికి సమీక్షలు అని, కమిషన్లు అని ఆ పనులను మధ్య లోనే ఆపేశాడు. విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడానికి చంద్రబాబు అమరావతి చుట్టు పక్కల గ్రామాల రైతుల నుండి సుమారు 33 వేల ఎకరాల భూమిని లాక్కున్నాడు. తన అనుచర వర్గానికి ఉపయోగపడేలా రియల్ ఎస్టేట్ వ్యాపారం నడిపాడు. రాజధానిని చాలా గొప్పగా నిర్మిస్తానని చెబుతూ భారీగా అంచనాలు వేసి, ఆ నిధుల్ని కాంట్రాక్టర్లకి దోచి పెట్టి, కమిషన్లు తీసుకున్నాడు. తాత్కాలిక భవనాలను నిర్మించారు. కానీ, అసలు నిర్మాణాలు సగంలోనే ఆగిపోయాయి.

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక తన అనుచర వర్గానికి కాకుండా చంద్రబాబు అనుచర వర్గానికి ఈ లాభాలు పోతాయనే దాంతో ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి 3 రాజధానులు అనే పాట అందుకున్నాడు. కర్నూలు, అమరావతి, విశాఖ అంటూ కర్నూలు, విశాఖల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపాడు. అమరావతి రైతులు ఎన్ని విధాలుగా పోరాడినా గానీ, వారిపై క్రూరమైన అణచివేత సాగించాడు. ఆఖరికి హైకోర్టు 3 రాజధానులు కాదు, అమరావతి ఒక్కటే రాజధానిగా వుండాలని, అక్కడ సత్వరం పనులు పూర్తి చేయాలని తీర్పు చెప్పింది. అయినా, గానీ జగన్ ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఖాతరు చేయడంలేదు. ఈ వ్యవహారం పరోక్షంగా చంద్రబాబుకి రాజకీయంగా లాభం చేకూర్చింది. ఈ విధంగా ప్రజల్ని చీలికల పాలు చేశారు. రైతాంగాన్ని అన్ని విధాలుగా మరిన్ని కష్టాల్లోకి నెట్టారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా వుండగా పోలవరం ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాడు. కమిషన్ల మీద వున్న శ్రద్ధ పనులపై లేక పనులు సగంలోనే ఆగిపోయాయి. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రివర్స్ టెండరింగ్ ప్రక్రియ పేరుతో పోలవరం ప్రాజెక్టుని కొత్త కాంట్రాక్టర్లకి అప్పగించాడు. నవయుగ సంస్థ స్థానంలో మేఘా సంస్థకు పోలవరం మేజర్ పనులన్నింటినీ అప్పచెప్పాడు. గతంలో చంద్రబాబు అనుకూలురైన కాంట్రాక్టర్లు కోట్లు దండుకుంటే, ఇప్పుడు జగన్ అనుకూలురైన కాంట్రాక్టర్లు కోట్లు దండుకుంటారు. రాజకీయ పార్టీల, ఆశ్రిత కాంట్రాక్టర్ల కుమ్ములాటల్లో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ పాచికల్లో పడి పోలవరం నలుగుతూనే వుంది. వీరికి ఆ ప్రాజెక్టు కామధేనువుగా మారింది. వీరంతా జేబులు నింపుకుంటే, ఈ ప్రాజెక్టు వలన నిర్వాసితులైన ముంపు గ్రామాల ప్రజలు కష్టాల పాలై దిక్కులేని వారయ్యారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాక పోవటంతో ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆదివాసులు, పేద ప్రజలు ముంపుకి గురయ్యారు. వందలాది గ్రామాలు మునిగిపోయి, వేలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి.

అధికారంలోకి రాక ముందు ప్రత్యేక హోదా సాధిస్తానని ఊదరగొట్టిన జగన్ అధికారం చేతికి వచ్చాక ఆ మాటే ఎత్తడం మానేశాడు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అని, నిధులని అడిగితే తన పై వున్న అవినీతి, అక్రమార్జన కేసులు ఎక్కడ తిరగదోడుతారో అనే భయంతో కేంద్ర ప్రభుత్వంతో ఎంతో అణుకువగా వుంటున్నాడు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు గాలికి వదిలేసి, కేంద్రంతో లాలూచీ పడుతూ తన పనులు మాత్రం చక్కబెట్టుకుంటున్నాడు.

బాక్సైట్ తవ్వకాల కాంట్రాక్టులను గత టిడిపి ప్రభుత్వం నాయకులకు, వారి సన్నిహితులకు ఇచ్చింది. కనుక వాటిని జగన్

ప్రభుత్వం రద్దు చేసింది. బాక్సైట్ గనుల తవ్వకాలను ఉపసంహరిస్తున్నామన్న చేతితోనే ఆ బాక్సైట్ గనుల తవ్వకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులను అక్రమ కేసులలో యిరికించి అరెస్టులు చేస్తోంది. ఎన్‌కౌంటర్ల పేరుతో జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న ఆదివాసుల్ని, విప్లవకారులని కాల్చి చంపుతోంది. సరెండర్లని ప్రోత్సహిస్తూ, తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేస్తోంది. అన్ని విషయల్లో చంద్రబాబు విధానాలని విమర్శిస్తున్న జగన్ ప్రభుత్వం ప్రజల మీద నిర్బంధాన్ని అమలు చేయడంలో మాత్రం గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తున్నది. బాక్సైట్ తవ్వకాలను పునరుద్ధరించి తమ పార్టీ వారికి యివ్వడానికి పథకాలు వేస్తున్నాడు.

2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ఫ్యాక్షన్ రాజకీయాల్లో భాగంగా ప్రతిపక్షంలోని కొందరు స్థానిక నాయకుల్ని చంపించాడు. ప్రత్యర్థుల్ని కేసుల్లో యిరికించాడు. అధికార పార్టీ నాయకుల్లో బరితెగింపు పెరిగి గూండాలలాగే వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీలో కూడా గూండాల భాషలోనే ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నారు. రాష్ట్రంలో అంతటా అనాగరిక, అరాచక పరిస్థితులు ఏర్పడ్డాయి.

జగన్ ప్రజలకి హామీ యిచ్చిన నవరత్నాలలో మద్యనిషేధం ఒకటి. ఇప్పుడు మద్యనిషేధం అనే మాట మార్చి మద్యం అమ్మకాల ద్వారానే ప్రభుత్వ రాబడి పెంచాలంటున్నాడు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అంతటా పెద్ద సంఖ్యలో మద్యం దుకాణాలు పెంచింది. ప్రజలకు నాసిరకం మద్యం సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నది. ఈ సంవత్సరంలో ప్రభుత్వానికి బార్ లైసెన్స్‌ల వేలంలో 597 కోట్ల రూ॥లు, అమ్మకాల్లో వేల కోట్ల రూ॥ వచ్చాయి. ప్రభుత్వ ఖజానాకి రాబడి ఏమో గానీ లక్షలాది కుటుంబాలలో సంక్షోభాన్ని, సామాజిక అరాచకాన్ని యిది పెంచుతోంది. రాష్ట్రంలో ఏరులై పారే మద్యం తాగి, వారు చేసే అరాచకాలకు హద్దు లేకుండా పోయింది.

ఈ మూడేళ్లలో గతంలో కంటే కూడా మహిళల మీద అత్యాచారాలు, హత్యలు, మహిళల ఆత్మహత్యలు విపరీతంగా పెరిగాయి. గుంటూరు జిల్లా మేడికొండూరుకు చెందిన 13 సం॥ల దళిత బాలిక పై 80 మంది అత్యాచారం చేశారు. బాపట్ల జిల్లా రేపల్లె రైల్వే స్టేషన్‌లో దళిత వివాహిత మహిళ భర్తతో పాటు రైలు కోసం ఎదురు చూస్తుంటే గంజాయి మత్తులో వున్న ముగ్గురు దుండగులు భర్తని కొట్టి డబ్బు గుంజుకుని, ఆ మహిళ పై బహిరంగంగా ప్లాట్ ఫాం పై అత్యాచారం చేస్తే ఎవరూ అడ్డుకోలేదు. రైల్వే పోలీసులు గదిలో నిద్రిస్తూ లేపినా కూడా రాలేదు. ఇలాంటి ఘటనలు రోజూ ఎన్నో జరుగుతున్నాయి. అన్ని చోట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి పెరిగిపోతోంది. ఇంటా, బయట ఎక్కడా మహిళలకి రక్షణ లేకుండా పోయింది.

'నవరత్నాలు' పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేయటమే తమ ప్రభుత్వ ముఖ్య కర్తవ్యంగా ప్రచారం చేసిన జగన్ ప్రభుత్వం 'అమ్మఒడి' పేరుతో 2021-22 సం॥లో నిధులను యివ్వలేదు. 'అమ్మఒడి' పథకాన్ని అమలు చేయడానికి కూడా ఎన్నో ఆంక్షలు పెట్టి కుటుంబంలో ఒకరికే ఈ పథకం అని ప్రకటించటంతో ఆడపిల్లలు ఎక్కువగా నష్టపోయే స్థితి వుంది. అంతేకాకుండా, 'అమ్మఒడి' పథకాన్ని ప్రైవేట్ స్కూళ్లకు కూడా వర్తింపచేయడం ద్వారా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోంది. ఇంకా హేతుబద్ధీకరణ పేరుతో సుమారు 8,000 ప్రభుత్వ పాఠశాలలను జగన్ ప్రభుత్వం మూసేసింది. పేద బడుగు వర్గాల పిల్లల్ని చదువుకు దూరం చేస్తోంది. బడ్జెట్‌లో వైద్య రంగానికి కేటాయించే నిధులలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకానికే భారీగా నిధులు కేటాయిస్తున్నారు. ఇది కార్పొరేటు ఆసుపత్రులకి లబ్ధి చేకూర్చడమే అవుతుంది. ఆ విధంగా పేదలకు వైద్యం కూడా అందని పండే అయ్యింది.

జగన్ పాలనలో అభివృద్ధి పనులకి చోటు లేదు. వైసిపి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో సాగునీటి రంగం లేదు. రైతులకి ఎటువంటి ఆసరా లేదు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించి, విద్యుత్ పై కోతలు విధించి, విద్యుత్ రేట్లు పెంచి రైతులను యిక్కట్ల పాలు చేస్తున్నారు. దేశంలో అమలవుతున్న ఆర్థిక మాంద్యం ప్రభావం ఆటో మొబైల్ రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తే, భవన నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ రంగాల్లో పని చేస్తున్న కోట్లాది మంది ప్రజలు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అద్దంకి ప్రాంతంలోని ఇటుకల పరిశ్రమ నష్టాల్లో కూరుకుపోయింది. పిడుగురాళ్లలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 360 సున్నపు బట్టీలు వుంటే, ఆర్థిక మాంద్యం వలన వాటిలో 200లకి పైగా సున్నం బట్టీలు మూసేశారు. పల్నాడులో సిమెంటు ఫ్యాక్టరీలు, ఇసుక క్వారీలలో కలిపి లక్ష మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరికి ప్రత్యేక సౌకర్యాలు కానీ, ఇఎస్ఐ హాస్పటల్ సౌకర్యం గానీ లేకపోవటం అనేది కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

కార్పొరేట్లకు 1,45,000 కోట్ల రూ॥ల రాయితీలు ప్రకటించిన పాలకులు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు మాత్రం తీసుకోవటం లేదు. చిన్న వ్యాపార సంస్థలకు, రైతాంగానికి నామమాత్రపు రాయితీలు ప్రకటిస్తున్నారు. రైతుల, చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఒక వైపు జరుగుతుంటే మరోవైపు ఎలాంటి ప్రభుత్వ సహాయం లేక చిన్న వ్యాపార సంస్థల యజమానులు నేడు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంక్షేమ పథకాలలోని రైతు భరోసా, ఆసరా-చేయూత వంటివి ఎండమావిలో నీటి చందంగా వున్నాయి.

ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే వుంది. కేంద్ర ప్రభుత్వం నియమించిన అశుతోష్ మిశ్రా కమిషన్ సిఫారసుల ఆధారంగా ఉద్యోగులకు జీతభత్యాలను చెల్లించడం లేదని ఆరోపిస్తూ ఉద్యోగులు వాటి అమలు కోసం ఉద్యమించారు. ఉద్యోగ సంఘాలు రాష్ట్రవ్యాప్త ఐక్య ఆందోళనలో భాగంగా సమ్మెకు పిలుపునిచ్చి లక్షల సంఖ్యలో కదిలి విజయవంతం

# ప్రజల్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్న ఎనిమిదేళ్ళ కేసీఆర్ నిరంకుశ పాలన

తెలంగాణను సీమాంధ్ర పాలకుల దోపిడీ, దౌర్జన్యాల నుండి విముక్తి చేస్తానని ఎంతో ప్రగల్భాలు పలుకుతూ కేసీఆర్ ఎన్నో హామీలు యిచ్చాడు. ప్రజలకి అరచేతిలో స్వర్గం చూపించాడు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో వేలాదిగా ప్రజలు, ముఖ్యంగా యువత తమ నిండు ప్రాణాలను అర్పించారు. మలి దశ ఉద్యమంలోనే 1200 మంది తమ ప్రాణాలను ఆత్మత్యాగం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు ఒకే తాటి పై నిలబడి ఐక్యంగా, అవిశ్రాంతంగా పోరాడారు. వాటిని పక్కన పెట్టి తనొక్కడే పోరాడి తెలంగాణను తెచ్చినట్లు కేసీఆర్ పెద్దెత్తున ప్రచారం చేసుకుంటున్నాడు. మొదటి నుండి తెలంగాణ పోరాటాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన కాంగ్రెస్ పార్టీ మేమే తెలంగాణని యిచ్చామని అంటే, మొదటి నుండి తెలంగాణ కోసం పోరాడింది మేమే అని బీజేపీ ప్రచారం చేసుకుంటున్నాయి. వీరెవరికీ ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల ఆవగింజంత బాధ్యత కూడా లేదు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెడతానని గొప్పలు చెప్పిన కేసీఆర్ తెలంగాణని నడిరోడ్డులో వేలం వేస్తున్నాడు. తెలంగాణ సాధించాక అమరుల గుర్తుగా స్థూపాన్ని నిర్మిస్తామని, అమరుల కుటుంబాలని ఆదుకుంటామని హామీ యిచ్చిన కేసీఆర్ యింత వరకూ ఆ హామీని నిలబెట్టుకోలేదు. తెలంగాణలో అధికారం కైవసం చేసుకుని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తూ అమరుల కుటుంబాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష అంటే అది ఒక విధమైన స్వయం పాలన ఆకాంక్షే. తెలంగాణలోని ప్రాకృతిక, మానవ వనరులు, సామాజిక తరగతులు, వృత్తులు, సాంప్రదాయ జీవనాధార వ్యవస్థలు వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని పంటల నుండి పరిశ్రమల దాకా ప్రజలు కేంద్రంగా ప్రణాళికా రచన జరగాలి. కానీ, దీనికి పూర్తి విరుద్ధంగా ప్రజల ప్రయోజనాలను తుంగలో తొక్కి రాష్ట్రంలోని వనరులన్నింటినీ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబ పాలనలో తన కుటుంబానికి, తన అనుయాయులకు అనుకూలంగా లక్షల కోట్ల రూ॥లు ఆర్జించే దిశగానే కేసీఆర్ పాలన కొనసాగుతున్నది.

ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించాక నీళ్లు, నిధులు, నియామకాలు లాంటి ప్రధాన విషయాలు పక్కన బెట్టిన కేసీఆర్ నిబద్ధతతో పని చేశాయి. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి న్యాయంగా యివ్వాల్సిన వేతనాలు యివ్వకుండా కోత పెట్టడానికే ప్రభుత్వం రకరకాలుగా పన్నాగాలు పన్నుతోంది.

నిత్యావసర సరుకుల ధరలు చుక్కల్ని అంటుతున్నాయి. అరాచకం అంతటా ప్రబలుతోంది. రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకు కూడా కానరాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పరాకాష్టకు చేరింది. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం పేరుతో తమ వద్దకు వచ్చిన మంత్రులు, శాసన సభ్యులను ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎక్కడికక్కడ నిలదీశారు. "అభివృద్ధి పనులు ఎక్కడా?" అని ప్రశ్నించారు. గతంలో 98 రూ॥లు వున్న వంటనూనె 200 రూ॥లు అయ్యింది. చెత్త పన్ను కింద బలవంతంగా 60 రూ॥లు వసూలు చేస్తున్నారు. ఇదేనా అభివృద్ధి అని నిరసించారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను హోరెత్తించి, ఆ పేరుతో తమ పార్టీ శ్రేణులకు డబ్బులు పంచినందు వలన ప్రజలు తమ వైపే వుంటారనుకున్న మంత్రులకి చుక్కెదురైంది. జగన్ ప్రభుత్వ పాలనలోని అవకతవకలు, అవినీతి, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం, నిరంకుశ ధోరణులు కారణంగా పేదరికం పెరిగి కష్టాల పాలైన ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత తీవ్రమవుతోంది. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా వుంటున్న పులివెందుల నియోజకవర్గంలో కూడా ప్రభుత్వం పై ప్రజాగ్రహం బహిరంగంగా వెల్లడైంది. జగన్ ప్రభుత్వం ఈ 3 ఏళ్లుగా ఆర్థిక అరాచకానికి పాల్పడడంతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది. ప్రభుత్వం తనకు వచ్చే ఆదాయం పై వాస్తవిక అంచనాలను రూపొందించుకోవడంలోనూ, రెవెన్యూ వ్యయం నియంత్రణలోనూ పూర్తిగా విఫలమైందనీ, అందుకే రెవిన్యూ లోటు విపరీతంగా పెరిగిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. 2022లో నైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి వున్నట్లు కనబడటం లేదు. అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ అయిన చంద్రబాబుని మించి జగన్ యిప్పుడు గతంలో ఎన్నడూ లేనంతగా అవినీతిని కేంద్రీకృతం చేసి "తన పాలనలో అవినీతికి చోటు లేదు" అని చెప్పడాన్ని ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు.

టిఆర్ఎస్, వైసిపి, టిడిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీ ఏదైనా, పాలకులు ఎవరైనా గానీ అందరూ సామ్రాజ్యవాద అనుకూల దోపిడీ పాలకవర్గాలే. ఏ పార్టీ అధికారంలో వున్నా కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు ఊడిగం చేసేవే. దేశాన్ని, వారికి తాకట్టు పెట్టి కమిషన్లు పొందుతూ తమ స్వలాభం, అనుచరుల యొక్క ప్రయోజనాలు చూసుకునేవే తప్ప, ప్రజల సమస్యల్ని పట్టించుకుని, పరిష్కరించేవి కావు. ఎన్నికలప్పుడు మాయ మాటలు చెప్పే నాయకుల కల్లబొల్లి మాటలకు మోసపోకుండా, వారు చెప్పే సంక్షేమ పథకాల వలలో చిక్కుకోకుండా ప్రజలు తమ సమస్యలపై తామే ఉద్యమించాలి. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా వెరవకుండా పోరాట పథంలో ముందుండాలి. ○

చేసేవారిని, ఉద్యమకారుల్ని క్రమ క్రమంగా దూరం చేస్తూ, ఉద్యమంతో సంబంధం లేని వారిని, ఉద్యమ వ్యతిరేకుల్ని అందలం ఎక్కించాడు.

తెలంగాణలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని, బీడు భూముల్ని బంగారం పండించే మాగాణంగా మార్చి రైతుని రాజుని చేస్తామని రైతులకి మాయ మాటలు చెప్పాడు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పనులు రీ డిజైనింగ్, సామర్థ్యం పెంపు వంటి కారణాలతో, ఎత్తిపోతల పథకాలతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని తమ అనుయాయులైన కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులకి ఎత్తిపోశాడు. కమిషన్ల కోసం భారీ ప్రాజెక్టులు కట్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి భవిష్యత్తులో ఉపయోగపడే విలువైన భూముల్ని అమ్మేశాడు. వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడం లేదు. గౌరవెల్లి భూ నిర్వాసితులు 6 నెలలుగా చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని ఆందోళన చేస్తుంటే, ప్రభుత్వం సమీప గ్రామ రైతులతో వ్యతిరేక దీక్షలు చేయిస్తూ, ప్రజల్ని చీల్చి వారి మధ్య చిచ్చుపెడుతోంది. జూన్ 12న రైతులు సర్వే పనులను అడ్డుకున్నారనే కోపంతో ప్రభుత్వం అర్ధరాత్రి గూడాటి పల్లి గ్రామం మీద దాడి చేసి అరెస్టులు చేసింది. కరెంట్ తీసేసి ఇళ్లలో చొరబడి లాఠీఛార్జి చేయడంతో ఒక రైతు తల పగిలి ఆస్పత్రి పాలయ్యాడు. గతంలో తెలంగాణ ప్రభుత్వం ఖమ్మంలో అన్నదాతలకు బేడీలు వేసింది. ఇప్పుడు గూడాటి పల్లిలో తలలు పగులగొట్టింది. బంగారు తెలంగాణలో ఆ బంగారం (నిధులు) కాంట్రాక్టర్లకి, పెట్టుబడిదారులకి పోతే, రైతులు మంచి పంటలు పండే భూములు కోల్పోయి, నష్ట పరిహారం కోసం దెబ్బలు తింటూ, జైలు పాలయ్యే దుస్థితి వచ్చింది.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పలుచోట్ల రైతులను అగచాట్లకు గురి చేస్తోంది. నాగర్ కర్నూల్ జిల్లా పాలమూరు- రంగారెడ్డి పథకంలో ప్యాకేజీ 2లో, కుడికిళ్ల శివారులోని ప్యాకేజీ 3లో ఉద్దండాపూర్ నిర్వాసితులకు, మంచిర్యాల జిల్లా దుబ్బగూడెం ప్రాజెక్టు నిర్వాసితులకు, మాగనూరు మండలంలోని నెరెడిగాం, ఉజ్జెలి, గారపల్లి నిర్వాసితులకు, నారాయణ పేట జిల్లా సంగంబండా నిర్వాసితులకు, ఖమ్మం జిల్లాలోని పాలేరు లింక్ కెనాల్ నిర్వాసితులకు, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్వాసితులకు, నిర్మల్ జిల్లాలోని సదర్‌మట్ బ్యారేజీ నిర్వాసితులకు యిప్పటి వరకు సరైన నష్ట పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించలేదు.

రాష్ట్రం ఏర్పడ్డాక యిప్పటిదాక దాదాపు 8,656 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విత్తనాలు, పురుగు మందులకు సబ్సిడీ లేదు. రుణమాఫీ లేదు. రైతు బంధు వందల ఎకరాలు కలిగిన భూస్వాములకే తప్ప కౌలు సాగుదారులకు లేదు. పంటలకు కనీస మద్దతు ధర లేదు. మార్కెటింగ్ లేదు. రైతుని రాజుని చేయడం అంటే ఇదేనేమో! మరోపక్క చేనేత కార్మికుల వలసలు, ఆత్మహత్యలు ఆగడమే లేదు.

కేంద్ర ప్రభుత్వం చేసిన కార్మిక చట్టాల రద్దు చట్టాన్ని పార్లమెంట్‌లో టిఆర్ఎస్ ఎంపీలు సమర్థించారు. ఆర్టీసీని బలహీనపరిచేందుకు దారితీసే ట్రాన్స్‌పోర్ట్ సవరణ చట్టాన్ని కూడా సమర్థించారు. రాష్ట్రంలో ఆర్టీసీ సమ్మెను అణచి వేసి వేలాది కార్మికులకి అభద్రతా భావాన్ని కలిగించాడు. ఆర్టీసీ ఛార్జీలు పెంచి డబ్బులు దండుకున్నారు. ప్రైవేటు వారికి ఆస్తులు కట్టబెట్టారు.

ప్రభుత్వ యంత్రాంగంలో, కార్పొరేషన్లలో కలిపి కనీసం 3 లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు వున్నారు. వారికి వేతనాలు కూడా సరిగ్గా చెల్లించడం లేదు. 10-15 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించింది లేదు. ప్రైవేటు యజమానులు, కాంట్రాక్టర్ల సేవలో వున్న ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని అమలు చేయలేదు. 8 ఏళ్లుగా ఒక్క పరిశ్రమను నిర్మించలేదు. మూసివేసిన ఒక్క పరిశ్రమనూ తెరవలేదు. సమర్థులైన యువజనులకు స్థానికంగా ఉపాధి కల్పించకపోగా వున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసేశారు. ఇలా కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడటమే కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరికింది లేదు.

నిరుద్యోగుల ఆత్మహత్యలలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో వుంది. లక్షకి పైగా ఉద్యోగాలు ఖాళీలు వున్నా నింపలేదు. 56 లక్షల మంది పట్టభద్రులు నిరుద్యోగ సమస్యతో తల్లడిల్లుతున్నారు. నిరుద్యోగ భృతి యిస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని గాలికి వదిలేశాడు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికొక ఉద్యోగం యిస్తానన్న కేసీఆర్ తరువాత ఉద్యోగాలు ఏమైనా చెట్లకు కాస్తాయా అని ఎదురు ప్రశ్న వేశాడు. వీటి అన్నింటిని చూసి నిరుద్యోగ యువతలో అసంతృప్తి, ఆగ్రహం పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులు చావోరేవో తేల్చుకోడానికి బరిలోకి దిగారు. అగ్నిపథ్‌ని వ్యతిరేకిస్తూ నిరుద్యోగులు, సైన్యంలో చేరడానికి ఎదురు చూసే వారు తిరుగుబాటు చేస్తే వారి ఆగ్రహంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ధ్వంసమైంది. ఇది నిరుద్యోగ యువత చేస్తున్న పోరాటాలకి కొనసాగింపు మాత్రమే.

విద్యలో ప్రైవేటు, కార్పొరేట్లకు స్థానం లేని కామన్ స్కూల్ విధానం కావాలని ప్రజలు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. కెజీ నుంచి పిజీ వరకు ఉచిత విద్య అని హామీ యిచ్చిన కేసీఆర్ 12,000 పాఠశాలలు మూసేశాడు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టం తెచ్చాడు. అగ్నిపథ్ ప్రకటించిన రోజు నుంచే రాష్ట్రంలో నిర్మల్ జిల్లా బాసర రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు దిగారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడుకున్న విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయంలో నాణ్యమైన ఆహారం, మంచినీరు, విద్యుత్, నోట్‌బుక్‌లు, లాప్‌టాప్‌లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా కొరవడ్డాయి. రెండేళ్లుగా వైస్ ఛాన్సలర్(వీసీ)ని నియమించలేదు. అధ్యాపకులు, యితర సిబ్బందిని నియమించలేదని ఆందోళనకి

దిగారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం సిల్లీ డిమాండ్లని కొట్టి పారేసింది. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల్లో యివే డిమాండ్లు వున్నాయి. ముఖ్యమంత్రి క్యాంపస్‌ని సందర్శించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. 8 ఏళ్లుగా విద్యార్థులను, మేధావులను కలవని ముఖ్యమంత్రిగా కేసిఆర్ పేరు నిలిచిపోతుంది.

జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని కేసిఆర్ హామీ యిచ్చాడు. కానీ, ఒక్కటి కూడా కట్టలేదు. ఇళ్లు లేని 40 లక్షల మంది పేదలకి రెండు పడక గదుల ఇళ్లు నిర్మిస్తామని కనీసం 3 శాతం కూడా కట్టలేదు. వందలాది కోట్ల రూ॥లతో ప్రగతి భవనం, అతిథి గృహాలు, ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. ఇంకా వాస్తు పేరుతో 70 సం॥లు ఉపయోగపడే సచివాలయం కూలగొట్టి 2000 కోట్ల ప్రజాధనంతో 'రాజభవనం' నిర్మిస్తున్నారు.

దళితులకి 3 ఎకరాల భూమి యిస్తాం అని చెప్పి వంచించారు. అంతేగాక, గతంలో ప్రభుత్వం దళితులకి యిచ్చిన భూముల్ని కూడా 'ప్రజా ప్రయోజనాల పేరుతో' లాక్కుంటున్నది కేసిఆర్ ప్రభుత్వం. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి తనే ముఖ్యమంత్రి అయ్యాడు. దళితుడైన ఉప ముఖ్యమంత్రి రాజయ్యను అకారణంగా తొలగించాడు. ఇప్పుడు మళ్లీ దళిత బంధు పేరుతో ఓట్ల నాటకాలు ఆడుతున్నాడు.

కేసిఆర్ హామీ యిచ్చిన విధంగా ఆదివాసులకి 12 శాతం రిజర్వేషన్లు కూడా యివ్వలేదు. హరితహారం పేరుతో ప్రభుత్వం ఆదివాసుల భూములు స్వాధీనం చేసుకుంటున్నది. ఆదివాసుల పోడు భూములు నేడు పోరు భూములుగా మారాయి. తమ జీవనాధారమైన భూముల కోసం పోరాడుతున్న వారి పై దాడులు చేసి, అరెస్టులు చేస్తున్నది. ముసలివారిని, చిన్న పిల్లల్ని, మహిళల్ని, చంటి పిల్లల తల్లుల్ని కూడా వదలకుండా అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆదివాసుల్ని బలవంతంగా అడవుల నుండి బయటికి వెళ్లగొడుతున్నది. అటవీ సంపదను, భూమిని స్మగ్లర్లకు, భూ కబ్జాదారులకు, కార్పొరేట్లకు కట్టబెడుతోంది.

తెలంగాణలో మహిళల రక్షణ మంటగలుస్తోంది. చిన్నారులు, మహిళల పై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. పబ్ నుండి ఒక మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నగరంలోని నడివీధుల్లో కారులో సామూహిక అత్యాచారం చేయటం ఒక తాజా ఉదాహరణ. ఈ ఘటనలో సంపన్నుల పిల్లలు, అధికారంలో వున్న వారి పిల్లలు వున్నారు. జాతీయ నేరాల నమోదు విభాగం (ఎన్‌సిఆర్‌బి) నివేదిక-2021 ప్రకారం రాష్ట్రంలో సగటున ప్రతి రెండు రోజులకు 5 చొప్పున హత్యలు, 15 కిడ్నాపులు జరుగుతున్నాయి. తెలంగాణలో 2021లో 1,026 హత్యలు, 2,760 కిడ్నాపులు జరిగాయి. వరకట్న దాహానికి 41 మంది మహిళలు బలయ్యారు. కిడ్నాపు అయిన వారిలో 1,526 మంది 18 ఏళ్ల లోపు బాలికలు వున్నారు. మహిళల పై జరిగిన నేరాలకు సంబంధించి 20,865 కేసులు, 823 అత్యాచార కేసులు నమోదు అయ్యాయి. మానవ అక్రమ రవాణాలో దేశంలోని మిగతా రాష్ట్రాలన్నింటిలోకి తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. 2021లోనే 347 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు అయ్యాయి. వారిలో 222 మంది 18 ఏళ్లలోపు చిన్నారులు. రాష్ట్రంలో చిన్నారుల పై 5,667 నేరాలు జరిగాయి. ప్రతి 24 గంటలకు 10 మంది చిన్నారులు మిస్సింగ్ అవుతున్నారు. 3,956 మంది చిన్నారులు మిస్సింగ్ అయితే వారిలో 2,574 మంది బాలికలు వున్నారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే చిన్నారుల పై నేరాలు పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇంకా నమోదుకానివి ఎన్నో?

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని యిబ్బడి ముబ్బడిగా పెంచుకోడానికి మద్యం దుకాణాలను, పబ్బులను విపరీతంగా పెంచుతోంది. దక్షిణ భారతంలో డ్రగ్స్ వ్యాపారానికి హైదరాబాద్ నగరం కేంద్రంగా మారింది.. హైదరాబాద్‌లోని సంపన్న, అధికార వర్గాల పిల్లలు మత్తులో జోగుతూ సమాజానికి చేటుగా తయారవుతున్నారు. దేశంలో డ్రగ్స్ వ్యాపారంలో ఉత్తర ప్రదేశ్, పంజాబ్, గోవా, తమిళనాడు లాంటి రాష్ట్రాలు, ముంబై లాంటి నగరాల తర్వాత స్థానంలో హైదరాబాద్ వుండటం ఆందోళనకరం. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో మద్యం పై సంవత్సర ఆదాయం 11 వేల కోట్లు కాగా, తెలంగాణలో అది 37 వేల కోట్లకు చేరింది. వీటి వలన అధిక ఆదాయం రావడమే కాక, ప్రజల్ని, యువతని మత్తులో ముంచి సమస్యల పై ఆలోచించకుండా, పోరాడే వైపు పోకుండా చూసే కుట్ర కూడా వుంది.

ఈ ఎనిమిదేళ్లలో ఎప్పుడూ జరగనంతగా కుల హత్యలు, పరువు హత్యలు పెరిగాయి. కేసిఆర్ తన అధికారాన్ని, ఆధిపత్యాన్ని స్థిరపరుచుకోడానికి మరింత బలంగా మత పునరుద్ధరణ వాదాన్ని ముందుకు తెస్తున్నాడు. ప్రజల సొమ్మును యజ్ఞాలు, యాగాలు, దేవాలయాలు, వాస్తు పేరు మీద విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ, వృథా చేస్తున్నాడు. బతుకమ్మలు, బోనాలు వంటి పండుగలు పెద్ద ఎత్తున చేస్తూ ప్రజల్ని హిందూ మతం మత్తులో ముంచడంలో బీజేపీతో పోటీ పడుతున్నాడు. దేశంలో బీజేపీ మత విద్వేషాన్ని ప్రేరేపిస్తూ హిందూ-ముస్లింల మధ్య పెడుతున్న చిచ్చు దేశ వ్యాప్తంగా రగులుకుని తెలంగాణని కూడా చుట్టుకుంటోంది. తెలంగాణలో ఎప్పుడు ఏ సమయంలో మత ఘర్షణలు చెలరేగుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఈసారి మొత్తం బడ్జెట్ 2,56,958 కోట్లు వుండగా సుమారు 1 లక్షా 15 వేల కోట్ల రూ॥ పైగా సంక్షేమ పథకాల పై ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఈ పథకాలు రాజకీయ వ్యూహంలో ప్రధాన భాగం. నిజానికి ఈ సంక్షేమ పథకాలు ప్రజల ఆగ్రహం నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వాలు తయారుచేసుకున్న రక్షణ కవచాలు. ప్రతి సంక్షేమ పథకం ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని చేసిందే. సంక్షేమ పథకాలలో వచ్చినంత కమిషన్ క్యాపిటల్ వ్యయంలో రాదు. కనుక, దీర్ఘకాలిక సుస్థిరాభివృద్ధికి మూలమైన మూల ధన వ్యయం కేటాయింపు కన్నా కమిషన్లు దండుకునే సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత యివ్వడమే భారీ బడ్జెట్ ప్రతిపాదనల్లోని

అసలు రహస్యం. ఆర్థికాభివృద్ధి సూత్రాలను అనుసరించి మూల ధన వ్యయం మీద చిత్తశుద్ధి వున్నప్పుడే క్రమంగా రుణ రహిత రాష్ట్రంగా దీర్ఘకాలంలోనైనా సాధ్యమవుతుంది. సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా వుందని ప్రభుత్వం పెద్ద ఎత్తున బాకాలూదుతోంది. కానీ, అవి అమలులో నామమాత్రంగా వున్నాయి. అప్పుల్లో మాత్రం నిజంగానే నెంబర్ వన్‌గా కొనసాగుతోంది. రాష్ట్రం ఏర్పడేనాటికి 67 కోట్ల రూ॥గా వున్న రుణం 8 ఏళ్లలో 4,85,000 కోట్లకు చేరింది. రానున్న సం॥లో వడ్డీల చెల్లింపుల కోసం 18,921 కోట్ల రూ॥ చెల్లించనుంది. ఈ అప్పులు అభివృద్ధి కార్యక్రమాలకు కాక, వ్యక్తిగత కీర్తిని పెంచుకోడానికి చేస్తున్నవే అధికంగా వుంటున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పై భారీగా పన్నులు వేయడం ద్వారా రాబడి పెంచుకోవాలని చూస్తోంది. ప్రధానంగా మద్యం దుకాణాల ద్వారా భారీగా ఆదాయాన్ని పెంచుకోవాలని చూస్తోంది. భూముల అమ్మకం ద్వారా ఈ సం॥ 15,500 కోట్లు వస్తాయని ఆశిస్తోంది. ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా కార్పొరేట్లకు నామమాత్ర ధరలకు అమ్మటమే ప్రధాన పనిగా కేసిఆర్ ప్రభుత్వం పని చేస్తోంది. నిజాం కాలం నాటి దాదాపు 2 లక్షల ఎకరాల సర్ఫెఖాన్ భూములను ధరణి పేరుతో బినామీ పేర్లతో అమ్మివేసింది.

ప్రజా ప్రయోజనాలను నెరవేర్చే అన్ని రంగాలలోనూ ప్రభుత్వం అరకొర నిధులను కేటాయిస్తున్నది. తమది రైతు ప్రభుత్వమని చెబుతూనే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి గత బడ్జెట్‌లో 25,000 కోట్లు కేటాయిస్తే, ఈసారి దాదాపు 750 కోట్ల రూ॥ తగ్గించింది. ఆర్టీసీకి గత బడ్జెట్లో 3,000 కోట్ల రూ॥లు కేటాయిస్తే ఈసారి అందులో సగమే కేటాయించింది. విద్యారంగానికి 2021-22లో 6.76 శాతం అయితే, 2022-23లో 6.26 శాతం నిధులను కేటాయించింది. వెరసి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం భారీగా కోతలు పెట్టింది.

తెలంగాణ రాక ముందు నక్సలైట్ల ఎజెండాయే నా ఎజెండా అని చెప్పిన కేసిఆర్ తెలంగాణ వచ్చాక నక్సలైట్ల ఉద్యమాన్ని తీవ్రంగా అణచివేస్తున్నాడు. కేసిఆర్ ప్రభుత్వం శృతి, సాగర్‌లను పట్టుకుని క్రూరంగా చిత్రహింసలు పెట్టి చంపింది. ఎన్‌కౌంటర్‌లో వివేక్‌ని, ఆదివాసుల్ని పొట్టన పెట్టుకుంది. నేటికీ ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతున్నది. ప్రజలు సమస్యల సాధనకై, హక్కుల కోసం పోరాడుతుంటే కేసిఆర్ క్రూరంగా అణచివేశాడు. 'ఉద్యమ చరిత్ర కలిగిన ముఖ్యమంత్రి' ప్రజలు పోరాడకుండా ధర్నా చౌక్‌ని కూడా బంద్ చేశాడు. పోరాడే హక్కు కోసం ధర్నా చౌక్ కావాలని ప్రజలు పోరాడి సాధించుకున్నారు. ప్రజా సంఘాలని నిషేధిస్తే, నిషేధాన్ని ఎత్తివేసే వరకు ప్రజలు, ప్రజాసంఘాలు పోరాడాయి. ప్రజా సమస్యలపై ప్రజల నుండి వినతి పత్రాలని తీసుకోడానికి కూడా ప్రభుత్వం నిరాకరిస్తున్నది. రాష్ట్రంలో కనీస ప్రజాస్వామిక విలువలు లేకుండా పోయాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, ప్రశ్నించినా అరెస్టులు, అక్రమ కేసులు, లాఠీ ఛార్జీలు, చిత్రహింసలు ఎదుర్కోవాల్సిన స్థితి వుంది. ప్రధానంగా పోరాడే ప్రజలు, అనేక ప్రజాసంఘాలు, వామపక్షాలు, ప్రతిపక్షాలు తెలంగాణ ప్రభుత్వ అణచివేతకు గురవుతున్నాయి. దేశంలో ఎక్కడా లేనన్ని సిసి కెమెరాలు పెట్టి ప్రజా ఉద్యమాల మీద నిఘా కొనసాగిస్తున్నాడు. ఇతర పార్టీల ఎమ్ఎల్ఏలని డబ్బు, అధికారంతో కొనేసిన కేసిఆర్ ప్రతిపక్షాలు లేకుండా చేసి తన దోపిడీని, నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నాడు.

కేసిఆర్ తెలంగాణ ప్రజలకి యిచ్చిన హామీలన్నీ నీటి మూటలు అయ్యాయి. కార్పొరేట్లకు, భూస్వాములకు మాత్రం రాష్ట్ర సంపదను దోచి పెడుతున్నాడు. భారీగా అప్పులు తెచ్చి మిగులు బడ్జెట్‌తో మొదలైన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడు. రైతులు, చేనేత పనివారు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, వివిధ సెక్షన్ల ప్రజలు, మహిళలు అందరూ సమస్యలతో సతమతమవుతూ పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా వుందని వాపోతున్నారు. తీవ్ర అసంతృప్తితో వున్నారు.

తెలంగాణ ప్రజల్ని నట్టేట ముంచిందిచాలక 'జై భారత్' అంటూ ఇప్పుడు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తానంటూ పరుగులు పెడుతున్నాడు. కేంద్ర ప్రభుత్వంతో, నరేంద్ర మోదీతో లాలూచీపడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలని సమర్థించిన కేసిఆర్ ఇప్పుడు కేంద్రాన్ని, మోదీని దుమ్మెత్తిపోస్తున్నాడు. తెలంగాణ రైతాంగాన్ని ముప్పు తిప్పలు పెడుతూ, పంజాబ్ రైతాంగానికి నగదు మద్దతు ప్రకటించి పేరు పొందాలనుకుంటున్నాడు. తెలంగాణలో మూటకట్టుకున్న కోట్లాది రూ॥ల ప్రజా ధనాన్ని జాతీయ రాజకీయాల్లోకి దూసుకుపోడానికి ప్రచారం కోసం విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నాడు. ప్రజల సమస్యలు పట్టని ముఖ్యమంత్రి ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌ల నుండి ఢిల్లీ అంటూ తిరుగుతున్నాడు. రాష్ట్రంలో కొడుకుని ముఖ్యమంత్రిని చేసి, తాను జాతీయ రాజకీయాల్లో వెలిగిపోవాలని చూస్తున్నాడు. టీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా, బీజేపీ అయినా ప్రజలకి ఒరిగేది ఏమీ లేదు. ప్రజాస్వామిక విలువలు, ఆకాంక్షల కోసం పోరాడే ప్రజలు ఎన్నికల పార్టీలన్నింటికీ తగిన బుద్ధిచెపుతారు. తమ సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గంగా గుర్తించి పోరుబాటలో ముందుకు వెళతారు.

ప్రజాస్వామిక తెలంగాణ సాధించే వరకు, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా దోపిడి, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల రాజ్యాన్ని ఏర్పరుచుకుంటారు.

**పోరాడి సాధించుకున్న తెలంగాణలో పాలకుల నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రజలు పోరాడుతున్నారు.**

# బిహార్ రాష్ట్ర వ్యాపితంగా ప్రజల నిరసనలు

బీహార్‌లో రాజకీయ పరిణామాలు చాలా వేగాన్ని పుంజుకుంటున్నాయి. ఆగస్టు 7న బీహార్ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో మహాఘట్‌బంధన్ ఆధ్వర్యంలో ఎన్‌డిఏ పాలనలోని కేంద్ర, రాష్ట్ర విధానాలకి వ్యతిరేకంగా భారీ ఎత్తున ప్రజలు కదిలి నిరసన ప్రదర్శనలు చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించారు. రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బీహార్‌లో 51.9 శాతం దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేదలున్నారు. రోజువారీ అధికారుల అవినీతి, దోపిడీ, పరిశ్రమల దోపిడీ పెరిగి రికార్డులను బద్దలుకొడుతున్నాయి. మూక దాడులు, నేరాల గ్రాఫ్ పెరిగింది. దళితులు, మహిళల పై హింస పెరిగింది. పేదలను నివాస స్థలాల నుండి ఖాళీ చేయిస్తున్నారు. కల్తీ కల్లుతో ప్రజల బతుకుల్లో విధ్వంసం, మత్తు, మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం అవుతోంది. నిరుద్యోగం పెరిగిపోతోంది. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. భూములు సాగు లేకపోవడం, పొలాలు ఎండిపోవడంతో కార్మికుల వలసలు పెరిగాయి. అప్పుల వుచ్చులో పడి కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలు చేసుకోవడం (ఉదాహరణకి- విద్యాపతి నగర్(సమస్తిపూర్ జిల్లా), పతేపూర్(వైశాలి జిల్లా) గ్రామాల్లోలా) పెరిగింది. ఇవన్నీ బీహార్‌లో పరిస్థితులు చేయి దాటి పోతున్నాయని హెచ్చరిస్తున్నాయి. బీహార్‌ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మహాఘట్ బంధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ(ఎమ్), సిపిఐ(ఎమ్ఎల్), ఇతర ప్రతిపక్షాలు కలిసి వేలాది మంది ప్రజలతో రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రజా ప్రదర్శనలు జరిగాయి.

మొదటిసారి ఆహార పదార్థాల మీద కూడా పన్నులు వేయడం, పేదల ఇళ్లు బుల్‌డోజర్లతో కూల్చడం, అత్యాచారాలు లాంటి సంఘటనలకు వ్యతిరేకంగా జెడీయూ-బీజేపీ పాలిత బీహార్ రాష్ట్రంలో వీధుల్లోకి ప్రజలు ప్రవాహంలా పోటెత్తారు. ప్రతిపక్షాలన్నీ కలిసి ఐక్యంగా బీజేపీ-జేడీయూ సంకీర్ణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. కేంద్రం పట్ల, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం పట్ల ప్రజల్లో నిరసన వ్యక్తమయ్యింది.

తదనంతర పరిణామాలలో బీజేపీ మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న జెడీయు నాయకుడు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, బీజేపీని కాదని ఆర్‌జేడీ మద్దతుతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు.

బీజేపీకి చెందిన వారిని తొలగించి ఆర్‌జేడీ వారిని ప్రధాన పదవులతో నింపి కొత్త ప్రభుత్వానికి పాత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యాడు. కేంద్రం అదుపు నుండి, బీజేపీ పట్టు నుండి బీహార్ ప్రభుత్వం బయటపడినప్పటికీ రాష్ట్రంలో వున్న పరిస్థితులు ఏమీ మారవు. అనేక రాష్ట్రాలలో బీజేపీ యేతర ప్రభుత్వాలను కూల్చిన బీజేపీకి బీహార్ పరిణామాలు చెంపదెబ్బ అనడంలో సందేహం లేదు. జాతీయ రాజకీయాలలో ఒక మార్పుగా గుర్తించవచ్చు. కానీ, బీహార్ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులను పట్టిపీడిస్తున్న నయా ఉదారవాద విధానాలు, నియంతృత్వం, కరువు పరిస్థితులు, అరాచకాలకు పరిష్కారం దొరకలేదు. కార్మిక వర్గ పార్టీ నాయకత్వంలో విశాల ప్రజల ఐక్యసంఘటన నిర్మించి సామ్రాజ్యవాదానికి, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి, భూస్వామ్యానికి వ్యతిరేకంగా దీర్ఘకాలం పోరాడకుండా ప్రజలకు రాజ్యాధికారం రాదు. మౌలిక సమస్యలు పరిష్కారం కావు.

❍

# బుర్కపాల్ కేసులో నిర్దోషులైన ఆదివాసుల విడుదల

2017 ఏప్రిల్ 24న బుర్కపాల్ దగ్గర మావోయిస్టులకి, సిఆర్‌పిఎఫ్‌కి మధ్య జరిగిన ఎదురుకాల్పులలో 25 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు చనిపోయారు. దాంతో ఛత్తీస్‌ఘడ్ పోలీసులు కేసు రిజిస్టర్ చేసి చుట్టు పక్కల 22 గ్రామాల్లోని 125 మంది ఆదివాసీ ప్రజల్ని అనేక ఐపిసి సెక్షన్‌ల కింద నిర్బంధించారు. అందులో ముగ్గురు బాలలు వుండటంతో వారికి బెయిల్ దొరికింది. ఒకరు జైలు నిర్బంధంలో చనిపోయారు. 2021 ఆగస్టు నుండి కేసు విచారణ మొదలైంది. 2022 జూలై 15న ఎటువంటి సాక్ష్యాధారాలు లేని కారణంగా, సంఘటన జరిగిన ప్రాంతంలో కూడా వారు వున్నట్లు ఆధారాలు ఏవీ లేకపోవడంతో ఎన్ఐఏ కోర్టు స్పెషల్ జడ్జి దీపక్ కుమార్ దేశ్‌లహరే 121 మంది ఆదివాసీ బందీలపై వున్న కేసులు కొట్టి వేశాడు. 5 ఏళ్ల తరువాత 113 మంది ఆదివాసీ ప్రజలు నిర్దోషులుగా జైలు నుండి విడుదల అయ్యి బయటికి వచ్చారు. మరో 8 మంది పై ఇతర తప్పుడు కేసులున్న కారణంగా యింకా విడుదల కాలేదు.

5 ఏళ్లుగా వాళ్లు అక్రమంగా జైలు నిర్బంధంలో వుండటంతో వాళ్ల కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. కొందరి తల్లి తండ్రులు చనిపోయారు. వాళ్లు యిప్పుడు గ్రామాలకు వెళ్లి కొత్తగా జీవితాన్ని ప్రారంభించాలి అంటున్నారు. "వాళ్లు కోల్పోయిన 5 ఏళ్ల జీవితానికి నష్ట పరిహారం ఎవరు యిస్తారు?" అని డిఫెన్స్ లాయర్ బేలా భాటియా ప్రశ్నించారు. ఈ విధంగానే తప్పుడు కేసుల్లో వేలాది మంది అమాయకులు జైళ్లలో మగ్గుతున్నారు. అటువంటి వారి విడుదల కోసం పోరాడడం మనందరి బాధ్యత.

❍

# క్రిప్టో కరెన్సీతో ఆర్థిక స్థిరత్వానికి ముప్పు

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపు దిద్దుకున్న డిజిటల్ కరెన్సీ పేరు క్రిప్టో కరెన్సీ. క్రిప్టో కరెన్సీ అనే పేరు 'డబ్బు' అనే పదానికి సమానం. డబ్బులో రూపాయలు, డాలర్లు, పౌండ్లు, రూబుళ్ల తేడాలున్నట్లు క్రిప్టో కరెన్సీలో కూడా బిట్ కాయిన్, ఎథేరియం, లైట్‌కాయిన్, రిపుల్, స్టెల్లార్, కార్డానో, టెదర్, సోలానా, పోల్కాడాట్.. ఇలా రకరకాల కరెన్సీలు 1,000 రకాలకు పైగానే వున్నాయి. మామూలుగా పేపర్ కరెన్సీలో డాలర్ల లాగా క్రిప్టో కరెన్సీకి 'బిట్ కాయిన్' రారాజుగా వెలుగొందుతోంది. ప్రస్తుతం డాలర్ కన్నా బిట్‌కాయిన్ విలువ వేల రెట్లు అధికం. ఒక్క బిట్‌కాయిన్ విలువ ప్రస్తుతం 57 వేల డాలర్లకు పైమాటే. మన కరెన్సీలో అది దాదాపు రు. 45.60 లక్షలు. క్రిప్టో కరెన్సీలో మొట్టమొదటి నాణెం బిట్‌కాయిన్. ఇది 2009లో అవతరించింది. ఆ తర్వాత వివిధ రకాలకు చెందిన మొత్తం 4,500 క్రిప్టో కరెన్సీలు ప్రపంచవ్యాప్తంగా యిప్పుడు రంగ ప్రవేశం చేశాయి.

క్రిప్టో కరెన్సీ అంటే

ఇది కంప్యూటర్ జనరేటెడ్ డిజిటల్ కరెన్సీ. దీనికి ఒక భౌతిక రూపం వుండదు. దీన్ని భౌతికంగా తాకలేం. కానీ డిజిటల్ రూపంలో దాచుకోవచ్చు. ఇది ఏ దేశానికి చెందిన కరెన్సీ కాదు. దీనికి పాలకులు లేరు, సరిహద్దులు లేవు. ఇది అంతర్జాతీయ వర్చువల్ కరెన్సీ, దీన్నే ప్రైవేట్ కరెన్సీ అని కూడా అంటారు. ఈ డిజిటల్ డబ్బుకు ఒక నియంత్రణ వ్యవస్థ అంటూ లేదు. భద్రతా అంత కన్నా లేదు. ప్రపంచంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా దీన్ని ఆపరేట్ చేయవచ్చు. ఒరిజినల్ కరెన్సీకి ఎక్స్ఛేంజ్‌గా వాడతారు. ఇది పూర్తిగా రహస్య కరెన్సీ. ఇది పూర్తిగా వికేంద్రీకృత వ్యవస్థ.

ప్రస్తుతం ఎల్‌సాల్వడార్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్‌లు బిట్‌కాయిన్‌లలో లావాదేవీలను చట్టబద్ధం చేశాయి. చైనా పూర్తిగా నిషేధించింది. భారత్ నియంత్రించాలా? నిషేధించాలా? అన్న మీమాంసలో వుంది. రిజర్వ్ బ్యాంకు నిషేధించాలంటున్నది. వ్యాపార, పారిశ్రామిక వర్గాలు నిషేధించ వద్దంటున్నాయి. మన దేశంలో 10.07 కోట్ల మంది వద్ద క్రిప్టో కరెన్సీ వుంది. ప్రపంచం మొత్తంలో 2.4 లక్షల కోట్ల డాలర్ల క్రిప్టో కరెన్సీ వుంది.

అక్షరాలు, అంకెలతో కూడిన సమాచారాన్ని సాఫ్ట్‌వేర్ సాంకేతికతతో గుప్తీకరించడమే క్రిప్టోగ్రఫీ (గూఢ లిపి). క్రిప్టోగ్రఫీ డేటాకు గోప్యత, భద్రత వుంటుంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ లావాదేవీలు, కంప్యూటర్ పాస్‌వర్డ్‌లు వంటి అనేక అప్లికేషన్‌లలో క్రిప్టోకరెన్సీని ఉపయోగిస్తారు. మెయిల్ ఓపెన్ చేయడానికి పాస్‌వర్డ్‌ను కంపోజ్ చేస్తాం కదా.. ఆ అక్షరాలు చుక్కల్లా కనిపిస్తాయి. అదే క్రిప్టోగ్రఫీ! క్రిప్టో కరెన్సీకి ఇదే ఆధారం. ఈ వ్యవస్థ బ్లాక్ చెయిన్ సాంకేతికతతో నడుస్తుంది. బ్లాక్ చెయిన్‌తో కంప్యూటర్ నెట్‌వర్క్‌లో డిజిటల్ లెడ్జర్‌లో క్రిప్టో కరెన్సీకి సంబంధించిన లావాదేవీలు నమోదు అవుతాయి. నెట్‌వర్క్‌లోకి లాగిన్ అయిపోయి, ప్రతి క్రిప్టో కరెన్సీ కాయిన్‌ను ఉపయోగించి చేసిన లావాదేవీనీ పరిశీలించవచ్చు. దీనికి కారణం క్రిప్టో కరెన్సీకి ప్రాణమైన 'బ్లాక్ చెయిన్ టెక్నాలజీ'. ప్రతీ రికార్డ్ చూపే పట్టికనే బ్లాక్ చెయిన్ లెడ్జర్ అంటారు. ప్రతి చిన్న వివరాన్నీ హాష్ ఎన్‌క్రిప్షన్ పద్ధతిలో భద్రపరచడం వల్ల... ఆ లావాదేవీ ఏ ఖాతాకు చెందినదో చచ్చినా బయటపడదు. అందుకే నల్ల కుబేరులు అంత బేఫికర్‌గా క్రిప్టోలలో ఇన్వెస్ట్ చేస్తున్నారు.

ఒక్కో క్రిప్టో నాణెం విలువ సందర్భాన్ని బట్టి అనేక వేల డాలర్లు వుంటుంది. మొత్తం క్రిప్టో కరెన్సీ ఎంతుందో ప్రతి ఖాతాదారుకీ తెలుస్తుంటుంది. దాని ప్రతి లావాదేవీ అందరి ఖాతాల్లోనూ రికార్డయి వుంటుంది. ఎవరు ఎక్కడ దాన్ని కొన్నా, అమ్మినా, వినియోగించినా మొత్తం ఖాతాల్లో అది కనిపిస్తుంది. అయితే వ్యక్తుల పేర్లు మాత్రం గోప్యంగా వుంటాయి.

క్రిప్టో కరెన్సీ పని విధానం

క్రిప్టో కరెన్సీ 'బ్లాక్ చెయిన్ టెక్నాలజీ' ఆధారంగా పని చేస్తుంది. క్రిప్టో కరెన్సీని అధికారికం చేసిన దేశాలలో ఈ కరెన్సీని ఉపయోగించి వస్తుసేవలను కొనుగోలు చేయవచ్చు. భారత్‌లో క్రిప్టో కరెన్సీతో వస్తువులను కొనలేం. కానీ, రూపాయలను క్రిప్టో కరెన్సీ వ్యాలెట్‌కి లోడ్ చేసి ట్రేడ్ చేసే అవకాశం వుంది. క్రిప్టో కరెన్సీకి వుండే విలువ మాత్రం.. చెల్లించే వారిపై ఆధారపడి హెచ్చు తగ్గులకు లోనవుతూంటుంది. ఫలానా క్రిప్టో కరెన్సీకి డిమాండ్ బాగా వుంది. కానీ సరఫరా తక్కువ వుందీ అంటే విలువ పెరుగుతుంది. కొనేవాళ్లు తగ్గితే డిమాండ్ తగ్గుతుంది. విలువ కూడ తగ్గుతుంది.

ఈ లావాదేవీలపై ఏ కేంద్ర బ్యాంకు/ప్రభుత్వ జోక్యం, అజమాయిషీ వుండవు కాబట్టి అక్రమ సంపాదనాపరులు డబ్బును క్రిప్టో కరెన్సీల్లోకి మార్చుకుని భారీ లావాదేవీలు చేయడానికి ఇష్టపడుతున్నారు. ఎందుకంటే పన్నులు ఎగ్గొట్టవచ్చు. ఫలితంగా క్రిప్టోకు డిమాండ్ బాగా పెరుగుతోంది. దాంతో పాటే విలువ కూడా పెరుగుతూ వస్తోంది. వర్చువల్ కరెన్సీలో మదుపరులెవరో ఎవరికీ తెలియదు గనుక డ్రగ్స్ మాఫియాలకు, అంతర్జాతీయ హవాలాకు ఇది మంచి వాటంగా వుంటుంది.

**భద్రత–**

క్రిప్టో కరెన్సీ లావాదేవీలు ప్రతీది రికార్డ్ అవుతాయి. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా పబ్లిక్ లెడ్జర్‌లో లావాదేవీలను రికార్డు చేస్తారు. వీటిని హైక్ చేయటం కుదరదు. ఎందుకంటే ఇవి క్రిప్టోగ్రఫీ అనే సిస్టమ్‌తో సెక్యూర్ చేస్తారు. ప్రస్తుతం పదివేల రకాల క్రిప్టో కరెన్సీలు అందుబాటులో వున్నప్పటికీ బిట్‌కాయిన్‌కి క్రేజ్ ఎక్కువ. దీంతో పాటు ఇథీరియమ్, బిట్‌కాయిన్ క్యాష్, రిపిల్, లైట్ కాయిన్, ఎన్ఇఎమ్, డాష్ వంటి క్రిప్టో కరెన్సీలు అందుబాటులో వున్నాయి.

పోరాటానికి, నిర్మాణానికి పిలుపు

# బార్టిలోనా సిసా స్మృతిలో అంతర్జాతీయ మూలవాసీ మహిళా దినం

దక్షిణ అమెరికాలోని బొలీవియాలో1983లో జరిగిన అమెరికన్ సంస్థల, ఉద్యమాల రెండవ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి బార్టిలోనా సిసా స్మృతిలో ప్రతి సంవత్సరం 5 సెప్టెంబర్ నాడు అంతర్జాతీయ మూలవాసీ మహిళా దినాన్ని పాటించడం ముఖ్యంగా దక్షిణ అమెరికా దేశాలలో పరిపాటైంది. బార్టిలోనా సిసా దక్షిణ అమెరికా మూలవాసుల పోరాటాల ప్రతీక. బార్టిలోనా సిసాను స్మరించుకోవడం అంటే ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో దోపిడీ దండయాత్రలు కొనసాగించిన పెట్టుబడిదారీ శక్తులకు వ్యతిరేకంగా అనేక సంవత్సరాలు ఆమె నాయకత్వంలో పోరాడి, అనేక రూపాలలో ప్రతిఘటించి పాశవికమైన ఊచకోతను ఓడించి అసువులు బాసిన లక్షలాది మహిళల త్యాగాలను స్మరించుకోవడమే. బార్టిలోనా సిసా అత్యంత ధైర్య సహాసాలు కలిగిన ఐమారా యోధురాలు. “కొలంబస్ ఆవిష్కరణకు ముందు నుండి దక్షిణ అమెరికాలోని వాయువ్య అర్జెంటినా, పశ్చిం బొలీవియా, విశాలమైన ఉత్తర చిలీ, ఆగ్నేయ పెరూ వరకు విస్తరించిన ఆండియన్ పీఠభూములలోని లేక్ టిటికాకా” అంటే ఇందులోని అత్యధిక భూభాగం ఈ రోజు బొలీవియాగా పిలువబడుతున్న చోట నివసించే మూలవాసీ ప్రజల వీరోచిత పోరాట ప్రతీక బార్టిలోనా సిసా.

బార్టిలోనా సిసా 25 ఆగస్టు 1750లో లాపెజ్‌లోని లోయిజా ప్రాంతంలో జన్మించింది. లాటిన్ అమెరికాలోని అమూలమైన బంగారం, వెండి మున్నగు ప్రాకృతిక సంపదలను దోచుకోవడానికి చేరిన స్పెయిన్ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా పోరు సలిపిన వీరనారి ఆమె. స్పెయిన్ దోపిడీదారులు స్థానిక మూలవాసీ ప్రజలపై పాశవిక బలాన్ని వినియోగించి, అత్యాచారాలకు పాల్పడి, బానిసత్వాన్ని కొనసాగించి, చెప్పనలవికాని విధంగా హింసా దౌర్జన్యాలకు పాల్పడి, విదేశీ అంటురోగాలను సంక్రమింప చేసి, తమ ఆధునిక ఆయుధ శక్తిని, శిక్షిత శునకాలను, ఒంటెలను వినియోగించి అంతిమంగా తమకు అనుకూలంగా మూలవాసీ



ప్రజలను లొంగదీసుకొని తమ ఆచార వ్యవహారాలను, మతాన్ని, భాషను బలవంతంగా రుద్దారు. అయినప్పటికీ మూలవాసీ ప్రజల మహత్తర ప్రతిఘటన చాలా గొప్పది, ధైర్య సాహసాలత కూడినది. వారు ఎన్ని రకాల పాశవిక దాడులనైన ప్రతిఘటించారే తప్ప దోపిడీదారులకు లొంగలేదు. బార్టిలోనా సిసా అనేక తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన ధీశాలి. ఆమె వివిధ రకాల భౌగోళిక ప్రాంతాలను చూసింది. ఆమె తన 19వ ఏటనే ఇల్లు వదలి అనేక

**(తరువాయి 8వ పేజీలో.....)**

---

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వీటిని వాడుతున్నారు. ఇప్పుడీ క్రిప్టో పెట్టుబడులతో డబ్బు దేశం దాటే ప్రమాదం వుంది.

**కొనడం-అమ్మడం**

స్టాక్ మార్కెట్‌లో షేర్లు కొన్నట్టే క్రిప్టో కరెన్సీని ఎక్స్ఛేంజ్‌లలో కొనవచ్చు, అమ్మవచ్చు. షేర్ల లావాదేవీలను బ్రోకరేజ్ సంస్థలతో చేసినట్లే.. క్రిప్టో ఎక్స్ఛేంజ్‌ల ద్వారా చేసుకోవచ్చు. ఏదో ఒక ఎక్స్ఛేంజ్‌ని ఎంపిక చేసుకుని యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. రహస్య కోడ్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా మన క్రిప్టో కరెన్సీని వాడుకోవచ్చు. లావాదేవీలు చేయవచ్చు.

మదుపరులు నష్టపోయినా నిర్వాహకులకు మాత్రం కమిషన్లు వస్తాయి. ఇది ఒక జూదం లాంటిదే. క్రిప్టో కరెన్సీ పెరగడం వల్ల భవిష్యత్తులో అనేక స్కాంలు వెలుగుచూసే అవకాశం వుంది. ఇప్పటికీ భారత దేశంలో సాంప్రదాయక స్టాకు మార్కెట్లో కన్నా 5 రెట్లు ఎక్కువ మంది క్రిప్టోలో పెట్టుబడులు పెట్టారు. వారిలో 15 శాతం స్త్రీలు వున్నారు, యుక్త వయసు వాళ్లు వున్నారు. ప్రస్తుతం దేశంలో 15 క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ఏజెన్సీలు వున్నాయి. వీటి ద్వారా 10 కోట్ల మంది క్రిప్టోలో పెట్టుబడులు పెట్టారు. 2000 ఏప్రిల్‌లో 90 కోట్ల డాలర్ల స్థాయిలో వున్న భారతీయుల క్రిప్టో పెట్టుబడులు ప్రస్తుతం 1000 కోట్ల డాలర్లు (80,000 కోట్ల రూ॥) దాటాయని క్రైబాకో తాజా అధ్యయన నివేదిక వెల్లడించింది.

2019లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం బిట్‌కాయిన్ వ్యవహారం నడిపేవారిలో 25 శాతం మంది అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. అలాగే 46 శాతం వ్యవహారాలు కుబేరులు, డ్రగ్స్, ఆయుధాల విక్రయదారులు అక్రమాలు జరుపుతున్నట్లు తెలిపింది. ఆర్థికవేత్తలు క్రిప్టో కరెన్సీ దేశీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు, స్థిరత్వానికి ముప్పు తెస్తుందని హెచ్చరిస్తున్నారు. ❍

# అంతర్జాతీయ స్థాయిలో ద్రవ్య పెట్టుబడి దాడి గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ)

1930ల నాటి సంక్షోభాన్ని కినీషియన్ సిద్ధాంతం (సంక్షేమ రాజ్యం) తాత్కాలికంగా పరిష్కరించిన విధంగానే, 1970 నాటి సంక్షోభం పరిష్కారానికి ద్రవ్యవాద (మోనిటరిస్టు) సిద్ధాంతం ఉపకరిస్తుందని నమ్మారు. ఆడమ్‌స్మిత్ చెప్పిన సూత్రం "మార్కెట్ శక్తులే ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరిస్తాయని" నమ్మి బ్రిటన్‌లో థాచర్, అమెరికాలో రీగన్ అమలు చేసి స్వేచ్ఛా వ్యాపార విధానాలు అన్నారు. వీరు ప్రవేశపెట్టారని చెప్పే 'స్వేచ్ఛా మార్కెట్', 'స్వేచ్ఛా వ్యాపార విధానాలు' నిజానికి వ్యాపార గుత్తాధిపత్యాన్ని, మార్కెట్ మీద గుత్తసంస్థల అదుపునూ ప్రతిబింబించే విధానాలే. స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛా మార్కెట్‌లు అనే పదజాలం అంతర్జాతీయ ద్రవ్య సంస్థల, బహుళ జాతి కంపెనీల గుత్తాధిపత్యానికి ముసుగు తప్ప మరొకటి కాదు. పెట్టుబడిదారీ విధాన స్వేచ్ఛా పోటీ దశ నాటి ఆడంస్మిత్ సిద్ధాంతాన్ని ఇప్పుడు అన్వయిస్తున్నామని చెప్పడం ప్రపంచ ప్రజలను మోసగించడం తప్ప మరొకటి కాదు. స్వేచ్ఛా పోటీ దశ దాటి వచ్చాం. గుత్తాధిపత్య విధానాలతో అది పొసగలేదు. కనుక సామ్రాజ్యవాద యుగంలో అది వైరుధ్యాలను మరింతగా పెంచింది.

సామ్రాజ్యవాదులు తమ దేశాలలో ద్రవ్య పెట్టుబడి విధానాలను అనుసరించడంతో పెట్టుబడిదారీ విధానం పునర్వ్యవస్థీకరించబడింది. వందల, వేల విలీనాలు, కబ్జాల ద్వారా పెద్ద కంగ్లామరేట్లను స్థాపించారు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే నిర్ణయాత్మక శక్తి-పెద్ద భూతంగా-ద్రవ్య పెట్టుబడిని మార్చారు. ప్రపంచంలోని ఉత్పత్తి రూపాలన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకుని ప్రపంచ దేశాలన్నింటినీ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలకు లోబడేటట్లు మార్చుకున్నారు. స్వంత దేశాలలో అదనపు విలువ రేటును పెంచుకున్నారు. వెనకబడిన దేశాల పై నూతన దాడి ద్వారా ఆ దేశాలలో తమ మార్కెట్‌ను విస్తరించుకున్నారు. చౌకగా ముడి పదార్థాలను హస్తగతం చేసుకుని, శ్రమజీవుల పై తమ దోపిడీని అనేక రెట్లు తీవ్రతరం చేసారు.

అయితే ప్రపంచీకరణ విధానాలు సామ్రాజ్యవాదులు ఆశించిన ఫలితాలను యివ్వలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ వ్యాపారం మరింత వక్రంగా మారాయి. వాటి పర్యవసానాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఒక పక్కన 1.సంపద సామ్రాజ్యవాద దేశాలకు తరలిపోతోంది. 2.అంతర్జాతీయ చట్టా వ్యాపారులకు భారీ లాభాలు చేకూరుతున్నాయి. 3.వెనకబడిన దేశాల కరెన్సీ విలువలు తగ్గించబడుతున్నాయి. 4.స్టాక్ మార్కెట్ల విధ్వంసానికి గురవుతున్నాయి. 5.సామ్రాజ్యవాద దేశాల్లో రక్షణ విధానాలు అమలు చేశారు. 6.సామ్రాజ్యవాదుల మధ్య వ్యాపార యుద్ధాలు, కరెన్సీ యుద్ధాలు కొనసాగుతున్నాయి. గొంతులు కోసుకునే పోటీ పెరుగుతోంది.

మరో వైపు 1.అధికోత్పత్తి సంక్షోభం, 2.నిరుద్యోగం, 3.ఆర్థిక, సామాజిక అసమానతలు, 4.పర్యావరణ సంక్షోభం, 5.ఇంధన సంక్షోభం, 6.శరణార్థుల సంక్షోభం.

ఎల్‌పిజీ విధానాల మొదటి దశ (1985-1991)-సరళీకరణ విధానాలు

1.1957 మార్చ్‌లో ప్రపంచ బ్యాంక్ ఒత్తిడితో ప్రభుత్వ రంగ సంస్థలలో (పిఎస్‌యు) ప్రభుత్వ వాటా 51 శాతం వుండాలనే నియమాన్ని భారత ప్రభుత్వం వదిలిపెట్టింది.

2.1971లో ఉత్పత్తిని పెంచే విషయంలో నియమం (ఎమ్ఆర్‌టిపి) లాంఛన ప్రాయమైన క్లియరెన్స్ తప్పని సరి అనే నియమాన్ని సరళీకరించింది.

3.1973 నాటి ఫెరాను సరళీకరించడంతో నియంత్రీకరణ తొలగిపోయింది. దానితో విదేశీ పెట్టుబడికి నూతన అవకాశాలు కల్పించడం జరిగింది.

4.1980లో ఐఎమ్ఎఫ్ నుండి 5 బిలియన్ డాలర్ల అప్పు తెచ్చి షరతులకు తలవంచింది. ఎగుమతి-దిగుమతి విధానాన్ని సరళీకరించింది.

5.1982లో ఐఎమ్ఎఫ్ నుండి రెండవసారి ఋణం తెచ్చి షరతులకు ఒప్పుకుంది. అవి-

(అ) విదేశీ పెట్టుబడులకు మరిన్ని రాయితీలు యిచ్చింది.

(ఆ) ఎగుమతులకు, సాంకేతిక యూనిట్లకు 100 శాతం విదేశీ ఈక్విటీని అనుమతించింది.

(ఇ) విదేశీ పెట్టుబడికి 'ఓపెన్ పాలసీ' చేపట్టి ద్వారాలను తెరిచింది.

దీంతో విదేశీ కొలాబరేషన్ వెల్లువెత్తింది. దీంతో అమెరికా ప్రభావం బలపడింది. (1985 నాటికి సోవియట్ యూనియన్ సంక్షోభంలో పడింది.) ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకులలో పని చేసిన మాజీ ఉద్యోగులు ప్రణాళికా మండలి, ద్రవ్య మంత్రిత్వ శాఖ, ప్రధాన మంత్రి సెక్రటేరియట్‌లలో సలహాదారులయ్యారు. దేశంలో అనేక మార్పులు జరిగాయి.

1.1985 నుండి కార్పొరేటు సంస్థలకు పన్ను రేట్లు తగ్గించారు. 2. సంక్షేమ ఖర్చులలో కోత విధించారు. 3. భారీ బడ్జెట్ లోటును

అప్పుల ద్వారా తీర్చుకున్నారు. 4. 25 రకాల పరిశ్రమలను డీ లైసెన్స్ చేసారు. అలాగే వెనకబడిన ప్రాంతాలలో కూడా 22 పరిశ్రమలకు డీ లైసెన్స్ చేసారు. 5. కస్టమ్స్ సుంకాలు తగ్గించారు. కొన్నింటికి పూర్తిగా రద్దు చేసారు. 6. వారి కిచ్చే విద్యుత్ ధరలు తగ్గించారు. 7. ప్రభుత్వ రంగ పెట్టుబడి వాటా తగ్గించారు. (6వ ప్రణాళికలో 53 నుండి 46 శాతానికి తగ్గించారు).

బడా వ్యాపారం, విదేశీ ఎమ్ఎన్సిలు, టిఎన్సిలు లాభ పడ్డాయి. 1980 దశాబ్దంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం అంటే స్టాగ్‌ఫ్లేషన్ పెరిగాయి. ఆర్థిక సంక్షోభం, వ్యాపార, రెవెన్యూ లోటులు పెరిగాయి. కార్పొరేట్ పన్ను, ఆస్తి పన్ను, వ్యక్తిగత ఆదాయ పన్నులలో భారీ రాయితీలు ఇచ్చారు. మరో పక్క రక్షణ, నిర్వహణల పై ఖర్చులు, వడ్డీ చెల్లింపులు తీవ్రంగా పెరిగాయి.

మొదటి దశలో సాధించిన ఎల్‌పిజీ విధానాలతో భారత దేశం 1991 నాటికి 2వ దశ గ్లోబలీకరణకు, పెట్టుబడి సంచయన అవసరాల కనుగుణంగాను, సామ్రాజ్యవాదానికి దేశ సంపదలను అమ్మివేయడానికి సర్వసిద్ధంగా తయారయ్యింది.

సంక్షోభానికి జవాబుగా సామ్రాజ్యవాదులు రూపొందించుకున్న 'ప్రపంచీకరణ', 'నయా ఉదారవాదం' (ఎల్‌పీజీ) విధానాలను రూపొందించి ప్రపంచ వ్యాపార సంస్థ (డబ్ల్యుటీఓ) వేదికగా వాటిని అమలును మరింత వేగిరపరిచారు. ఇదే సామ్రాజ్యవాదుల ప్రపంచీకరణ వ్యూహం. అంటే సంక్షోభాన్ని ఎదుర్కోవడం కోసం తమ ఆర్థిక వ్యవస్థల్ని పునర్వ్యవస్థీకరించడం. ఇది సామ్రాజ్యవాద ద్విముఖ దాడికి దారితీసింది.

మొదటిది, సామ్రాజ్యవాదులు తమ దేశాలలో రీగనామిక్స్, థాచరిజంలను అమలు చేయడం ద్వారా పెట్టుబడిదారీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించారు. బడా కంగ్లామరేట్లను స్థాపించడం కోసం మునుపెన్నడూ లేని విధంగా విలీనాలు, కబ్జాల (మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్-ఎం అండ్ ఏ) వెల్లువను సృష్టించారు. ద్రవ్య పెట్టుబడిని ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే నిర్ణయాత్మక శక్తిగాపెద్ద భూతంలా మార్చారు. ప్రపంచంలోని సామాజిక ఉత్పత్తి రూపాలన్నింటినీ తమ అధీనంలోకి తెచ్చుకొని ప్రపంచ దేశాలన్నింటినీ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలకు లోబడేటట్లు మార్చుకున్నారు. తద్వారా తమ స్వంత దేశాలలో కార్మికవర్గంపై దాడిని తీవ్రతరం చేసి వారి నుంచి పిండుకునే అదనపు విలువ (లాభాల) రేటును పెంచుకున్నారు.

రెండవది, వెనుకబడిన దేశాలపై నూతన దాడి నిర్వహించడం ద్వారా ఆ దేశాలలో తమ మార్కెట్‌లను మరింతగా విస్తరించుకోవడం, ఆ దేశాల ముడి పదార్థాలను చౌకగా హస్తగతం చేసుకున్నారు. శ్రమజీవులపై తమ దోపిడీని అనేక రెట్లు తీవ్రతరం చేసారు. ఇవి రెండూ అవినాభావ సంబంధం కలిగినవి, పరస్పర ఆధారితమైనవి. అంతర్జాతీయ గుత్త ద్రవ్య సంస్థల, బహుళజాతి సంస్థల దోపిడీ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా యావత్తు దేశాల ఆర్థిక వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించడం, దిగుమతుల-ఎగుమతులపై, లాభాలను స్వదేశానికి తీసుకువెళ్లడంపై సమస్త ఆంక్షలనూ, సమస్త టారిఫ్ ఆటంకాలనూ తొలగించుకోవడం, ఒక్క మాటలో చెప్పాలంటే, తమ అంతర్జాతీయ గుత్తాధిపత్యానికి అనుగుణంగా ఏ దేశాన్నైనా తన ఇష్ట ప్రకారం దోచుకోవడం కోసం సరుకులు, సాంకేతికత, పెట్టుబడి, శ్రమా 'స్వేచ్ఛగా సంచరించగలిగే' 'సరిహద్దులు లేని' ఒక ప్రపంచాన్ని సృష్టించడం ప్రపంచీకరణ వ్యూహం లక్ష్యం.

'ఇన్ఫోటెక్ విప్లవం' సామ్రాజ్యవాదుల ప్రపంచీకరణ వ్యూహానికి తోడ్పడింది. ఉపగ్రహాలు, ఇతర ఆధునిక సమాచార సాంకేతికత ద్వారా యావత్తు ప్రపంచమూ రోజు రోజుకూ అతి దగ్గరగా అనుసంధానించడం కంప్యూటర్‌ల నుంచి రిమోట్ కంట్రోళ్ల ద్వారానూ, రవాణా సౌకర్యాల వేగాన్ని పెంచడం ద్వారానూ దూర ప్రాంతాల నుంచి వ్యాపార లావాదేవీలు నిర్వహించడం సాధ్యం కావడంతో 'సరిహద్దులు లేని ప్రపంచాన్ని' సృష్టించే తమ ప్రపంచీకరణ వ్యూహం అమలును ఎంఎన్సీలు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వేగం చేసాయి. వేగంగా ద్రవ్య మార్కెట్‌లను విస్తరించాయి, భారీ పరిశ్రమలలో ఉత్పత్తి ప్రక్రియను చిన్న కార్యకలాపాలుగా విభజించి, వేలాది కార్యకలాపాలను అనేక దేశాలకు తరలించాయి.

సామ్రాజ్యవాదుల మార్కెట్లను వెనుకబడిన దేశాలకు దూకుడుగా విస్తరించడానికి, వెనుకబడిన దేశాలపై, పలు మాజీ సోషలిస్టు దేశాలపై సైతం అదుపును బలోపేతం చేసుకోవడానికి ఆ దేశాలలోని ప్రభుత్వాలు, పాలకవర్గాలే ఉద్దేశ్యపూర్వకంగా పెద్దెత్తున తమ దేశాల విధానాలలో, చట్టాలలో, నియమాలలో, నిబంధనలలో మొదలైన వాటిలో పెద్దెత్తున సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా సిగ్గూయెగ్గూ లేని ఈ దోపిడీకి మార్గం సుగమం చేసాయి.

అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి వెనుకబడిన దేశాల మీద చేసే క్రూరమైన దాడికి 'ప్రపంచీకరణ' అనేది ఒక అందమైన పేరు. గతంలో వలసవాదులు తమ క్రూరత్వాన్ని నల్లవారిపై తెల్లవారి నాగరిక పాలనగా చెప్పుకునేవారు. నేడు ఈ నయావలస కారులు ప్రపంచీకరణ అనివార్యమని చెబుతూ తమ బందిపోటుతనాన్ని సమర్థించుకుంటున్నారు. ప్రపంచవ్యాప్త ఘటనలను ఇంటింటికీ తీసుకువచ్చే సాంకేతికతలో ముందడుగులను చూపి, సోకాల్డ్ 'ప్రపంచం ఒక కుగ్రామం' గురించి టీవీ, ఇంటర్నెట్‌ల తప్పుడు భావనను కలిగిస్తూ ప్రపంచవ్యాప్తంగా తాము సాగిస్తున్న క్రూరమైన ద్రవ్య పెట్టుబడి దాడిని మరుగుపరుస్తున్నారు. ఫాసిస్టు రాజ్య

అణచివేత యంత్రాంగం, రాజ్య టెర్రరిజం ప్రపంచవ్యాప్తంగా మరింతగా సువ్యవస్థితమవుతున్నది. ఇది ప్రపంచీకరణలో అంతర్భాగమే. సెప్టెంబర్ 11 తర్వాత ప్రపంచంలో నెలకొని ఉన్న వాతావరణంలో వెనుకబడిన దేశాలలో దళారీ పాలకులకు సామ్రాజ్యవాదుల నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. అయితే ఇదంతా ప్రజాస్వామ్యం పేరుతో కొనసాగుతుంది.

ప్రపంచీకరణలో మొదటి అంశం– పెట్టుబడిదారీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించడం. సామ్రాజ్యవాదులు తమ దేశాలలో విలీనాలు, కబ్జాలు పెద్దెత్తున వెల్లువలాగా సాగిస్తూ, అతిపెద్ద కంగ్లామరేట్లను సృష్టించడం వలన చిన్న, బలహీన పరిశ్రమలు దెబ్బతినిపోతున్నాయి. వీటి విలువ 2016 నాటికి అత్యంత భారీగా సంవత్సరానికి ఒక ట్రిలియన్ డాలర్లను మించాయి. 2008కి ముందు కంపెనీల విలీనాలాస్వాధీనాలు సంవత్సరానికి 11,500 జరుగుతూ వచ్చాయి. 2018 నాటికి వీటి సంఖ్య సంవత్సరానికి 30,000కు చేరుకుంది. అయితే పెట్టుబడిదారీ విధానంలో అంతర్గతంగా ఉన్న మౌలిక వైరుధ్యాలు విలీనాలాస్వాధీనాల ద్వారా పరిష్కారం కాలేదు. ఇందుకు భిన్నంగా పెట్టుబడిదారీ విధానం మరింతగా గొంతు లోతు ద్రవ్య, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడానికే దారితీసింది. గుత్త పెట్టుబడిదారీ విధానపు అనివార్య పరిణామం ఫలితంగా చేపట్టిన విలీనాలా స్వాధీనాల ద్వారా బూర్జువా వర్గం తక్షణ సంక్షోభ ప్రభావాన్ని తాత్కాలికంగా అధిగమించగలిగింది. మొదటిది, అధికోత్పాదనను ఇముడ్చుకోలేక కుంచించుకుపోతున్న మార్కెట్లను, కంపెనీలను కబ్జా చేసుకోవడం ద్వారా విస్తరించింది.

రెండవది, మార్కెట్ కుంచించుకుపోయిన కారణంగా నూతన (లేదా విస్తరించబడిన) ఉత్పత్తిలో మదుపు పెట్టే మార్గం కనపడక భారీగా సంచయనం అయి వుండిన పెట్టుబడి ప్రస్తుతం ఇతర కంపెనీలను కబ్జా చేసుకోవడంతో వినియోగంలోకి వచ్చింది. రవాణా, కమ్యూనికేషన్ రంగాలలో అభివృద్ధి వల్ల అది జీవితంలో అన్ని రంగాల్లోకీ చొచ్చుకువెళ్లే అవకాశం కలిగింది.

మూడవది, హైటెక్నాలజీని, కార్మికుల ఉపాధిలో భారీ కోతలను ప్రవేశపెట్టడం ద్వారా, విలీనాల ద్వారా ఉత్పత్తిలో 'ఘనాంగ నిర్మాణం' సాధించబడింది. తద్వారా పడిపోతున్న లాభాలను పునరుద్ధరించింది. దీంతో పాటు తమ పెట్టుబడిని, ఉత్పత్తిని పునర్వ్యవస్థీకరించింది. ప్రపంచంలోని అన్ని ఉత్పత్తి ప్రాంతాలనూ వందకు పైగా ఛానెళ్లు కలిగిన కేంద్రాలతో జోడించింది. వీటి మధ్య విలీనాలు కూడా పెరిగాయి. ఇప్పటికీ ఈ మార్కెట్ మీద ఆధారపడే అర్ధభూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు ఈ నిర్మాణ నెట్‌వర్క్‌కు ఆటంకం కాలేదు. అవి సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉన్నాయి. నిజానికి ఈ ఉత్పత్తి సంబంధాలే సామ్రాజ్యవాదానికి ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు దారి సుగమం చేస్తున్నాయి. ప్రపంచీకరణ యుగంలో ఈ ప్రపంచ మార్కెట్ పరిణామం శ్రమ విభజనలో ప్రతిబింబిస్తుంది. దీని వల్ల వెనుకబడిన దేశాలపై సామ్రాజ్యవాద దేశాల జోక్యం మరింత పెరిగింది. ఒక వైపు తమ సామ్రాజ్యవాద/పెట్టుబడిదారీ దేశాలలో కార్మికుల ఉపాధిలో భారీ కోతల ద్వారా, వేతనాలను స్తంభింపజేయడం ద్వారా, భారీయెత్తున పార్ట్‌టైం, కాంట్రాక్టు లేబర్‌ను వినియోగించడం ద్వారా కార్మికవర్గంపై ఒకే సమయంలో పలు దాడులు నిర్వహించాయి. పని గంటలు పెంచడం, ఉత్పత్తిని తక్కువ వేతన ప్రాంతాలలో ఔట్‌సోర్సింగ్ చేయించడం, ప్రభుత్వ సామాజిక సంక్షేమంలో పెద్దెత్తున కోతలు విధించడం మొదలైన వాటి ద్వారా పడిపోతున్న లాభాలను పునరుద్ధరించడమే కాకుండా, లాభాలను భారీగా పొందాయి. మరోవైపు వెనుకబడిన దేశాలలోని ప్రజలను, ముఖ్యంగా కార్మికుల నుంచి అధిక, అధికాధిక అదనపు విలువను పిండుకునే రకరకాల అమానవీయ నూతన దోపిడీ రూపాలను, పద్ధతులను ముందుకు తెచ్చాయి. ఈ కారణంగా ప్రపంచ పీడిత ప్రజలు ఆకలి తీర్చుకోలేనంత అతి తక్కువ వేతనాలతో, దుర్భరమైన స్థితిలో జీవిస్తున్నారు.

'ప్రపంచీకరణ'లో రెండవ అంశం– సామ్రాజ్యవాదులు తమ మార్కెట్లను దూకుడుగా విస్తరించడం, వెనుకబడిన దేశాలపై, పలు మాజీ సోషలిస్టు దేశాలపై సైతం అదుపును బలోపేతం చేయడం. సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం పతనం తర్వాత మూడవ ప్రపంచమంతటా ఉన్న దాని మార్కెట్లను పాశ్చాత్య, జపాన్ సామ్రాజ్యవాదులు ఆక్రమించారు. మాజీ సోవియట్ యూనియన్ మార్కెట్ల తో పాటు, తూర్పు యూరప్ కూడా వారికి మార్కెట్‌ను కల్పించింది. చైనాలో సోషలిస్టు ప్రభుత్వం కుప్పకూలడం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం వెనుకపట్టు పట్టడంతో చైనా మార్కెట్లు సామ్రాజ్యవాద దోపిడీకి తెరవబడ్డాయి. ప్రపంచంలోని వెనుకబడిన దేశాలపై ఆధిపత్యం–పెత్తనం చెలాయించేందుకు దూకుడుతనంతో కూడిన విధానం అవలంబించింది. ఫలితంగా 'ప్రపంచీకరణ' పేరుతో ఎంఎన్‌సీ–టీఎన్‌సీలు వెనుకబడిన దేశాలలో పెద్దెత్తున ప్రైవేటు పరిశ్రమలను, పబ్లిక్ రంగంలోని పరిశ్రమలను, ద్రవ్య సంస్థలను, బ్యాంకింగ్, బీమా రంగాలను, చిన్న తరహా పరిశ్రమలను, వాటి ప్రకృతి వనరులను మరియు మైనింగ్‌తో పాటు వ్యవసాయాన్ని సైతం ఆవురావురుమంటూ మింగివేసాయి.

సామ్రాజ్యవాద అణచివేతకు గురవుతున్న దేశాలలో పారిశ్రామిక కార్మికవర్గపు అపారమైన పెరుగుదల నయా ఉదారవాద యుగంలో అత్యంత ముఖ్యమైన మార్పు. పెట్టుబడిదారీ విధాన చరిత్రలో జరిగిన

అత్యంత ముఖ్యమైన పరిణామాలలో ఒకటి. వెనుకబడిన దేశాలలో కార్మికవర్గం పెరగడం, సామ్రాజ్యవాద దేశాలలో పీడిత దేశాల నుంచి వలస వచ్చిన వారితో కార్మికవర్గం పెరగడం, దాదాపుగా అన్ని దేశాలలోనూ మహిళలు వేతన శ్రమలోకి రావడం మొదలైన మార్పులు ఇందులో భాగంగా జరిగాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకించి వెనుకబడిన దేశాలలో ఇంతకంటే ఎన్నో రెట్లు అధికంగా నిరుద్యోగ–చిరుద్యోగ/అసంఘటిత రిజర్వు సైన్యం ఉంది. వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలు నయావలస తరహా దోపిడీ కొనసాగుతున్న అర్ధవలస సంబంధాలను బద్దలు చేయకుండా ఈ స్థితిలో మార్పు రావడం అసాధ్యం.

ప్రపంచీకరణ విధానాలు సామ్రాజ్యవాదులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ వ్యాపారం మరింత వక్రంగా మారాయి. ఇది సంపదను కనిపించని మార్గాలలో భారీయెత్తున సామ్రాజ్యవాద దేశాలకు తరలిపోయేందుకు, ద్రవ్య మార్కెట్లలో పెద్దెత్తున అవకతవకలు సాగించడం ద్వారా అంతర్జాతీయ సట్టా వ్యాపారులకు భారీ లాభాలు చేకూరేందుకు, అదే సమయంలో డాలరేతర కరెన్సీల ప్రత్యేకించి వెనుకబడిన దేశాల కరెన్సీల అవమూల్యానికీ (డీవాల్యేషన్), స్టాక్ మార్కెట్ల విధ్వంసానికీ దారితీసింది. సామ్రాజ్యవాద–పెట్టుబడిదారీ వ్యవస్థలో నిజానికి ఈ ప్రపంచీకరణ కాలంలో ప్రపంచీకరణ విధానాలు నాణేనికి ఒక వైపు మాత్రమే. సామ్రాజ్యవాదులు తమ ప్రయోజనాలను ప్రత్యేకించి తమ మార్కెట్లను, సూపర్ లాభాలను పరిరక్షించుకోవడం కోసం 'రక్షణ విధానాలను' (ప్రొటెక్షనిజం) అవలంబించారు. పడిపోతున్న అభివృద్ధి రేటు, అధికోత్పత్తి సంక్షోభం, పతాక స్థాయికి చేరిన నిరుద్యోగం వంటి దీర్ఘకాల సమస్యల వల్ల సామ్రాజ్యవాద అంతర్జాతీయ గుత్తసంస్థల మధ్య నిరంతరం పెద్దెత్తున సాగుతున్న గొంతులు కోసుకునే పోటీ నానాటికీ తీవ్రతరమవుతూ వచ్చింది. వాటి మధ్య జరిగే ఎలాంటి ఒప్పందాలైనా తాత్కాలికంగా ఉపశమనం కలిగించాయే తప్ప సమస్యను పరిష్కరించలేదు. యుద్ధాలు,వ్యాపార యుద్ధాలు,కరెన్సీయుద్ధాలునిరంతరం కొనసాగుతున్నాయి.ప్రపంచీకరణ విధానాల వల్ల సామాజిక ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయి.

ఆర్థిక రంగం బతికిబట్ట కట్టాలంటే ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టి ద్రవ్య పెట్టుబడిని సంతృప్తిపరచడం కోసం రాజ్యం ఫాసిస్టుగా మారింది. జీవనాధారాల కొరకు, హక్కుల కొరకు పోరాడే పీడిత జాతులపై, ప్రజలపై అన్ని దేశాలలో పాలకులు ఫాసిస్టు నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. దీంతో సామ్రాజ్యవాదానికీ, పీడిత జాతులకూ–పీడిత ప్రజలకూ మధ్య, పెట్టుబడికీ శ్రమకూ మధ్య, సామ్రాజ్యవాద దేశాల మధ్య మౌలిక వైరుధ్యాలు తీవ్రమయ్యాయి. ఫలితంగా తిరిగి సామ్రాజ్యవాదులు కోలుకోలేని సంక్షోభంలో కూరుకుపోయారు.

కామ్రేడ్ లెనిన్ చెప్పినట్టుగా, సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ. అలాగే అది పెట్టుబడిదారీ విధానపు అంతిమ దశ. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గురించి రివిజనిస్టు, సంస్కరణవాద ధోరణులు అతిగా వక్రీకరించి చెబుతున్నట్టుగా గుత్త పెట్టుబడిదారీ విధానపు లక్షణాలలో మార్పు కనబడదు. కానీ అందులో కమ్యూనికేషన్, సమాచార, సాంకేతికతా (టెక్నొలాజికల్) రంగాలలోనే కాకుండా, అన్ని రంగాలలో కూడా చెప్పుకోదగ్గ పరిణామాలు జరిగాయన్నది వాస్తవం. ఈ పరిణామాల ప్రభావం ఆర్థిక వ్యవస్థ మీద ఉంది. అయితే పెట్టుబడిదారీ విధానం స్వభావంలో కానీ సామ్రాజ్యవాద ప్రపంచ వ్యవస్థ స్వభావంలో కానీ, వర్గపోరాట స్వభావంలో కానీ ఎటువంటి మౌలిక మార్పు రాలేదు.

లెనిన్ చెప్పినట్లుగా, పోటీ ఎల్లప్పుడూ గుత్తాధిపత్యానికి దారితీస్తుంది. కొన్ని పెద్ద శక్తులు అనివార్యంగా చిన్న శక్తులను విలీనాల, కబ్జాల ద్వారా తినివేస్తాయి. కొంతకాలం గడిచిన తర్వాత ఏ మార్కెట్ రంగం అయినా (ఎక్కడ అత్యధిక స్థాయి క్రమబద్ధీకరణ సంభవిస్తుందో కనీసం అక్కడైనా) అంతిమంగా కొన్ని బడా శక్తులు గుత్తశక్తులుగా మారతాయి.

ఒక మార్కెట్ రంగంలోని బడా కంపెనీల మధ్య సైతం నిర్దాక్షిణ్యమైన పోటీ ప్రతి రోజు 24 గంటలు, ప్రతి సంవత్సరం 365 రోజులు ఉంటుంది. అవి "నేను నిన్ను చంపకపోతే, నీవు నన్ను చంపుతావు" అనే విషచక్రంలో ఉంటాయి. అందువల్ల, ఏ కంపెనీలు మరింత విజయవంతంగా ఖర్చులపై కోత విధిస్తాయో (ఉద్యోగుల సంఖ్యను, వారి వేతనాలను తగ్గించడం ద్వారా) మరియు సామర్థ్యాన్ని పెంచడం ద్వారా (తాజా టెక్నాలజీ అభివృద్ధిని/వినియోగాన్ని వేగంగా అమలులోకి తేవడంద్వారా) అవే విజయవంతంగా మరింత పెట్టుబడిని సంచయనం చేయగలుగుతాయి. ఆ తర్వాత ఈ పెట్టుబడిని పోటీ పడే కంపెనీలను కూకటివేళ్లతో పెకిలించేందుకు వాటికి వ్యతిరేకంగా ఉపయోగిస్తాయి, వివిధ మార్కెట్ జిత్తులను అవలంభించడం ద్వారా అతిపెద్ద గుత్తకంపెనీలుగా మారతాయి. చివరికి ఆ నిర్దిష్ట మార్కెట్ రంగంలో విలీనాల–కబ్జాల రూపంలో కన్సాలిడేషన్ జరుగుతుంది. కన్సాలిడేషన్ (విలీనాల–కబ్జాల)లో భాగంగా బలమైన కంపెనీ బలహీనమైన కంపెనీని దెబ్బతీసి పోటీలో మింగివేస్తుంది.

పాశ్చాత్య ద్రవ్య పెట్టుబడిదారులు ప్రతీ మార్కెట్ రంగంలోనూ ఉన్నత స్థాయి ఆధునీకరణను అభివృద్ధి చేసారు. వారు మార్కెట్‌లోని అన్ని రంగాలను ఆధునీకరించడమే కాకుండా వాటిని నియంత్రించడం కోసం కేంద్రీకరిస్తున్నారు. అదే సమయంలో, వారి

టెక్నలాజికల్, ఫైనాన్సియల్ ఆధిపత్యం కూడా పెరుగుతూ ఉంది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో వృద్ధికీ, అభివృద్ధికీ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కీలకమైన చోదకశక్తిగా పనిచేస్తున్నది. ఈ దశాబ్దంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రాముఖ్యత ఎలా పెరుగుతూ వచ్చిందో అదే విధంగా టెక్ అండ్ డిజిటిల్ ఎంఎన్‌సీల ప్రాముఖ్యత, వీటితో పాటు ఇంటర్నెట్ ప్లాట్‌ఫారములు, ఈ-కామర్స్, డిజిటిల్ కంటెంట్ ఫర్మ్‌ల ప్రాముఖ్యత కూడా వేగంగా పెరుగుతూ వచ్చింది.

గుత్తసంస్థల విలీనం లేదా కబ్జాల వల్ల అంతర్జాతీయ, ఖండాంతర గుత్తసంస్థల సంఖ్య పెరగడంతో కేంద్రీకరణ తీవ్రమైంది. వేళ్లమీద లెక్కపెట్టగలిగిన కొన్ని గుత్తసంస్థలు యావత్తు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అదుపు చేస్తున్నాయి. ఈ భారీ గుత్తసంస్థల మధ్య పోటీ మరింత వేగవంతమైంది.

ప్రపంచీకరణ కాలంలో సామ్రాజ్యవాద అంతర్జాతీయ గుత్తసంస్థలు తమ ఉత్పత్తి కార్యకలాపాలలో ముందుకు తెచ్చిన ముఖ్యమైన పద్ధతులు ఇవి: 1. వర్టికల్ ఇంటెగ్రేషన్ పద్ధతి. ఇందులో కేంద్రీకృత అదుపుతో వివిధ దేశాలలో వివిధ విడి భాగాలు తయారు చేస్తారు. 2. హారిజాంటల్ ఇంటెగ్రేషన్ పద్ధతి. ఇందులో ఒకే ఉత్పత్తిని వివిధ దేశాలలో ఏక కాలంలో ఉత్పత్తి చేస్తారు. ఈ పద్ధతిలో ఒక దేశంలో ఫాక్టరీని మూసివేసి తమ అవసరాన్ని బట్టి మరో దేశంలో కొనసాగిస్తారు. ఒకే వస్తువును వివిధ దేశాలలో ఉత్పత్తి చేసే ఈ సౌకర్యం వల్ల ఒక దేశం నుంచి మరో దేశానికి ఎగుమతి చేసి భారీగా లాభాలు చేసుకోవచ్చు. దీన్ని ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్ అని అంటారు. కరెన్సీ మారక రేట్లపై ఆధారపడి ఎంఎన్‌సీలు తమ ఉత్పత్తులను వివిధ దేశాలలో ఉన్న తమ స్వంత పరిశ్రమలకు ఎగుమతి చేస్తాయి. వివిధ దేశాలలో తమ అధీనంలో వుండే అనుబంధ పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా బహుళ జాతి సంస్థలు ఈ పద్ధతిని అమలు చేయగలుగుతున్నాయి. 3. సబ్-కాంట్రాక్టింగ్ పద్ధతి. ఇందులో విడి భాగాల తయారీ, ఇతర కార్యకలాపాలు తమ స్వంత ఫ్యాక్టరీలలో కాకుండా స్థానిక తయారీదారులకు (వివిధ అనుబంధ పరిశ్రమలకు) కాంట్రాక్ట్‌కు ఇస్తారు. 4. దళారీ బూర్జువా వర్గంతో జాయింట్ వెంచర్లు నెలకొల్పడం. ఎంఎన్‌సీలే ఈ జాయింట్ వెంచర్‌లను అదుపు చేస్తాయి. అది సబ్‌కాంట్రాక్ట్ అయినా, జాయింట్ వెంచర్ అయినా విదేశీ పెట్టుబడి అవలంభించే వ్యూహం ఏమంటే దేశీయంగా నెలకొల్పిన కంపెనీల వద్ద నుంచి సరుకులు కొనుగోలు చేయడం, వాటికి తమ ట్రేడ్ మార్క్ వేసి అమ్ముకోవడం. 5. స్థానిక పరిశ్రమలను కొనుగోలు చేయడం. ఇది ఎంఎన్‌సీల దోపిడీ కొనసాగించడానికి మరో ముఖ్యమైన పద్ధతి. వీటినే టేక్ ఓవర్‌లని కూడా అంటున్నారు. ఈ టేక్ ఓవర్‌లలో తాజా పెట్టుబడి ఉండదు. ఉనికిలో ఉన్న ఫ్యాక్టరీల యాజమాన్యంలో మార్పు మాత్రమే ఉంటుంది. దీంతో స్థానిక కంపెనీల మార్కెట్ కూడా టీఎన్‌సీల చేతుల్లోకి పోతుంది. ఏ దేశ మార్కెట్‌లోకైనా ప్రవేశించడానికి ఇది అత్యంత భద్రమైన, తేలికైన మార్గం. మార్కెట్‌లో లభ్యమయిన వాటా మీద ఆధారపడి అది తన ప్రపంచ బ్రాండ్‌తో యావత్తు జాతీయ మార్కెట్‌నూ స్వాధీనం చేసుకుంటుంది.

## ప్రపంచ ద్రవ్య పెట్టుబడి - దాని వివిధ రూపాలు:

ద్రవ్య పెట్టుబడి అంటే డబ్బు ద్వారా డబ్బు సంపాదించడం. ద్రవ్య పెట్టుబడి స్వభావ రీత్యా రెండు రకాలు: ఈసీఎం (ఈక్విటీ కాపిటల్ మార్కెట్స్-ఈక్విటీ పెట్టుబడి మార్కెట్లు), డీసీఎం (డెట్ కాపిటల్ మార్కెట్స్-రుణ పెట్టుబడి మార్కెట్లు). ఈక్విటీ వాటాలను (ఒక కంపెనీ ఆపరేషన్స్‌లో పెట్టుబడిని మదుపు పెట్టడం ద్వారా అందులోని వాటాలను/షేర్లను కొనుగోలు చేయడం) కొనుగోలు చేసే ఏ పెట్టుబడి మదుపు అయినా, పూర్తిగా షేర్ మార్కెట్‌లోకి పోయే ఏ పెట్టుబడి మదుపు అయినా ఈక్విటీ మదుపు అవుతుంది. పైన పేర్కొన్న మదుపుల కిందికి రాని ఏ పెట్టుబడి అయినా రుణ పెట్టుబడి అవుతుంది. ఈసీఎంకు గానీ, డీసీఎంకు గానీ రెండింటికీ మూడు రూపాలు (ఫార్మేట్స్) ఉంటాయి: ఇన్‌బౌండ్, ఔట్‌బౌండ్, క్రాస్-బార్డర్. ఇన్‌బౌండ్ ఈసీఎం/డీసీఎం అంటే పెట్టుబడి విదేశీ పెట్టుబడిదారుల నుంచి దేశంలోకి వస్తుందని అర్థం. ఔట్‌బౌండ్ ఈసీఎం/డీసీఎం అంటే పెట్టుబడి దేశం నుంచి విదేశాలకు వెళుతుందని అర్థం. క్రాస్-బార్డర్ ఈసీఎం/డీసీఎం అంటే పెట్టుబడి ఒక ఖండం నుంచి మరో ఖండానికి లేదా కొన్ని దేశాల మధ్య తిరుగుతుందని అర్థం.

అయితే ద్రవ్య పెట్టుబడిదారులు “నూతన ఫైనాన్సింగ్ శైలి”ని ప్రవేశపెట్టినప్పుడల్లా నూతన ద్రవ్య పెట్టుబడి రూపాలు ముందుకు వస్తున్నాయి. ప్రధాన ద్రవ్య పెట్టుబడి రూపాలు ఇవి:

**ఎఫ్‌డీఐ, ఎఫ్ఐఐ, ఎఫ్‌పీఐ:** ఎఫ్‌డీఐ (విదేశీ ప్రత్యక్ష మదుపు) మరియు ఎఫ్ఐఐ (విదేశీ సంస్థాగత మదుపులు. వీటిని ఎఫ్‌పీఐ-విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపులు అని కూడా పిలుస్తారు) మదుపులు ఇన్‌బౌండ్ ఫార్మేట్‌లో భాగమే. ఎఫ్‌డీఐ మదుపులు ఈసీఎం మరియు డీసీఎం - రెండు ఫార్మేట్లలోనూ వస్తుంది. అయితే ఎఫ్ఐఐ పూర్తిగా ఈసీఎం ఫార్మేట్‌లోనే ఉంటుంది. ఎఫ్ఐఐ మదుపులను కంపెనీలకు రుణాలుగా ఇవ్వడం గానీ, షేర్ మార్కెట్‌లో మదుపు పెట్టడం గానీ, ఎఫ్‌డీఐ లాగా కంపెనీల కార్యకలాపాలలోకి నేరుగా ప్రవేశించడం గానీ ఉండదు.

ఈ ద్రవ్య పెట్టుబడి సంస్థలు ఇంకా హెడ్జ్ ఫండ్స్, ప్రైవేట్ ఈక్విటీ, పెన్షన్ ఫండ్స్, సార్వభౌమ ఆస్తి నిధులు (SovereignWealthFunds)(SWF)), మ్యూచువల్ ఫండ్స్, భీమా కంపెనీలు మరియు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు మొదలైన

రూపాలలో ఉన్నాయి. ఇవి ఒక కంపెనీలో మదుపుపెట్టేందుకు లేదా దానిని టేక్ ఓవర్ చేసేందుకు ఐక్యమవుతాయి.

**ప్రధాన ధోరణిగా మారిన ద్రవ్య వ్యాపారం:**

ప్రపంచీకరణ కాలంలో అంతర్జాతీయ ద్రవ్య రంగంలో పెను మార్పులు వచ్చాయి. ప్రపంచ ద్రవ్య మార్కెట్లు వేగంగా వృద్ధి చెందాయి. సంచయనం అయిన అదనపు విలువలో అత్యధిక భాగం స్పెక్యులేషన్, అనుత్పాదక రంగాలలోకి వెళ్లింది. అంతర్జాతీయ మార్కెట్ అంటే సరుకుల, సేవల మార్కెట్ కాక, ప్రధానంగా షేర్‌లు, బాండులు, సెక్యూరిటీలు, కరెన్సీ మారకం, ఫ్యుచర్స్ మొదలయిన వాటితో కూడిన మార్కెట్టుగా మారిపోయింది.

ఎంఎన్‌సీల ద్రవ్య లావాదేవీలలో 90 శాతం వాటి ఆర్థిక అవసరాల కోసం కాకుండా స్పెక్యులేటివ్ వ్యాపారంతో ముడిపడి ఉన్నాయి. ఈ స్పెక్యులేటివ్ వ్యాపార వికాసం అమెరికాలో, ఐరోపాలో, జపాన్‌లో ప్రారంభమై 1980 నుంచి వెనుకబడిన దేశాలకు విస్తరించింది. 'హాట్ మనీ'గా కూడా పిలువబడే ఈ స్పెక్యులేటివ్ పెట్టుబడి వెనుకబడిన దేశాలలో ఉత్పాదక రంగంలోని నూతన పారిశ్రామిక సంస్థలలో ప్రాథమికంగా తాత్కాలికంగా స్వల్పకాలిక పునాదిపై తాజా పెట్టుబడిగా అంటే ఎఫ్‌డిఐగా కాకుండా సెకండరీ మార్కెట్‌లలో షేర్‌ల, బాండుల కొనుగోళ్లు-అమ్మకాలు చేసే స్పెక్యులేషన్‌గా, విదేశీ పెట్టుబడిగా వెళ్లింది. ఈ దేశాల పెట్టుబడి మార్కెట్‌లోకి స్వేచ్ఛగా ప్రవేశించింది. మరింత వేగంగా లాభాలు సంపాదించే అన్వేషణలో భాగంగా లాభం పొందిన తక్షణమే అక్కడి నుంచి వెనక్కు వచ్చి లాభాలకు అవకాశముండే ఒక పెట్టుబడి మార్కెట్ నుంచి మరో మార్కెట్‌కు, ఒక దేశం నుంచి మరో దేశానికీ రాత్రికి రాత్రి అది పరుగు పెట్టింది. అది కాపిటల్ మార్కెట్‌లోకి రావడం మరియు హఠాత్తుగా వెనక్కు తగ్గడం వల్ల ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తమయ్యాయి. అది భారీ అమ్మకాల ద్వారా ఆ దేశాల కరెన్సీల విలువలను తీవ్రంగా పడగొట్టింది. 1990ల చివరిలో యావత్తు ఆగ్నేయాసియాలో సంక్షోభమూ, 1994లో మెక్సికో సంక్షోభం అంతర్జాతీయ కరెన్సీలను తలకిందులు చేయడం వల్లను, స్టాక్ బ్రోకర్‌లు అవినీతికి పాల్పడినందువల్లను ఏర్పడినవే. అమెరికాలో జంక్ బాండ్‌లు ఈ స్పెక్యులేటివ్ వ్యాపారపు అత్యంత అసహ్యకరమైన రూపాన్ని వెల్లడించాయి. ఈ బాండ్‌లతో లాభాల కోసం ఫ్యాక్టరీల కొనుగోళ్లు-అమ్మకాలూ చేసారు. సరళీకరణ, ప్రపంచీకరణలను ప్రోత్సహించేది ఈ అంతర్జాతీయ ద్రవ్య దొంగలు, బ్రోకర్‌లే.

ఎఫ్‌డీఐ అంటే 'ఒక దేశ సంస్థను తమ చేతులలో ఉంచుకోవడం లేదా దానిపై ప్రభావవంతమైన మేనేజ్‌మెంట్ కంట్రోల్ నెలకొల్పుకోవడం ద్వారా సూపర్ లాభాలను ఆర్జించే లక్ష్యంతో పెట్టే పెట్టుబడి'. ఎంఎన్‌సీల లక్ష్యాన్ని బట్టి ఎఫ్‌డిఐ నాలుగు రకాలుగా ఉంది. మొదటిది, 'సామర్థ్యాన్ని కోరుకునే' (Efficiencyseeking) ఎఫ్‌డీఐ. సామర్థ్యం అంటే ఖర్చులు తగ్గించడం, ముఖ్యంగా శ్రమ ఖర్చు తగ్గించడం. రెండోది, 'మార్కెట్‌పై ఆధిపత్యాన్ని కోరుకునే' (Marketseeking) ఎఫ్‌డీఐ. నయాఉదారవాద ప్రపంచీకరణకు ముందు కాలంలో ఈ రకమైన ఎఫ్‌డీఐయే ప్రధాన రూపంగా ఉన్నది. రక్షణవాదం కారణంగా టీఎన్‌సీలు ఉత్పత్తిని మార్కెట్‌లకు సన్నిహితంగా తీసుకువెళ్లాయి. అమెరికాలో జపాన్, ఐరోపా యాజమాన్యంలో వున్న కారు పరిశ్రమలలో ఇప్పటికీ ఇది కనిపిస్తుంది. ఈ రకమైన ఎఫ్‌డీఐ ఇప్పటికీ ముఖ్యమైనదిగానే ఉంది. 'సామర్థ్యాన్ని కోరుకునే' ఎఫ్‌డీఐ మాదిరిగా 'మార్కెట్‌పై ఆధిపత్యాన్ని కోరుకునే' ఎఫ్‌డీఐ ఉత్పత్తి ప్రక్రియలను విభజించదు. ఎఫ్‌డీఐని మదుపుపెట్టిన దేశంలోనే తిరిగి మదుపుపెడుతుంది. సరుకులకు ముఖ్యమైన మార్కెట్‌లు చాలా వరకు సామ్రాజ్యవాద దేశాలలోనే ఉండడం వల్ల 'మార్కెట్‌పై ఆధిపత్యాన్ని కోరుకునే' ఎఫ్‌డీఐపై సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడుల ఆధిపత్యం ఉంటుంది లేదా అంతర్జాతీయ ఉత్పత్తిపై ఆధారపడిన వ్యాపారం సవరాన స్థాంఎలో ప్రధానంగా సామ్రాజ్యవాద-పెట్టుబడిదారీ దేశాల మధ్య జరుగుతుంది. మూడవది 'వనరులపై (రిసోర్స్‌లపై) ఆధిపత్యం కోరుకునే' (Resource seeking) ఎఫ్‌డీఐ. ఇది ప్రధానంగా హైడ్రోకార్బన్‌లు, ఖనిజాల వంటి మైనింగ్ పరిశ్రమలలో, ఆహార పదార్థాలు, అలంకరణ సామగ్రిలో వాడే పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తులలో విదేశీ పెట్టుబడిని సూచిస్తుంది. ఎఫ్‌డీఐ నాలుగవ రూపం 'సాంకేతిక పరిజ్ఞానంపై ఆధిపత్యాన్ని కోరుకునేది' (technology seekingFDI). ఇది వేరే దేశంలో శాస్త్రీయ, లేదా సాంకేతిక జ్ఞానాన్ని పొందాలని చూస్తుంది. పేద దేశాలలో ఈ రకమైన ఎఫ్‌డీఐ అరుదు.

1983-1990 మధ్య కాలంలో ఎఫ్‌డిఐ భారీగా పెరిగింది. అది ప్రపంచ ఉత్పత్తి కంటే నాలుగు రెట్లు, ప్రపంచ వ్యాపారం కంటే మూడు రెట్లు వేగంగా పెరిగింది. 1990 చివరి నాటికి అది 1.5 ట్రిలియన్ డాలర్‌లకు చేరుకుంది. 2001-2012 మధ్య కాలంలో వెనుకబడిన దేశాలు 464 బిలియన్ డాలర్‌ల ఎఫ్‌డీఐని, సామ్రాజ్యవాద-పెట్టుబడిదారీ దేశాలు 609 బిలియన్ డాలర్‌ల ఎఫ్‌డీఐని పొందాయి. 2013లో ప్రపంచవ్యాప్తంగా ఎఫ్‌డీఐలో 61 శాతం వెనుకబడిన దేశాలలోకి వచ్చింది. ఇది 2006లో 33 శాతం, 2010లో 51 శాతంగా ఉండింది. 2010-2012 మధ్య కాలంలో తయారీ రంగంలో ఎఫ్‌డీఐ ప్రవాహం సామ్రాజ్యవాద-పెట్టుబడిదారీ దేశాలలో 145 బిలియన్ డాలర్‌లుగా ఉండగా,

వెనుకబడిన దేశాలలో దీనిని మించిపోయి 151 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అలాగే సామ్రాజ్యవాద దేశాలలో ద్రవ్య వ్యాపార కార్యకలాపాలలో 2001–2012 మధ్య కాలంలో 1.37 ట్రిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ ప్రవహించింది. ఆ దేశాలలోకి వచ్చే తయారీ రంగ ఎఫ్‌డీఐకి ఇది రెండు రెట్లు.

ముఖ్యమైన విషయం ఏమిటంటే, సామ్రాజ్యవాద దేశాల మధ్య ఎఫ్‌డీఐ ప్రవాహం చాలా వరకు విలీనాల–కబ్జాల (ఎం అండ్ ఎ) రూపంలో ఉన్నది. ఎంఅండ్ఎ ఎఫ్‌డీఐ పెట్టుబడి కేంద్రీకరణ వేగవంతం కావడాన్ని ప్రతిబింబిస్తుంది.

బ్యాంకులు సంపదలను పోగు చేసుకోవడం, అక్రమంగా సంపాదించడం తప్ప వాటిలో ఏ ఒక్కటీ సరుకును ఉత్పత్తి చేయవు. అవి రుణాలు ఇవ్వడం ద్వారా, పెట్టుబడులు పెట్టడం ద్వారా, హెడ్జ్ ఫండ్స్‌లో, ఫ్యూచర్ మార్కెట్‌లలో భాగస్వామ్యం వహించడం ద్వారా, ప్రైవేట్ కాపిటల్‌ను నిర్వహించడం మొదలైన అనేక పద్ధతుల ద్వారా మరియు పరోక్షంగా తాము ఫైనాన్స్ చేసే టీఎన్‌సీల ద్వారా వెనుకబడిన దేశాలపై గట్టి పట్టు సాధిస్తుంటాయి.

ప్రపంచ సంక్షోభానికి ముందు సామ్రాజ్యవాద–పెట్టుబడిదారీ దేశాలలోకి భారీగా ఎండ్ఎ ఎఫ్‌డీఐ ప్రవాహాలు రావడం, ద్రవ్య రంగంలో, యావత్తు పారిశ్రామిక రంగాలలో తక్కువ వేతనాలున్న దేశాలకు ఉత్పత్తి క్రమాలను బదిలీ చేయడం, కొనసాగడం టీఎన్‌సీలలో కేంద్రీకరణ, గుత్తాధిపత్యాల క్రమాన్ని ప్రతిబింబిస్తున్నది. ఈ వైవిధ్యపూరిత క్రమాన్నంతటినీ కలిపి ఎఫ్‌డిఐగా చెబుతారు. అందువల్ల ఎఫ్‌డీఐ గణాంకాలలో మూడు పూర్తి విభిన్నమైన ధోరణులు విలీనమై ఉంటాయి: 1) సామ్రాజ్యవాద బ్యాంకు పెట్టుబడుల, ద్రవ్య పెట్టుబడుల కేంద్రీకరణ, 2) సామ్రాజ్యవాద పారిశ్రామిక పెట్టుబడులను, వాణిజ్య పెట్టుబడులను కలిగి వున్న అత్యధిక ప్రముఖ సంస్థలు వాస్తవిక ఉత్పత్తిని సుదూర వెనుకబడిన దేశాలలోని అనుబంధ కంపెనీలలోని కార్మికుల ద్వారా కొనసాగించే ఒక కేంద్రీకరణ క్రమం, 3) ఉత్పత్తి క్రమాలు పతనమయ్యే ఒక క్రమం, అత్యధిక శ్రమ దోపిడీని సాగించే అన్వేషణలో భాగంగా అవి వెనుకబడిన దేశాలకు తరలి వెళ్లడం.

ఎఫ్‌డీఐ ఆదాయంలో మూడు భాగాలు ఉంటాయి: విదేశాల్లో పెట్టిన మదుపుపై తమ దేశానికి పంపిన (రిపాట్రియేటెడ్) లాభాలు, స్టాక్ హోల్డర్లకు పంపిణీ చేయని (రిటెయిన్డ్) లాభాలు, మాతృసంస్థ అనుబంధ సంస్థలకు ఇచ్చిన రుణాలపై వడ్డీ చెల్లింపులు.

నయా ఉదారవాద దశలో వెనుకబడిన దేశాల శ్రమశక్తి వృద్ధి చెందింది. 1980–2003 మధ్య ఎగుమతి–సామర్థ్యం గల ప్రపంచ శ్రమశక్తి (export weighted global labor force) నాలుగు రెట్లు పెరిగిందంటూ ఐఎంఎఫ్ పేర్కొంది. ప్రపంచంలో 'ఎకనామికల్లీ ఆక్టివ్ పాపులేషన్' (ఈఎపి) 1980లో 1.9 బిలియన్‌ల నుంచి 2006లో 3.1 బిలియన్‌లకు 63 శాతం పెరిగింది. ఈ పెరుగుదల దాదాపుగా వెనుకబడిన దేశాలలో జరిగింది.

నూతన సహస్రాబ్దిలోని మొదటి ఐదు సంవత్సరాలలో వెనుకబడిన దేశాల పారిశ్రామిక ఉపాధిలో సాపేక్షిక (పెరుగుతున్న శ్రామికులతో పోల్చితే) స్తబ్దత కొనసాగింది. 2006లో ఐఎల్ఒ ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్దెత్తున ఆర్థిక వృద్ధి జరిగినప్పటికీ ఉద్యోగాల మార్కెట్లలోకి ప్రవేశిస్తున్న వారికి నూతన ఉద్యోగాలను కల్పించడంలో అది విఫలమవుతూ ఉంది. పెరుగుతున్న శ్రామికులను ఇముడ్చుకోవడంలో వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలు మరింత అసమర్థంగా ఉన్నాయి. దాంతో భారీ వ్యవస్థీకృత నిరుద్యోగం, పేదరికం పెరిగాయి. ఎంతో కొంత పని దొరికిన వారికి వేతనాలు బాగా తగ్గాయి.

### ప్రపంచ ద్రవ్య పెట్టుబడి కలిగిస్తున్న వినాశకర ప్రభావాలు:

ద్రవ్య పెట్టుబడిదారులకు తాము మదుపుపెడుతున్న ఒక ఉత్పత్తి లేదా సర్వీసు మానవులపై లేదా పర్యావరణంపై ఎటువంటి నెగటివ్ ప్రభావం వేస్తుందనేదానితో ఎటువంటి ఆందోళనా లేదు. వారు యుద్ధాలకు (ప్రపంచ యుద్ధం–1, ప్రపంచ యుద్ధం–2 – రెండింటికీ) మదుపుపెట్టారు, భారీగా మానవుల ప్రాణాలను ఫణంగా పెట్టి బిలియన్ డాలర్ల లాభాలను ఆర్జించారు. వారు ఆయుధాల (మరియు సామూహిక మానవహనన ఆయుధాల) పరిశ్రమకు మదుపుపెట్టడం కొనసాగుతున్నది. వారు జూద పరిశ్రమలో, మద్య పరిశ్రమలో సైతం మదుపుపెడుతున్నారు. పెట్టుబడిదారులు పలు రంగాలలో సమీప భవిష్యత్తులో ముఖ్యంగా మెజారిటీ ప్రజలకు వినాశనాన్ని కొనితెచ్చే తీవ్ర సంక్షోభాలను సృష్టించారు: ఆర్థిక సంక్షోభం,ఉపాధిసంక్షోభం,పర్యావరణ/జీవావరణ సంక్షోభం,ఇంధన (ఎనెర్జీ) సంక్షోభం, బలవంతపు వలస జనాభా సంక్షోభం, సామాజిక–సాంస్కృతిక సంక్షోభం, రాజకీయ–సైనిక సంక్షోభం. ద్రవ్య పెట్టుబడి(పారిశ్రామిక పెట్టుబడితో పాటు)తో ఏర్పడిన ముఖ్యమైన నెగటివ్ ప్రభావాలను పరిశీలిస్తే – పెట్టుబడిదారులు మాత్రమే వృద్ధిని, అభివృద్ధిని తీసుకొస్తారంటూ వారు చేస్తున్న దుష్ప్రచారపు డొల్లతనం బహిర్గతం అవుతుంది.

(భారత దేశం ఉత్పత్తి సంబంధాలలో మార్పులు–మన రాజకీయ కార్యక్రమం – జనవరి, 2021 కేంద్ర కమిటీ విడుదల చేసిన డాక్యుమెంట్ నుండి సంక్షిప్తం చేయబడినది.)

**నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.**

# సుప్రీం కోర్టు తీర్పు అన్యాయమైనది

**హిమాంశుకుమార్**

14 జూలై నాడు దేశ సర్వోన్నత న్యాయస్థానం వినిపించిన తన తీర్పులో 16 మంది ఆదివాసుల హత్య విషయంలో నేను వేసిన కేసు అసత్యమైది అంటూ రూ. 5 లక్షల జుర్మానా చెల్లించాలనీ, నాపై సెక్షన్ 211 ప్రకారం కేసు నడిపించాలనీ నాకు మావోయిస్టులతో సంబంధాలు న్నాయనే విషయంపై సీబీఐ దర్యాప్తు చేయాలనీ ఆదేశించింది.

సుప్రీం కోర్టు తీర్పుపై నేను చెప్పదలచుకున్నదేమంటే, నేను వేసిన కేసు అబద్ధమనీ తీర్పును ఇవ్వడం తప్పుడు తీర్పు అవుతుంది. ఎందుకంటే, ఈ విషయంలో సుప్రీం కోర్టు ఎలాంటి దర్యాప్తు జరుపలేదు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో గల గొంపాడు గ్రామంలో 2009లో 16 మంది ఆదివాసులను పోలీసులు, అర్ధ సైనిక బలగాలు హత్య చేశాయి. చనిపోయిన వారిలో మహిళలు, పిల్లలు, వృద్ధులున్నారు. పోలీసులు ఒక యేణ్ణర్ధం పిల్లాడి వేళ్లు నరికారు.

సుప్రీంకోర్టు తన తీర్పులో నేను మావోయిస్టులకు మద్దతు తెలుపడానికే ఈ కేసును వేశానంది. కానీ నాకు అర్థం కాని విషయమేమంటే, పీడితులకు సుప్రీంకోర్టు న్యాయంచేస్తే మావోయిస్టులకు పోయేదేముంది? న్యాయం ఆశించే తన లాంటి వాడిపైనే జుర్మానా విధిస్తే దేశానికి ఏం మేలు జరుగుతుంది?

నేను ఏదో ఈ ఒక్క కేసునే కోర్టుకు తీసుకువెళ్లలేదు. ఇప్పటివరకు నేను పోలీసులచే అత్యాచారానికి, హత్యలకు, అపహరణలకు, దోపిడికి గురైన 519 కేసులను సుప్రీంకోర్టు ముందుకు తీసుకుపోయాను. నేను తీసుకువెళ్లిన ప్రతి కేసూ వాస్తవమైనదనే నిరూపితమైంది.

2009లో సింగారం గ్రామంలో 19 మంది ఆదివాసులను వరుసగా నిలబెట్టి పోలీసులు కాల్చి చంపారు. వాళ్లలో నలుగురు అమ్మాయిలు కూడ వున్నారు. వారి మీద ముందు పోలీసులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయంలో దర్యాప్తు నిర్వహించిన జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) తన నివేదికలో అది బూటకపు ఎన్‌కౌంటర్ అని గుర్తించింది.

2008లో మాట్‌వాడా సల్వా జుడుం క్యాంపులో పోలీసులు కత్తులతో ముగ్గురు ఆదివాసుల కళ్లు పీకేసి వారిని చంపి శవాలను పాతరేశారు. పైగా ఆ నేరాన్ని మావోయిస్టులపైకి తోశారు. ఆ విషయంలో నేను హైకోర్టుకు వెళ్లాను. మానవ హక్కుల కమిషన్ ఈ కేసును దర్యాప్తు చేసి ఈ హత్యలు చేసింది పోలీసులేనని అంగీకరించింది. ఈ కేసులో ఠానేదార్, ఇద్దరు పోలీసులు జైలుపాలయ్యారు.

2012లో సార్కెన్‌గుడా గ్రామంలో 17 మంది ఆదివాసులను సీఆర్‌పీఎఫ్ వాళ్లు హత్య చేశారు. ప్రభుత్వం మరణించినవారంతా మావోయిస్టులే అంది. మేం ఆ ఊరి వాళ్లతో కలసి మరణించినవారంతా నిర్దోషులనీ, వారిలో 9 మంది పిల్లలున్నారనీ ప్రజలకు వివరించాం. తుదకు దర్యాప్తు కమిషన్ నివేదికలో కూడ చనిపోయిన వాళ్లంతా నిరాయుధులనీ, నిర్దోషులైన ఆదివాసులనీ తేలింది.

2013లో ఎడ్స్‌మెట్ట గ్రామంలో 7గురు ఆదివాసులను పోలీసులు హత్య చేశారు. వీరంతా మావోయిస్టులేనని ప్రభుత్వం దబాయించింది. తరువాత దర్యాప్తు కమిషన్ నివేదికలో వీరంతా నిర్దోషులైన ఆదివాసులేనని తేలింది.

భద్రతా బలగాల జవాన్‌లు ఆదివాసీ మహిళలపై అత్యాచారానికి పాల్పడిన కేసులను కూడ మేం కోర్టుకు తీసుకువెళ్లాం. వాటిపై జాతీయ మానవహక్కుల కమిషన్ బృందం దర్యాప్తు జరిపి అందించిన నివేదికలో 16 మంది ఆదివాసీ మహిళల వద్ద వున్న ప్రాథమిక సాక్ష్యాధారాల ను బట్టి వారిపై భద్రతా బలగాల జవాన్‌లే అత్యాచారానికి పాల్పడినట్టు తెలుస్తుందని తేల్చింది.

2011లో ప్రభుత్వం నా విద్యార్థిని, ఆదివాసీ ఉపాధ్యాయిని సోనీ సోరీని మావోయిస్టు అంటూ ఆమెపై 7 కేసులు మోపి జైలుకు పంపారు. ఆమె నిర్దోషి అనే మేం చెప్పాం. చివరకు కోర్టు సైతం సోనీ సోరీ నిర్దోషి అనే అంగీకరించి ఆమెపై నున్న 7 కేసులను కొట్టివేసింది.

ఛత్తీస్‌గఢ్ జైళ్లలో వున్న మహిళలను ముందు పోలీసు స్టేషన్‌లలో కరెంట్ షాకులకు గురి చేసి కాల్చి అత్యాచారానికి పాల్పడినారనీ తరువాత వారిపై తప్పుడు కేసులు ఆరోపించి జైలు పాలు చేశారనీ నేను కోర్టు దృష్టికి తీసుకెళ్లాను. నా ఆరోపణలను సమర్థిస్తూ బస్తర్ జైలు మహిళా డిప్యూటీ జైలర్ వర్షా డోంగ్రే వ్యాఖ్యానిస్తూ హిమాంశు కుమార్ చెప్పేది పూర్తి వాస్తవమని రాసింది. నేను బస్తర్ జైలులో వున్నపుడు శరీరంపై కాల్చిన బర్రలు వున్న అమ్మాయిలను చూసి వణికిపోయిన అంది. ఆమె ఈ రకంగా వ్యాఖ్యానించిన పిదప శిక్షగా ప్రభుత్వం వర్షా డోంగ్రేను బాధ్యతల నుండి సస్పెండ్ చేసింది. తరువాత మళ్లీ ఉద్యోగ బాధ్యతలలోకి తీసుకుంది.

నేనిప్పటివరకు లేవనెత్తిన ఏ ఒక్క కేసైనా అబద్ధమని నిరూపణ కానపుడు గొంపాడు గ్రామంలో మరణించిన 16 మంది ఆదివాసుల విషయంలో అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి దర్యాప్తు జరిపించకుండా నేను అబద్ధమాడానని ఎలా అంటోంది? ఈ విషయంలో పోలీసులు కోర్టులో రిపోర్టును ప్రవేశ పెట్టారు, అలాగే చార్జ్‌షీట్ కూడ ఇచ్చారు అందుకని మనం వారి చర్యలపై భరోసా వుంచాలి, అంతేతప్ప సుప్రీం కోర్టుకు రావలసింది కాదని కోర్టు అంటున్నది. కానీ హంతకుల ముఠాలో వున్నవారు పోలీసులేనని ప్రజలు భావించినపుడు వాళ్ల దర్యాప్తును ఎలా ప్రజలు విశ్వసిస్తారు? పోలీసులకు వ్యతిరేకంగానే పీడిత ఆదివాసులు న్యాయం కావాలనీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పోలీసులే హత్యాకాండలో భాగస్థులు కాబట్టే వాళ్లు సీబీఐ లేద ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేత దర్యాప్తు జరిపించాలనీ కోరుకున్నారు.

అంతే కాకుండా పీడిత గ్రామస్థులు మొదట ఘటన గురించి

# నాగ్‌పుర్ జైలులో ఆదివాసీ యువకుడు పాండు నొరోటి 'హత్య'

భారతదేశ జైళ్లలో పెరుగుతున్న హత్యలు దేశంలో పడగ విప్పుతున్న ఫాసిస్టు విధానాలను ప్రతిబింబిస్తున్నాయి. దేశంలో నిరంకుశత్వాన్ని ప్రశ్నించే ప్రజాస్వామిక గొంతులను నులిమివేస్తున్నారు. ప్రపంచవ్యాపితంగా గత ఆరు మాసాలుగా భారత దేశంలో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ, వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలనీ ఒక దీర్ఘకాల కేంపెయిన్ కొనసాగిస్తుండగా మరోవైపూ జైళ్లలో అనారోగ్యం సాకుతో హత్య చేయడం కొనసాగుతునే వుంది. ఇది దోపిడీ రాజ్య ఫాసిస్టు స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నది.

గడ్‌చిరోలీ జిల్లా ఏటపల్లి తాలూకా మురెవాడ గ్రామానికి చెందిన 33 సంవత్సరాల మూలవాసీ యువకుడు పాండు నొరోటీని నాగ్‌పుర్ జైలులో చికిత్స అందకుండా చేసి జైలు అధికారులు హత్య చేశారు. పాండు నొరోటీ తమ ప్రాంతంలోని తమ ఆరాధ్య దైవమైన సుర్జాగఢ్ కొండలలో నుండి లాయిడ్‌తో పాటు త్రివేణి ఎర్త్ మూవర్స్ లాంటి పలు కార్పొరేట్ సంస్థలు గనుల తవ్వకానికి వ్యతిరేకంగా నిలిచిన సాధారణ మూలవాసీ యువకుడు. ఆ ప్రాంతంలో దాదాపు గత మూడు దశాబ్దాలకు పైగా సుర్జాగఢ్ గనుల తవ్వకానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారు. వారి పోరాటాలను దేశ వ్యాప్త సామ్రాజ్యవాద వ్యతిరేక దేశభక్తులు మేధావులు, ఆదివాసీ హితోభిలాషులు, వకీళ్ళు, రచయితలు, సామాజిక కార్యకర్తలు నిర్ద్వంద్వంగా సమర్థిస్తున్నారు. అయినప్పటికీ 2014లో మహారాష్ట్రలో అధికారాన్ని చేపట్టిన హిందుత్వ శక్తులు జిల్లాలోని అడవులను పోలీసుల నిలయాలుగా మార్చి గనుల తవ్వకాలను ప్రారంభించింది. ప్రజా వ్యతిరేక కార్పొరేటు అనుకూల ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ జిల్లా ప్రజలు చట్టపరంగా తమ హక్కుల పోరాటాన్ని తీవ్రతరం చేసి ఊరూరా గ్రామసభలను స్థాపించుకున్నారు. సుర్జాగఢ్ కొండలలో గనుల తవ్వకానికి పూనుకున్న పెట్టుబడిదారులు అధికారులను, దోపిడీ తెగ పెద్దలను లొంగదీసుకొని గ్రామసభల అనుమతి పత్రాలను సృష్టించుకొని తవ్వకాలను ప్రారంభించారు. ఈ చర్యను విప్లవకర ప్రజాస్వామిక ఐక్య సంఘటన తీవ్రంగా ఖండించింది. దానితో రాజ్యం బుసలు కొడుతూ తప్పుడు ఆరోపణలపై ఆ వేదిక పూర్వ అధ్యక్షుడైన డాక్టర్ సాయిబాబాను, తరువాతి అధ్యక్షుడైన కామ్రేడ్ వరవరరావును అరెస్టు చేసింది. ఆ వరుసనే అనేక మందిని అరెస్టు చేసింది. కామ్రేడ్ పాండుకు వారితో సంబంధాలున్నాయనీ, సీపీఐ (మావోయిస్టు) పార్టీకి వార్తాహరుడుగా పని చేస్తున్నాడనే నెపంతో పోలీసులు 2014లో అరెస్టు చేసి 2017లో కామ్రేడ్స్ సాయిబాబా, ప్రశాంత్ రాహి, విజయ్ తిర్కి, మహేశ్ తిర్కి, హేంమిశ్రాలతో పాటు విచారించి విజయ్ తిర్కి మినహా అందరికీ జీవిత కారావాస శిక్ష విధించారు.

శిక్ష విధించే సందర్భంగా సెషన్స్ జడ్జీ పాండు నొరోటీ తమ ప్రాంతంలోని అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నాడనీ తెలియజేస్తూ నిజానికి ఆయన నేరానికి మరింత తీవ్రమైన శిక్ష విధించాలనీ వ్యాఖ్యానించాడంటే ఆ ప్రబుద్ధుడు వినాశకర అభివృద్ధిని అడ్డుకుంటూ తమ అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడే పాండుకు (అ)న్యాయమూర్తి మరణశిక్ష విధించదలచుకున్నాడనేది ఆయన వ్యాఖ్య సారాంశం.

నిరుపేద, మూలవాసీ కామ్రేడ్ పాండు గత ఐదేళ్లుగా కటకటాల వెనుక గడుపుతున్నాడు. ఇటీవలే ఆయన స్వైన్‌ఫ్లూతో బాధపడుతున్నాడనీ జైలు అధికారులు ప్రకటించిన రెండు రోజుల తరువాత ఆస్పత్రిలో మరణించిన వార్తను తెలిపారు. వాస్తవంగా, జైలు అధికారులు ఆయన అనారోగ్యం గురించి కుటుంబానికి కానీ, వకీలుకు కానీ ఎంతమాత్రం తెలుపకుండా ఆయనకు సకాలంలో సరైన చికిత్స అందించకుండా ఆయన మరణాన్ని ఆశించి శవాన్ని కళ్లార చూసిన తర్వాతనే కుటుంబానికి అప్పగించారు. ఈ దుర్మార్గమైన, అన్యాయమైన, చట్టాన్ని ఉల్లంఘించిన హంతక చర్యను ఖండిద్దాం.

❍

---

దంతెవాడ పోలీసు సూపరింటెండెంట్‌కు సమగ్రంగా రిపోర్టు చేశారు. కానీ ఆయన ఎలాంటి సహాయాన్ని అందించలేదు. జిల్లా ఎస్.పీ. కి అందచేసిన ఆరోపణ పత్రాలను సుప్రీంకోర్టుకు కూడ అందించారు. స్థానిక పోలీసులు సహాయాన్ని అందించలేదనే విషయం సుప్రీం కోర్టుకు కూడ తెలుసు. 12 మంది పిటిషనర్లలో ఆరుగురు దిల్లీ తీస్‌హజారీ కోర్టు మెజిస్ట్రేట్ సమక్షంలో హంతకులను గుర్తుపట్టలేదని కోర్టు అంటున్నది. కానీ, తమ పిటిషన్‌లో హంతకులంతా పోలీసులేనని వారు స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ విషయంలో వాస్తవం ఏమంటే, ఈ ఆరుగురిని పోలీసులు ముందే అపహరించారు. ఎందుకంటే తప్పుడు సాక్ష్యాలను సృష్టించి తమను తాము కాపాడుకోవడానికి పోలీసులు ఈ చర్యకు పాల్పడినారు. ఆ సందర్భంగా ప్రత్యక్షంగా వున్న పాత్రికేయులు తయారుచేసిన అపహరణల వీడియో కూడ మా దగ్గర వుంది. పీడిత ఆదివాసులను అపహరించిన పోలీసులు వారిని అక్రమ నిర్బంధంలో వుంచి ప్రాణాలతో హతమారుస్తామనీ బెదిరించి కోర్టులో తప్పుడు ప్రకటన ఇప్పించారు. ఆ ప్రకటనలో వారు అడవులలో నుండి యునిఫాంలలో వున్నవాళ్లు వచ్చి మా కుటుంబాల వాళ్లను హత్య చేశారని తెలిపారు. వాళ్లు తమ ప్రకటనలో హిమాంశు అబద్ధ మాడుతున్నాడనీ కానీ లేద ఈ కేసు ఏదో వత్తిడితో వేశామని కానీ వారు అనలేదే! కాబట్టి సుప్రీంకోర్టు తన బాధ్యతగా హంతకులు ఎవరనేది దర్యాప్తు చేయించాల్సింది.

అంతిమంగా హత్యలో ముద్దాయిలుగా ఆరోపణలను ఎదుర్కొంటున్న పోలీసులపై ఎలాంటి దర్యాప్తు జరిపించకుండానే సుప్రీంకోర్టు వారికి క్లిన్ చిట్ ఎలా ఇస్తుంది? అదే విధంగా ఎలాంటి దర్యాప్తు లేకుండానే మమ్మల్ని ఎలా నేరస్థులంటున్నది?

❍

# అజయ్ తొపో్పను హత్య చేసిన జిల్లా కలెక్టర్‌ను శిక్షించాలి

గడ్‌చిరోలీ జిల్లా ఏటపల్లి తాలూకాలోని సుర్జాగఢ్ కొండ మొదట్లో దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ఛత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చిన ఉరావ్ ఆదివాసీ తెగ వారు మల్లంపాడు అనే గ్రామాన్ని రూపొందించుకున్నారు. వారిలో తొప్పో కుటుంబం ఒకటి. విప్లవోద్యమం బలపడుతున్న గడ్‌చిరోలీకి పొరుగున వున్న ఛత్తీస్‌గఢ్ నుండి వేలాది ఉరావ్ ఆదివాసీ కుటుంబాలు భూమి కోసం వలస వచ్చాయి. వారంతా ఉరావ్ మూలవాసీ వ్యవసాయ కూలీలు, పేద రైతులే. వారికి ఈ దేశంలోని ఆదివాసులకు వర్తించే అన్ని రకాల హక్కులు, అధికారాలు వర్తిస్తాయి. ఆ నమ్మకంతోనే మల్లంపాడు మూలవాసీ రైతు యువకుడు అజయ్ తొప్పో తన భూమికి పట్టా కావాలనీ కలెక్టర్‌కు విన్నవించుకున్నాడు.

సుర్జాగఢ్ కొండలలో కార్పొరేటు వర్గాల ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వ అధికారులు ప్రజల వ్యతిరేకతను అణచివేస్తూ గనుల తవ్వకం పనులను ఆఘమేఘాల మీద కొనసాగిస్తున్నారు. కార్పొరేటు వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న జిల్లా కలెక్టర్ మీనా, జిల్లా యంత్రాంగం ఆదివాసీ రైతు తొప్పోకు పట్టా ఇచ్చేది లేదనీ, అసలు తొప్పో ఆదివాసే కాదని అవమానించడంతో తొప్పో మునిమాపు వేళ ఇంటికి వచ్చి తన భార్య కొడుకతో ఈ హీనమైన బతుకు బతుకలేమనీ, 'భూములు లేకుండా, ఇజ్జత్ లేకుండా ఏం బతుకు' అంటూ కొడుకుతో బాధపడుతూ చెప్పి ఇంటిముందరి చెట్టుకు ఉరిపెట్టుకొన్నాడు. దీనిని అధికారులంతా ఆత్మహత్యగా బుకాయిస్తున్నారు. కానీ నిజానికి జిల్లా యంత్రాంగం, కలెక్టర్ సుర్జాగఢ్ కార్పొరేట్ వారి ప్రయోజనాల కోసం కుట్ర పన్ని పథకం ప్రకారం జరిపిన హత్య ఇది. దీనిని పశ్చిం సబ్ జోనల్ బ్యూరో గడ్‌చిరోలీ తీవ్రంగా ఖండించింది.

సుర్జాగఢ్ కొండలలో తవ్వకాలు మొదలైన తరువాత వర్షాలతో ప్రవహిస్తున్న నీరంతా ఎర్రమట్టిగా వచ్చి రైతుల పొలాలలో కలుస్తున్నది. ఆ కలుషిత నీరుతో పంట పొలాలు దెబ్బతింటున్నాయి. ఆర్థిక సంక్షోభంతో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, దెబ్బతింటున్న పంటలు, చట్ట ప్రకారం భూములకు పట్టాలు ఇవ్వని ప్రభుత్వాల చర్యలతో రైతుల మెడలకు ఉరితాళ్లు బిగుసుకుంటున్నాయి. రైతుల ఆత్మహత్యలలో మహారాష్ట్ర దేశంలోనే మొదటి శ్రేణిలో నిలుస్తున్నది. గడ్‌చిరోలీలో పోలీసులు తమకు అనుమానం వున్న ప్రతి వ్యక్తిని మావోయిస్టుగా ప్రకటిస్తూ వారిని రకరకాలుగా వేధిస్తున్నారు. ఆర్టికల్ 110 వారి చేతిలో ఒక బ్రహ్మాస్త్రంగా పని చేస్తున్నది. చీటికి మాటికి దానిని దుర్వినియోగపరుస్తూ ప్రజాహిత కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను పోలీసులు వేధిస్తున్నారు. మావోయిస్టుల పేరుతో పౌరులను వేధించడం, హింసించడంలో గడ్‌చిరోలీ పోలీసులు మొదటి శ్రేణిలో నిలుస్తారనడానికి భీమా కోరేగాం కేసు ఒక తిరుగులేని ఉదాహరణ. కామ్రేడ్స్ స్టాన్ సామి నుండి నర్మద, పాండు నొరోటి వరకు ఒక రకంగా హత్యకు గురైతే అజయ్ తొప్పో లాంటి వాళ్లు మరోరకంగా హతులవుతున్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా అత్యంత సమరశీల పోరాటాలు నిర్వహించకుండా ఈ కుళ్లు వ్యవస్థను మార్చలేవు. ❍

# అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా రంగంలోకి రైతు

అనేక రైతు సంఘాలతో కూడిన "రైతుల ఐక్య సంఘటన" (సంయుక్త కిసాన్ మోర్చా -ఎస్.కే.ఎం) కేంద్రం తలపెట్టిన అగ్నిపథ్ సైనిక భర్తీకి వ్యతిరేకంగా ఆగస్టు 7 నుండి దేశ వ్యాప్త కేంపెయిన్ ప్రారంభించడం రైతు కుటుంబాలకు భారత సైన్యంతో అనుబంధాన్ని చాటుతుంది. రైతులు ప్రారంభించిన దేశవ్యాప్త కేంపెయిన్‌కు మాజీ సైనికుల ఐక్య సంఘటనతో పాటు పలు యువజన సంఘాలు తోడయ్యాయి. సైన్యంలో భాగమయిన రైతు కుటుంబాలపై అగ్నిపథ్ పథకం ఒక పెద్ద దెబ్బ అని ఎస్.కే.ఎం తెలిపింది. 14 జూన్ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథకం ప్రకారం 17-21 మధ్య వయసు కలవారిని సైన్యంలో చేర్చుకొని నాలుగేళ్ల తరువాత 25 శాతం మందిని సైన్యంలోనే నిలుపుకొని తిరిగి వారిని 15 సంవత్సరాలు కొలువులో కొనసాగిస్తారనీ, 75 శాతం మంది తమ ఉద్యోగాలకు స్వస్తి చెప్పాలనీ రూపొందించిన పథకంతో, సాయుధ బలగాలలోకి అనేక పరీక్షల ద్వారా రెగ్యులర్‌గా తీసుకునే స్థాయీ (పర్మినెంట్) వుద్యోగాలకు ముగింపు పలుకుతున్నారనీ దీనితో ప్రస్తుతం వున్న 14 లక్షల సైన్యాన్ని 7 లక్షలకు కుదించి దేశ రక్షణతో, యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారనీ ఎస్.కే.ఎం. తీవ్రంగా విమర్శించింది. ఇప్పటి వరకు దేశ సైన్యంలోకి రెగులర్‌గా తమ బిడ్డలను పంపుతున్న రైతు కుటుంబాలకు ఇది ఒక పెద్ద షాక్ అని అంటూ ప్రభుత్వ పథకాన్ని తప్పు పట్టింది. అంతే కాకుండా నూతన పథకం ద్వారా అన్ని వర్గాల వారిని సైన్యంలోకి చేర్చుకోవడం అనే కొత్త ప్రతిపాదన కూడ సంప్రదాయంగా పిడి పిడీలుగా పెద్ద ఎత్తున సైన్యంలోకి పంపుతూ రెజిమెంట్‌ల మనోస్థైర్యాన్ని కాపాడుతున్న పంజాబ్, హిమాచల్, హర్యానా, ఉత్తరాఖండ్, పశ్చిం ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ మున్నగు ప్రాంతాల సంఖ్యలను బాగా తగ్గిస్తాయనీ కూడ వారు పేర్కొన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న 'చీల్చు-పాలించు' విధానాలలో భాగమే ఈ మార్పులని కూడ వారు పేర్కొంటూ అగ్నిపథ్ పథకాన్ని వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

**"ఇరాక్‌లోని నల్ల సముద్ర జలాలలో అమెరికా లేదా సిరియాలో రష్యా వాళ్లు ఉపయోగించిన వాంగర్ గ్రూప్ లేదా జిన్‌జియాంగ్‌లో చైనా వాళ్లు ఉపయోగిస్తున్న ఎకడమియాల లాగా అగ్నిపథ్ ప్రైవేట్ మిలటరీ కంపెనీలను పెంచడంలో దోహదపడుతుంది". - వెటరన్ లెఫ్టినెంట్ జనరల్ అభయ్ కృష్ణ.** ❍

ఐసీఎస్‌పీడబ్ల్యుఐ పిలుపు

# భారత ప్రజాయుద్ధ అమరుల సంస్మరణ వారాన్ని పాటించండి

28 జులై నుండి 3 ఆగస్టు వరకు అమరుల సంస్మరణ వారాన్ని పాటించాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఇచ్చిన పిలుపులో భాగంగా యావత్ ప్రపంచ కార్మికులు, విప్లవ, ప్రజాస్వామిక సంస్థలు చురుగ్గా పాల్గొనాలనీ భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ (ఐసీఎస్‌పీడబ్ల్యుఐ) పిలుపునిస్తున్నది.

భారత విప్లవ పథ నిర్దేశకులు, గొప్ప ఉపాధ్యాయులు, పార్టీ సంస్థాపక నాయకులు అమరులు కామ్రేడ్స్ చారుమజుందార్ 50వ, కన్హయ ఛటర్జీ 40వ వర్ధంతులను విప్లవ స్ఫూర్తి, పట్టుదలలతో జరుపుకుందాం. శతృవు కొనసాగిస్తున్న 'సమాధాన్-ప్రహార్' వ్యూహాత్మక దాడిని భారత నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని పురోగమింపచేసే లక్ష్యంతో ఓడిద్దాం.

ఫాసిస్టు, హంతక మోదీ ప్రభుత్వానికి, అది కొనసాగిస్తున్న పాశవికమైన నూతన సమాధాన్-ప్రహార్ దాడి కేంపెయిన్‌నూ ధృఢంగా వ్యతిరేకిస్తూ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ వారంలో ఎక్కడికక్కడే నిర్దిష్ట పరిస్థితులను బట్టి భారత ప్రజాయుద్ధానికి సంఘీభావాన్ని, ఆక్షన్ వారంలో జరుపగల చర్యల ద్వార ప్రకటించాలనీ పిలుపునిస్తున్నాం.

28 జులై నుండి 3 ఆగస్టు వరకు అమరుల సంస్మరణ వారాన్ని పాటించాలనీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఇచ్చిన పిలుపులో భాగంగా యావత్ ప్రపంచ కార్మికులు, విప్లవ, ప్రజాస్వామిక సంస్థలు చురుగ్గా పాల్గొనాలనీ భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ పిలుపునిస్తున్నది. కాబట్టి 28 జులై నుండి 3 ఆగస్టు వరకు మనమంతా అమరుల సంస్మరణ వారాన్ని పాటిద్దాం.

- ☆ పార్టీ సంస్థాపక నాయకులు, గొప్ప ఉపాధ్యాయులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ ఛటర్జీలకు రెడ్‌శల్యూట్స్! అమరులందరికి రెడ్‌శల్యూట్స్!
- ☆ అమరుల ఆశయాలను కొనసాగిద్దాం! అమరుల త్యాగాలను ఎత్తిపడుదాం!
- ☆ విప్లవ ప్రతిఘాతుక వ్యూహాత్మక అణచివేత సమాధాన్-ప్రహార్ దాడి కేంపెయిన్‌ను ఓడిద్దాం!
- ☆ ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సామ్రాజ్యవాద ప్రాతినిధ్య యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడుదాం!
- ☆ దండకారణ్య గ్రామాలపై జరుగుతున్న డ్రోన్ దాడులను వ్యతిరేకిద్దాం!
- ☆ విప్లవోద్యమ ప్రాంతాలలో భారత సైన్య మోహరింపును వ్యతిరేకిద్దాం!
- ☆ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని ఓడిద్దాం!
- ☆ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి! ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి!
- ☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!
- ☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!

భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ
(ఐసీఎస్‌పీడబ్ల్యుఐ).

# విశ్వ కార్యాచరణ వారాన్ని పాటించడానికి సమీకృతులు కండి

**తేదీ: గురువారం 8 సెప్టెంబర్, 2022**

సమస్త విప్లవ పార్టీలకు, సంస్థలకు, యావత్ అంతర్జాతీయ సంస్థలకు, కళాకారులకు, ప్రపంచ ప్రజాస్వామిక సెక్షన్ల మేధావులకు, జాతీయ విముక్తి ఉద్యమాలకు, ప్రగతిశీల మహిళా సంస్థలకు, అన్ని ప్రజాస్వామిక ప్రజా వుద్యమాలకు, సమస్త విప్లవశక్తులకు, శ్రామికులకు, రైతులకు, యువజన విద్యార్థులకు; అంతర్జాతీయ భారత ప్రజాయుద్ధ సంఘీభావ కమిటీ (ఐసీఎస్‌పీడబ్ల్యుఐ) భారత రాజకీయ ఖైదీల విడుదల కోసం, భారత రాజ్య వ్యవస్థ గ్రామీణ ప్రజలపై కొనసాగిస్తున్న డ్రోను దాడులను నిలిపివేయాలనీ సెప్టెంబర్ 13 నుండి 19 వరకు చేపట్టిన కార్యాచరణ వారాన్ని జయప్రదం చేయడానికి పెద్దఎత్తున సమీకృతులు కండి.

మోదీ ఫాసిస్టు ప్రభుత్వ నేరాలను విశ్వ వీధులలో ప్రత్యేకించి భారత రాయబార కార్యాలయాల ముందుకు తీసుకువెళ్లి ఖండిద్దాం. భారత రాయబార కార్యాలయాలనే లక్ష్యంగా చేసుకొని చేస్తున్న మన సమీకరణకు భారత ప్రజలకు వ్యతిరేకంగా ఆ రాజ్యం కొనసాగిస్తున్న నేరాలను స్పష్టం చేయాలి.

భారత ప్రజలకు వ్యతిరేకంగా, సమస్త ప్రజాస్వామిక సంస్థలకు వ్యతిరేకంగా, వర్ణ వివక్ష, ఫ్యూడల్ కుల వ్యవస్థకు బయటనున్న దళితుల, మూలవాసీ ప్రజల (ఆదివాసీలు)కు వ్యతిరేకంగా, భారత ప్రభుత్వం అమలు చేస్తున్న జాతుల అణచివేతకు (కశ్మీర్, నగా, అసోం, మణిపుర్, బోడో) వ్యతిరేకంగా, కళాకారులకు వ్యతిరేకంగా, ముస్లింలు, క్రైస్తవులు లాంటి మత మైనార్టీలకు వ్యతిరేకంగా, కార్మికులకు వ్యతిరేకంగా ప్రధాన మంత్రి మోదీ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ ప్రజా వ్యతిరేక యుద్ధంలో వారు ప్రజలపై దాడులు చేయడానికి (ప్రదర్శనలపై, సభలపై, వివాహ వేడుకలపై, అంత్యక్రియలు మున్నగు వాటి వద్ద) అర్ధ సైనిక

బలగాలను, భారత సైన్యాన్ని, డ్రోన్‌లను ప్రభావశీలమైన ఆయుధాలుగా వినియోగిస్తున్నారు. పట్టణాలలో, ఎవరినైనా వారు "నగర మావోయిస్టు"గా ఆరోపిస్తూ వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాన్ని (ఊపా) లేద రాజద్రోహ చట్టాన్ని మోపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో, తరచుగా మూలవాసీ ప్రజలను అపహరించి హత్య చేస్తున్నారు. అదనంగా, మహిళల విషయంలో పోలీసులు, అర్ధ సైనికులు తరచుగా భారత సైన్యం అత్యాచారాలకు పాలుపడుతున్నారు.

భారతదేశంలో, రాజకీయ ఖైదీలను క్రూరంగా హింసిస్తున్నారు. జైళ్లలో అపరిశుభ్ర పరిస్థితులు, మంచి నీటి కొరత, చికిత్స లేమి, మందుల కొరత, మంచి తిండి లేకపోవడంతో సంభవిస్తున్న మరణాల సంఖ్యకు చిత్రహింసలతో గణనీయంగానే చనిపోతున్న వారి సంఖ్య తోడవుతోంది.

భారతదేశ జైళ్ల పరిస్థితి దారుణంగా వుందంటే, అందులో మహిళా రాజకీయ ఖైదీల పరిస్థితి మరీ ఘోరం. భారత జైళ్ల వ్యవస్థ, భారతదేశం వలసగా వున్ననాటి బ్రిటన్ జైళ్ల వ్యవస్థనే పోలి వుంది. వారు మహిళలను చీరలే ధరించాలనీ వత్తిడి చేస్తారు.




**భారత రాజకీయ ఖైదీల విడుదల కోసం ప్రపంచ వ్యాపితంగ పోరాట వారం పాటిద్దాం.**

అలా చేయని పక్షంలో జైలు అధికారులు వారిని మరింత హింసిస్తారు. రాజకీయ నేరాలకు లేదా ఇతర లైంగిక వేదింపులకు కేసులలో జైలుపాలైన మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం అనేది ఒక ఆయుధంగానే వినియోగిస్తు భారతదేశ జైళ్లలో మానవ హక్కులను హననం చేస్తున్నారు. యేటా భారతదేశ జైళ్లలో 1,900 నుండి 2,100 వరకు మరణాలు సంభవిస్తున్నాయి.

విశ్వ కార్యాచరణ వారాన్ని సఫలం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భారత విప్లవోద్యమాన్ని సమీకరిస్తున్నది. వర్తమాన పరిస్థితులలో సీపీఐ (మావోయిస్టు) ఒక పెద్ద కమ్యూనిస్టు పార్టీ. ప్రపంచంలోని భారీ ఎర్ర సైన్యం ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి నాయకత్వం (పీఎల్‌జీఏ)కు ఆ పార్టీ నాయకత్వం వహిస్తున్నది. అర్ధ-భూస్వామ్య సామాజిక సంబంధాలలో నున్న సమాజాన్ని అణచివేస్తున్న బూర్జువా రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజాయుద్ధాన్ని కొనసాగిస్తున్న పార్టీ అది.

డిమాండ్లు:

1) రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలి.

2) ఉద్యమ ప్రాంతాలలో మోదీ ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డ్రోన్ దాడులను నిలిపివేయాలి.

3) సామాజిక, రాజకీయ పోరాటాలను కొనసాగిస్తున్న ఆరోపణలపై అరెస్టు చేసిన వారందరినీ రాజకీయ ఖైదీలుగా గుర్తించాలి.

4) ఊపా, ఆఫ్‌స్పా, రాష్ట్రాల "భద్రతా చట్టాలు"ను ఎత్తివేయాలి. "రాజద్రోహ" నేరాన్ని భారత శిక్షా స్మృతి నుండి తొలగించాలి. ఈ చట్టాల కింద అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలి.

5) ఖైదీల ప్రత్యేకించి రాజకీయ ఖైదీలపై, మహిళా రాజకీయ ఖైదీలపై అత్యాచారాలకు హక్కుల హననానికి పాల్పడడానికి స్వస్తి చెప్పాలి.

6) జైళ్ల నిబంధనావళిని నవరించాలి. నిబంధనావళి ననుసరించి జైళ్ల పరిస్థితులను మెరుగుపర్చాలి.

7) అన్యాయానికి వ్యతిరేకంగా గళమెత్తేవారిపై నిషేధాన్ని ఎత్తివేయాలి.

8) దేశ వనరులను కాపాడుకోవడానికి పోరాడుతున్న మూలవాసీ ప్రజల పోరాటాలపై అణచివేతను అంతం చేయాలి.

9) కశ్మీర్, నగా, అసోం, మణిపుర్ జాతుల విముక్తి ఉద్యమాలపై, ఉద్యమ సంస్థలపై క్రూరమైన ప్రభుత్వ నిర్బంధాన్ని నిలిపివేయాలి.

10) శ్రామికులపై, రైతులపై, ఇతర పీడిత వర్గాలపై, విద్యార్థి-యువజనులపై, ఉపాధ్యాయులపై, మత మైనార్టీలపై, దళితులపై, మహిళలు ఇతర పీడిత సమూహాలపై బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దాడులను నిలిపివేయాలి.

**ఐసీఎస్‌పీడబ్ల్యుఐ**

# ప్రపంచంలోని అనేక దేశాలలో పాటించిన అమరుల సంస్మరణ వారం, విశ్వ మూలవాసుల దినం

ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో రెండు ముఖ్యమైన అంతర్జాతీయ కేంపెయిన్‌లు ఒకటి, భారత విప్లవోద్యమ అమరులను గౌరవించడంలో భాగంగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరుల సంస్మరణ వారాన్ని సమర్థించడం రెండు, ఆగస్టు 9 నాడు విశ్వ మూలవాసీ పోరాట దినాన్ని జరుపుకోవడం ముందుకు వచ్చాయి.

ఈ రెండు కేంపెయిన్‌లను భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రారంభించింది. వాస్తవంగా సామ్రాజ్యవాద పాలనలో రివిజనిస్టుల, సంస్కరణవాదుల నిశ్శబ్దత మరియు నిషేధిత పార్టీ కార్యక్రమాలలో పాలు పంచుకోవడానికి సిద్ధంగా లేకపోవడం; సామ్రాజ్యవాదుల, ప్రతిఘాతుక ప్రభుత్వాల పాలిత దేశాలలో మరియు సామ్రాజ్యవాదుల అణచివేతకు గురవుతున్న దేశాలలో వీటిని అమలు చేయడం కఠిన పరిస్థితులలో భారత ప్రజాయుద్ధ సంఘీభావ అంతర్జాతీయ కమిటీ వీటిలో చేరి ముందుకు తీసుకువెళ్లడం జరిగింది.

ఈ రెండు సందర్భాలలో, వీటిని విశాల ప్రజారాశులలోకి తీసుకవెళ్లే లక్ష్యంతో గెలీషియా, కొలంబియా, ఇటలీలు చొరవ చేశాయి. మిగతా దేశాలలో లాటిన్ అమెరికా నుండి యూరప్, ఆసియా నుండి టునీషియాల వరకు ప్రపంచంలోని వివిధ దేశాలలోని విప్లవ, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలు భారతదేశ కామ్రేడ్స్ నుండి వివిధ రూపాలలో అందిన డాకుమెంట్లను ప్రచురించడం, వాటిని మార్క్సిస్టు-లెనినిస్టు-మావోయిస్టు మిలిటంట్ల వరకు చేర్చడం వరకు అమరుల సంస్మరణ వారం సందర్భంగా దృఢమైన సంఘీభావం, సాన్నిహిత్యం, సహాయం వ్యక్తమైంది.

ఈ రెండు రోజులు కూడ (జూలై 28 నుండి ఆగస్టు 3) సెప్టెంబర్ 13 నుండి 19 వరకు నూతనంగా చేపట్టనున్న మరో అంతర్జాతీయ కేంపెయిన్ రాజకీయ ఖైదీల విడుదల, ఫాసిస్టు మోదీ ప్రభుత్వ డ్రోన్ దాడులకు వ్యతిరేక కేంపెయిన్‌కు సన్నాహాలు జరిగాయి. అంతర్జాతీయ కమిటీ సమస్త కమ్యూనిస్టులకు, విప్లవకారులకు, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులకు, ప్రజాస్వామి శక్తులకు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిలిచిన శక్తులకు, మేధావులకు, కళాకారులకు, న్యాయవాదులకు ఈ వారంలో తమ శక్తి కొలది, సాధ్యమైనమేరకు పాలుపంచుకోవాలనీ పిలుపునిచ్చింది.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రస్తుతం ఉక్రెయిన్ కేంద్రంగా సాగుతున్న సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ప్రజలపై కొనసాగుతున్న దోపిడీ అణచివేతలకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదుల, అన్ని దేశాల్లోని ప్రభుత్వాలలోని వారి సేవకుల నిరంకుశ జైళ్లలో మగ్గుతున్న వారి విడుదలను కోరుతూ చేపట్టే సాధారణ పోరాటంలో భాగంగా ఈ వారాన్ని పాటించాలనే అవగాహనతో, జాగరూకతతో పిలుపునివ్వడం జరిగింది. మహత్తర ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ ఉద్యమం నిర్మాణం అనేవి సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులకు, జాతీయ విముక్తి కోసం, ప్రతి దేశంలో కార్మికుల, ఇతర ప్రజల సామాజిక విముక్తి కోసం పోరాడుతున్న వారందరికి సంకల్పబద్ధమైన, ప్రాధాన్యత కలిగిన కర్తవ్యం.

**ఇటలీలో కేంపెయిన్:**

ఇంటర్నేషనల్ కమిటీ తన స్వంత ప్రచారానికి అనే పద్ధతి కాకుండా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో నిమగ్నమైన శ్రామికుల వద్దకు, విశాల ప్రజల వద్దకు, సంస్థల వద్దకు చేరే లక్ష్యంతో కేంపెయిన్‌ను కొనసాగించింది. మోదీ ప్రభుత్వం ముఖ్యంగా ప్రపంచ నంబర్ వన్ శతృవు అమెరికా సామ్రాజ్యవాదం కొనసాగిస్తున్న అణచివేత విధానాలకు వ్యతిరేకంగా అనేక సంబంధాలను వెలికితీయడం, వారికి సీపీఐ (మావోయిస్టు) డాకుమెంట్లను చేర్చడం, విప్లవోద్యమంలో అమరులైన వారి గౌరవార్థం భారతదేశంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించడం, ప్రపంచంలో అతి పెద్దదైన ప్రజాయుద్ధాన్ని మరింత బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు కొనసాగాయి. భారతదేశ కామ్రేడ్స్ నుండి అందిన అప్పీల్‌ను వివిధ పట్టణాల లోని ప్రజలలోకి తీసుకువెళ్లారు.

టోరాంటోలోని ప్రధాన వీధులలో, భారతీయుల పరిశ్రమల ముందు - అర్సెలర్ మిట్టల్ - జనావాసాలలో విశాలమైన బ్యానర్లను వేలాడదీశారు. అమరుల వారం సందర్భంగా వర్గ మరియు పోరాటశీలురైన కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. భారతదేశంలోని జైళ్లలో వున్న మహిళలు సహ పోరాటంలోనున్న మహిళలు, అన్ని ధోరణులకు చెందిన స్త్రీవాదం పట్ల ఇటలీలో వ్యక్తమవుతున్న అపారమైన జాగరూకతకు సంకేతంగా శ్రామిక మహిళలు, యం.ఎఫ్.పీ.ఆర్. కామ్రేడ్స్ అలుపెరుగకుండా స్లైడ్-షోలను అందచేశారు. టర్కీ శ్రామికులు, ఇటలీలోని ఏజీఈబీ కుటుంబాలకు చెందినవారు తమ క్యాంపులో పెద్ద బ్యానర్‌ను వేలాడదీశారు.

బెర్గమోలో ఇటాలియన్ యజమానుల దోపిడీకి గురవతున్న భారత ప్రవాస శ్రామికులు వారి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సమావేశమైనారు. వారు తమ దేశపు సోదరులతో, కుటుంబాలతో, ప్రజలతో గల విడదీయలేని అనుబంధాన్ని చాటుతూ భారతదేశంలోని రాజకీయ ఖైదీల విడుదల కోసం ఇటలీలో పోరాడుతామనీ అంతర్జాతీయ కార్యాచరణ వారంలో పాల్గొంటామనీ ప్రకటించారు. ఉత్తర, దక్షిణ

# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అమరుల స్మృతిలో జోహార్లు ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం

**29 జూలై 202229 జూలై 2022**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), భారత కార్మిక వర్గం, భారత ప్రజలు 28 జూలై నుండి 3 ఆగస్టు వరకు జరుపుకునే అమరుల స్మృతి వారంలో ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ, నూతన ప్రజాసైన్యం భాగమవుతోంది.

భారత ప్రజల ప్రజాస్వామిక విప్లవ నాయకులు, మృత్యుంజయులు ఫిలిప్పినో శ్రామిక వర్గం సహ ప్రపంచ పీడిత తాడిత ప్రజల నాయకులు, మృత్యుంజయులే.

గత సంవత్సరకాలంలో తమ విప్లవ విధులను నిర్వర్తిస్తూ అసువులు బాసిన 124 మంది భారత విప్లవకారులకు ఫిలిప్పీన్ విప్లవకారులు శ్రద్ధాంజలి అర్పిస్తున్నారు. భారత ప్రజల జాతీయ, ప్రజాస్వామిక ఆకాంక్షలను పురోగమింపచేయడానికి దీర్ఘకాల ప్రజాయుద్ధానికి విలువైన సేవలందించిన వారిని వేం స్మరించుకుంటున్నాం.

భారత ఫాసిస్టు ప్రభుత్వం విప్లవకారులను అంతమొందించడం ద్వారా ప్రజా విప్లవోద్యమం నుండి వారి జీవితాలను చెరిపివేయగలుగుతామని పొరపడుతున్నది. కానీ, భారత విప్లవ వీరుల జీవితాలను, సేవలను, అమరత్వాన్ని అవిస్మరణీయం చేయడంలో సఫలమవుతోందనే వాస్తవాన్ని అది గుర్తించడం లేదు.

భారత విప్లవ మహోపాధ్యాయులు, 28 జూలై 1972 నాడు అసువులు బాసిన కామ్రేడ్ చారుమజుందార్ 50వ వర్ధంతిని, మరియు 18 జూలై 1982 నాడు అసువులు బాసిన కామ్రేడ్ కన్హయ్ ఛటర్జీ 40వ వర్ధంతిని జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తో మేం పాలుపంచుకుంటున్నాం.

గడచిన పలు దశాబ్దాలలో, సీపీఐ (మావోయిస్టు) వేలాది పార్టీ శాఖలను, కమిటీలను, నాయకత్వ సంస్థలను, ప్రజాసైన్యానికి చెందిన యునిట్లను, కమాండ్లను వివిధ రకాల విప్లవ ప్రజా సంఘాలను, ఐక్య సంఘటనా వేదికలను నిర్మించింది. అవన్నీ భారత మృతవీరుల వేనవేల విప్లవ వారసులను సృష్టించడంలో చోదకశక్తులుగా పని చేశాయి.

సీపీఐ (మావోయిస్టు) తన అమరుల జీవితాల నుండి

---

ఇటలీలలో కూడ ఈ రకమైన కార్యక్రమాలే ఆగస్టు 9 సందర్భంగా జరిగాయి. సామ్రాజ్యవాదానికి గుండెకాయలాంటి నగరంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ప్రపంచవ్యాప్త మూలవాసీ, పేద ప్రజలతో సమైక్యం కావడం, తమ స్వంత సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలే అక్కడి అణచివేతకు బాధ్యులని గుర్తించడం, వాటికి వ్యతిరేకంగా అగ్రగామి కార్మికులు పోరాడడమే అత్యున్నత సంఘీభావం అని శ్రామికులకు, విశాల ప్రజారాశులకు వివరించారు.

**గెలీషియాలో అమరుల వారం:**

గెలీషియాలో భారత ప్రజాయుద్ధ సంఘీభావ కమిటీ తన శక్తికి తగినట్టు ముమ్మరమైన ప్రచార, ఆందోళనల కేంపెయిన్‌ను చేపట్టింది. 25 జూలై, గెలీషియాన్‌ల రాజకీయ సంబంధాలలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న గెలీషియా మాతృదినం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అమరుల గౌరవార్థం బ్యానర్లను ప్రదర్శించారు. భారతదేశ పరిస్థితులను, అక్కడి ప్రజాయుద్ధాన్ని సమర్థించాల్సిన ఆవశ్యకతను తెలియచేసే సమాచారంతో ఒక జాబితాను తయారుచేశారు. 28 జూలై కామ్రేడ్ మార్టిన్ నయా జయంతి కూడ కలసిరావడంతో చారుమజుందార్ 50వ వర్ధంతిని జరుపుకొని అమరుల వారం పాటించి భారత విప్లవోద్యమంలో అమరులందరికి ఎర్రెర్రని జోహార్లర్పించారు. ప్రజాహిత కార్యకర్తలు పెద్ద ఎత్తున జమైన ఏ కొరునా సెంటర్‌లో కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

**భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా కొలంబియాలో కార్యక్రమాలు:**

కమ్యూనిస్టు వర్కర్స్ యూనియన్ (యంఎల్‌యం), రెవల్యూషన్ ఒబ్రెరా వెబ్‌సైట్ చొరవతో భారత అమరుల వారాన్ని, విశ్వ మూలవాసీ దినాన్ని పాటించడానికి అంగీకరించి సంఘీభావం అనేది ఐక్యతకు, విజయానికి ఒక మార్గం అనే ఎరుకతోనే అంతర్జాతీయ స్ఫూర్తితో కొన్ని మంచి కార్యక్రమాలను చేపట్టారు.

వారు చేపట్టిన కార్యక్రమాలలో బొగోటా, బుకరమంగా, మెడలిన్‌లలో పోస్టర్లు వేశారు. రెవల్యూషన్ ఒబ్రెరా వెబ్‌సైట్, ఇతర ప్రజా సంఘాల వెబ్‌సైట్‌ల ఫేస్‌బుక్ కార్యక్రమాలలో సంభాషణలు జరుపుకున్నారు. సామాజిక మాధ్యమాల ద్వార ప్రచురణలను, సమాచారాన్ని విస్తరింపచేశారు. ప్రపంచంలో అగ్రస్థానంలో వున్న విప్లవం గురించి కొలంబియా ప్రజలకు తెలుపడానికి నిజాయితీగా పూనుకున్నారు. దురదృష్టవశాత్తు కొలంబియా మూలవాసీ ప్రజలు తమ హక్కులను చాటుతూ ఆగస్టు 9 రోజు జమ కాలేకపోయారు. ఆ రోజు సోషల్ డెమాక్రటిక్ అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఎన్నిక వుండడంతో అనేక ప్రజాసంఘాల నాయకులను తాత్కాలికంగా మద్యం సేవించడం అనే దానితో నిర్బంధించడంతో ప్రచార సాహిత్యాన్ని అచ్చు వేసి పంచలేకపోయారు.

మేం రాజకీయ ఖైదీల విడుదల కార్యక్రమాల కార్యాచరణ వారం, విప్లవ ప్రజలపై బాంబు దాడులను నిలిపివేయాలనే డిమాండు కార్యక్రమాలలో పాల్గొనడానికి సిద్ధంగా వున్నాం.

ఐసీఎన్‌పీడబ్ల్యుఐ, ఆగస్టు 2022

గుణపాఠాలను తీసుకొని నిరంతరం ప్రజా పునాదిని పెంచుకుంటూ విప్లవ సాయుధ పోరాటానికి, ఐక్య సంఘటనకు నాయకత్వాన్ని అందిస్తూ తనకు తాను దృఢసంకల్పంతో పటిష్టపరచుకోవడం మాకెంతో ప్రేరణనిస్తున్నది. సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలో పెంపొందుతున్న విప్లవ ప్రతిఘటనను అణచివేయడానికి భయకంపితులైన భారత ప్రతిఘాతుక వర్గాలు ఫాసిస్టు చర్యలను తీవ్రతరం చేసి విఫల ప్రయత్నాలు చేసింది.

భారత విప్లవం వ్యవసాయ విప్లవాన్ని కొనసాగించడం ద్వార వేలాది, లక్షలాది రైతుల, ఆదివాసుల మౌలిక భూమి సమస్యను పరిష్కరించడంలో పొందుతున్న విజయాలను, పురోగమనాన్ని సీపీపీ శ్రద్ధగా పరిశీలిస్తున్నది. భారత సువిశాల భూభాగంలో భూ వితరణను చేపట్టి సాధిస్తున్న విజయాలు ఫిల్పిప్పీన్స్ రైతులకు, శ్రామికులకు ఎంతో ప్రేరణాదాయకంగా వున్నవి.

భారత ప్రజలలాగే, ఫిలిప్పీన్స్ పీడిత, తాడిత వర్గాలు, సెక్షన్‌లు తమ జాతీయ, సామాజిక విముక్తిని కోరుకుంటున్నారు. ఫిలిప్పినో ప్రజలు భారత ప్రజల పోరాటాల నుండి, అమరుల త్యాగాల నుండి అలాగే ఫిలిప్పీన్ అమరుల నుండి, నాయకుల నుండి ప్రేరణ పొందుతు అమెరికా సమర్థిత ప్రతిఘాతుక ప్రభుత్వ ఊచకోతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

భారత, ఫిలిప్పీన్ విప్లవ నాయకులు, అమరులు వర్ధిల్లాలి.

ప్రపంచ శ్రామికవర్గ నాయకులు, అమరులు వర్ధిల్లాలి.

సామ్రాజ్యవాదం నశించాలి.

ప్రపంచ ప్రజాస్వామిక, సోషలిస్టు విప్లవాలను కొనసాగిద్దాం. ❍

---

## యువతుల జీవితాలను కడతేరుస్తున్న సెక్స్ పిశాచాలను శిక్షించిన పీఎల్‌జీఏ

గడ్‌చిరోలీ జిల్లా భామ్రాగఢ్ తాలూకాలో యువతుల జీవితాలతో పోలీసులు, అటవీ శాఖవారు, లంపెన్‌లు చెలగాటమాడుతున్న పలు కేసులు వెలుగులోకి వచ్చి ఆడపిల్లల తల్లి తండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో పెరిమిలి ప్రాంతంలో, భామ్రాగఢ్, లాహెరీ, తాడిగాం ప్రాంతాలలో జరిగిన పలు హృదయవిదారక ఘటనలు యువతుల జీవితాలను కడతేర్చాయి. పెరిమిలి ప్రాంతంలో ఒక అటవీ శాఖ ఉద్యోగి ఆదివాసీ యువతితో శారీరక సంబంధాలు కొనసాగించి ఆమె గర్భం దాల్చిన తరువాత సజీవంగా దహనం చేసి నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించి దర్జాగా బయటకు వచ్చి యధావిధిగా తన దుశ్చర్యలను కొనసాగిస్తున్నాడు. భామ్రాగఢ్ ప్రాంతంలో రాత్రి వేళ బస్సు ప్రయాణం చేస్తున్న యువతిపై బస్సులోనే అత్యాచారం జరిపి హత్య చేశారు. కనీసం వారి వివరాలైన వెల్లడికాలేదు. ఇటీవలే తాడిగాం ప్రాంతంలోని గొర్రె గ్రామంలో మాజీ సర్పంచ్, అహెరి మహారాజుకు నమ్మినబంటు, చిన్నపాటి ఆదివాసీ భూస్వామి మడావి రంగ కొడుకు ఊరులోని ఆదివాసీ అమ్మాయి మీనా సిడంను ఇష్టపడి ఆమెతో శారీరక సంబంధాలు కొనసాగించాడు. వారిద్దరి మధ్య చదువుల వద్దనే పెళ్లి ఒప్పందాలతో సంబంధాలు ఏర్పడ్డాయి. ఆమె గర్భం దాల్చిన విషయం అర్థమై తన తండ్రితో చెప్పుకోగా, ఆ సంబంధం ఇష్టం లేని తండ్రి తన కుమార రత్నాన్ని, తన వద్ద వున్న ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లను కలుపుకొని ఊళ్లో పెళ్లి వేడుకల జరుగుతున్న వేళ మీనా సిడంను అపహరించుకు వెళ్లి దారుణంగా హత్య చేసి శవాన్ని పాతరేశారు.

అమ్మాయి తల్లి-తండ్రి, కుటుంబం, ఊరివాళ్లంతా ఆందోళన చెందుతూ రంగ వద్దకు వెళ్లి ఆరా తీయగా తనకేమీ తెలియదనీ, పిల్లల పెళ్లికి తాను వ్యతిరేకిని కాననీ అమ్మాయిని తెస్తే పెళ్లి చేసేద్దామనీ బుకాయించాడు. పేద కుటుంబానికి చెందిన మీనా తల్లి తండ్రులు రంగనే అనుమానించినా ఏమీ చేయని నిస్సహాయులు. ఊరంతా రంగని భయంతో మౌనం దాల్చారు. ఆ ప్రాంతంలోని పలు ఆదివాసీ సంస్థలు ఈ హత్యపై బందు పాటించాయి. కానీ, ఆ ప్రాంతంలోని ప్రజలందరికి ఇలాంటి నీచులకు పీఎల్‌జీఏ మినహ మరెవరూ తగిన బుద్ధి చెప్పరనీ, బందులతో సమస్య పరిష్కారం కాదనీ, పోలీసులు రంగ నుండి డబ్బులు మేసి వాడిని వదలి, వాడి కొడుకును జైలు పంపారనీ, వారితో న్యాయం ఎన్నటికీ జరగదనీ బాహాటంగానే చర్చించుకుంటూ విషయాన్ని తమ ఏరియాలోని పీఎల్‌జీఏ గెరిల్లాల దృష్టికి తీసుకువెళ్లారు. దానితో అక్కడి పీఎల్‌జీఏ గెరిల్లాలు కార్పెట్ సెక్యూరిటీ మధ్య ప్రజల అండదండలతో జూలై 25న రంగని పీడ విరుగడ చేశారు. గడ్‌చిరోలీ జిల్లాలో విప్లవోద్యమం బలహీనపడిందనీ సంబురాలు జరుపుకుంటున్న పోలీసులకు, ప్రజా పీడకులకు రంగని చావు తమ ఆటలు ఎల్లకాలం సాగవనే హెచ్చరికను అందచేయగా, ప్రజలకు ముఖ్యంగా యువతులలో తమకు మళ్లీ దళాల అండ దొరుకుతుందనే విశ్వాసాన్ని పెంచింది.

**50 ఏళ్లుగా "మార్షల్ లా" ను తిప్పికొడుతున్న ఫిలిప్పైన్స్ ప్రజలు**

**1972 సెప్టెంబర్ 21న సీనియర్ మార్కోస్ ప్రకటించిన మార్షల్ లాను సమర్థిస్తు జూనియర్ ఫెర్డినాండ్ మార్కోస్ చేసిన ప్రకటనను, 14 సంవత్సరాల భయానక పాలనలో ప్రజలను అణచివేతకు గురి చేసిన మిలటరీ, పోలీసు చర్యలను ఖండిస్తు ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సీ.సీ.పీ.) 2022 సెప్టెంబర్ 16న ఒక ప్రకటన విడుదల చేసిందని క్రాంతి పాఠకులకు తెలియజేస్తున్నాం.** ☆

## మధ్య రీజియన్ ఉద్యమ ప్రాంతాలలో కదలిన జనవాహిని-అమరులకు వినమ్ర శ్రద్ధాంజలి

# దండకారణ్యం:

# త్యాగాల బాటలో విప్లవోద్యమాన్ని పటిష్టపరచుకుందాం, విస్తరింపచేద్దాం.

దండకారణ్య వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ వారాన్ని వేలాది మంది పార్టీ కార్యకర్తలు, పీఎల్‌జీఏ గెరిల్లాలు, లక్షలాది జనం పాటించారు. ఈసారి జరుపుకుంటున్న అమర వీరుల సంస్మరణ వారానికి కేంద్ర కమిటీ విప్లవ వైతాళికుల విశిష్టతను ఎత్తిపడుతూ పార్టీ సంస్థాపక నేతలు, పథనిర్దేశకులు కామ్రేడ్స్ చారుమజుందార్ 50వ వర్ధంతిని, కన్హయ ఛటర్జీ 40వ వర్ధంతిని గుర్తు చేస్తూ విడుదల చేసిన జీవిత చరిత్రలను విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేశారు. భారత విప్లవోద్యమ విజయానికై అలుపెరుగని కృషి చేసి విప్లవ ప్రజల, కేడర్ల, గెరిల్లాల అపార విశ్వాసాన్ని చూరగొన్న కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ సాకేత్ (అక్కిరాజు హరగోపాల్), దీపక్ (మిలింద్ తేల్తుంబ్డే)లను తలచుకున్నారు.



దండకారణ్య విప్లవోద్యమంలో దాదాపు 25 సంవత్సరాలకు పైగా వివిధ బాధ్యతలలో కొనసాగి క్యాన్సర్ వ్యాధితో ముంబాయి జైలులో ప్రాణాలు కోల్పోయిన కామ్రేడ్ నర్మద అవిస్మరణీయమైన సేవలను విప్లవ ప్రజలు గుర్తు చేసుకున్నారు. అమరుల స్మృతిలో నిర్మితమైన 62 అడుగుల స్థూపాన్ని దక్షిణ బస్తర్‌లో ప్రజలు ఆవిష్కరించుకున్నారు. దక్షిణ బస్తర్‌లో వేలాది మంది ప్రజలు సమావేశమై త్యాగానికి సంకేతంగా నిలిచిన పల్లె పల్లెలోని ప్రజా వీరులందరినీ తలచుకొని వారికి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ వేడుకలకు మీడియా మిత్రులు కూడ హాజరై ప్రపంచానికి వివిధ రూపాలలో అమరుల సంస్మరణ దిన విశిష్టతల గురించి వార్తలను అందించారు.

జూలై 28కి కొద్ది రోజుల ముందు ఉత్తర బస్తర్ డివిజన్‌లో మేండ్కీ నది దాటుతూ ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలో అమరుడైన ఏరియా కమిటీ మెంబర్ కామ్రేడ్ అనిల్ గురించి ఆ ప్రాంత ప్రజలు విశేషంగా గుర్తుచేసుకున్నారు. ఆ డివిజన్‌లో పార్టీ కార్యకర్తలు, నాయకులు, పీ.ఎల్.జీ.ఏ యోధులు, కమాండర్లు విప్లవ సహచరులకు పేరు పేరున శ్రద్ధాంజలి అర్పించారు.

తూర్పు బస్తర్ డివిజన్‌లో దాదాపు గడచిన దశాబ్ద కాలానికి పైగా తమ కోసం అహర్నిషలు పాటు పడి వివిధ స్థాయిలలో ఎదుగుతూ కంపెనీ కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించి నవ యవ్వన ప్రాయంలో శత్రు దాడిలో ప్రాణాలు కోల్పోయిన కామ్రేడ్ సాకేత్‌ను అక్కడి జనం ప్రత్యేకించి స్మరించుకున్నారు.

దేశ వ్యాప్తంగా విప్లవోద్యమాన్ని కాపాడుకుంటూ, పటిష్టపరిచి విస్తరింపచేసే లక్ష్యంతో ఆయా డివిజనల్ కమిటీలు విప్లవ ప్రజలలోకి విప్లవ సందేశాన్ని తీసుకువెళ్లాయి. మాడ్ డివిజన్‌లోని అన్ని గ్రామాలలో గల విప్లవ నిర్మాణాల నాయకత్వంలో విప్లవ ప్రజలు శత్రు కదలికల మధ్య స్మృతి వారంలో తమకు వీలైన రోజును ఎంచుకొని అమరుల సంస్మరణ సభను జరుపుకున్నారు. ఇంద్రావతి ఏరియాలో వేలాది మంది ప్రజలు జమై గడచిన యేడాది కాలంలో తమ ప్రాంతంలో తమ కోసం తమ మధ్య పని చేస్తూ కోవర్టు కుట్రలకు బలైన కామ్రేడ్ రాంసింగ్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

గడ్‌చిరోలీ జిల్లాలో ప్రజలు, విప్లవకారులు తమ డివిజన్‌లో నవంబర్ 13నాడు రక్తసిక్తమైన పొరేవాలో చోటుచేసుకున్న అసాధారణ త్యాగాలను స్మరించుకున్నారు. ఆ రోజు వందలాది సీ-60 కమాండో బలగాలతో పోరాడుతూ భారత నూతన ప్రజాతంత్ర విప్లవమార్గంలో 28 మంది కామ్రేడ్స్ తమ నులివెచ్చని నెత్తుర్లను ధారపోశారు. వారందరికి పేరుపేరున విప్లవ జోహార్లర్పించారు.

దర్భాలో మున్నీ, లక్ష్మా, అర్జున్, మంజుల, గంగీలను స్మరించుకున్నారు. ఆర్.కే.బీ డివిజన్, పశ్చిమ బస్తర్ లలోకూడ ప్రజలు యధావిధిగా అమరుల సంస్మరణ సభను జరుపుకోవడమే కాకుండా ఈ యేటి విశిష్టత గురించి ప్రత్యేకంగా చెప్పుకున్నారు. భారత విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలిస్తామని హిందుత్వ ప్రభుత్వాలు ఉవ్విళ్లూరుతూ చేపడుతున్న దీర్ఘకాల, స్వల్పకాల సైనిక అణచివేత కేంపెయిన్‌లను అసమాన త్యాగాలతో ఎదుర్కొంటూ విప్లవోద్యమాన్ని కాపాడిన అమరుల నెత్తుటి త్యాగాలు వృధా పోవని దండకారణ్యం శపథం చేసింది. ❍

## తెలంగాణ, ఏఓబీలలో అమరుల సంస్మరణ వారాన్ని పాటించిన ప్రజలకు జేజేలు

గడచిన రెండు దశాబ్దాలకు పైగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విప్లవోద్యమ నిర్మూలనకు ప్రత్యేక పథకాలను చేపడుతూ సైనిక దాడులను ముమ్మరం చేసి కొనసాగిస్తున్నాయి. మన్యం అడవులను జల్లెడ పడుతూ దండకారణ్య సరిహద్దుల వరకు ఖాకీ వనంగా మార్చారు. అక్కడి గెరిల్లాల గురించి ఏ కొద్ది సమాచారం తెలిసినా ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో దాడులు నిర్వహిస్తూ అనేక మంది విప్లవకారులను హత్య చేశారు. ఆ బలగాలు చాలడం లేదనీ నూతనంగా దమన్ వాహిని ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. మావోయిస్టు రహిత మన్యం (ఆంధ్రప్రదేశ్) చేయాలనే సంకల్పంతో ఎడతెరిపి లేని దాడులకు దిగుతున్నారు. నూతనంగా దమన్ వాహిని పేరుతో ఒక కొత్త కమాండో బలగాన్ని సరిహద్దులలో ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ గడచిన యేడాది కాలంలో ప్రజల కోసం ప్రాణాలర్పించి విప్లవకారులను పోలీసు దాడుల మధ్య దాగుడుమూత లాడుతూ ప్రజలు సంస్మరించుకున్నారు.

తెలంగాణలోకి మావోయిస్టులను రాకుండా అడ్డుకుంటామనీ ఆ రాష్ట్ర పోలీసులు సరిహద్దులను మూసివేస్తు కొత్త పోలీసు స్టేషన్‌లు, క్యాంపులతో నింపేస్తూ ఖాకీల కంచెలు నాటుతున్నారు. కొత్తగా ఎన్.ఎస్.జీ బలగాలను తెచ్చి సరిహద్దు అడవులను జల్లెడ పట్టడానికి మోహరించారు.

గత అక్టోబర్ 25న సరిహద్దులలోని ములుగు జిల్లా భీమదేవర అడవులలో గ్రేహౌండ్స్ పోలీసు కమాండోలు జరిపిన కాల్పులలో ముగ్గురు కామ్రేడ్స్ కామ్రేడ్స్ దామా, కల్లు (పూనెం బదురు), సంతోష్ (సోడి రామాలు) అమరులయ్యారు. ఆ తరువాత అదే ప్రాంతంలోని కాంగ్ తోంగ్ వద్ద తిరిగి గ్రేహౌండ్స్ పోలీసు కమాండోలతోనే 18 జనవరి 2022 నాడు జరిగిన మరో ఎన్కౌంటర్‌లో కామ్రేడ్స్ శాంతా (గోంసె సింగి), బుచ్చన్న (కొమ్ముల నరేశ్), కైలాస్ (కోవాసి ముయ్యాల్)లు అమరులయ్యారు. తెలంగాణ మైదానాలలో, పట్టణాలలో పోలీసులు తీవ్రమైన గాలింపులు జరుపుతూ, రోడ్లను దిగ్బంధిస్తూ జూలై 28 ని అడ్డుకోవడానికి ముమ్మరమైన చర్యలను చేపట్టారు. అయినప్పటికీ సరిహద్దులలోని గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలతో తెలంగాణ కామ్రేడ్స్ అమరుల త్యాగాలను పంచుకున్నారు. వారిలో గత 14 అక్టోబర్ నాడు తమ మధ్య అంత్య క్రియలు జరుపుకున్న జనం కామ్రేడ్ సాకేత్ అమరత్వాన్ని గుర్తు చేసుకొని కన్నీరు కార్చి ఆయన విప్లవ సేవలను ప్రత్యేకంగా స్మరించుకున్నారు. ❍

---

## యం.యం.సీ డివిజన్:

## పారేవా అడవులలో నెత్తుర్లు ధారపోసిన వీరయోధులకు వినమ్ర శ్రద్ధాంజలి

అమరుల స్మృతివారాన్ని పాటించాలనీ యంయంసీ జోన్ పార్టీ పిలుపునిచ్చింది. దానితో అక్కడి పార్టీ కార్యకర్తలు, విప్లవ ప్రజా సంఘాలు, విప్లవ ప్రజలు 28 జూలై నుండి 3 ఆగస్టు వరకు అమరుల వారాన్ని పాటించారు. తమ ప్రియ నేత అమరుడు కామ్రేడ్ జీవాదా (మిలింద్ తేల్‌తుంబ్డే) సహ అమరులందరి స్మృతిలో అనేక గ్రామాలలో స్థూపాలు నిర్మించుకున్నారు. పార్టీ అందచేసిన కరపత్రాలు, బుక్‌లెట్‌ల ద్వారా అమరుల ముఖ్యంగా పార్టీ సంస్థాపక నేతలు కామ్రేడ్స్ చారుమజుందార్ (50వ వర్ధంతి), కన్హయ్ ఛటర్జీ (40వ వర్ధంతి)ల జీవిత చరిత్రలు తెలుసుకున్నారు. యంయంసీ జోన్ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ జోన్ కార్యదర్శి కామ్రేడ్ మిలింద్ తేల్తుంబ్డే విప్లవ ప్రస్తానం గురించి విడుదల చేసిన ప్రత్యేక బుక్‌లెట్ ద్వారా ఆ కామ్రేడ్ మహత్తర విప్లవ సేవలను తెలుసుకోగలిగారు. అలాగే ఆ జోన్‌లో గడచిన సంవత్సర కాలంలో ఆశయాల సాధనలో అసువులు బాసిన ప్రజా వీరులందరికి పేరుపేరున విప్లవ జోహార్లర్పించారు. ముఖ్యంగా బాలాఘాట్ జిల్లాలో జూన్ 23 నాడు జరిగిన పోలీసు కాల్పులలో అమరులైన కామ్రేడ్స్ నగేష్ (రాజు తులావీ)తో పాటు మరో ఇద్దరు కామ్రేడ్స్‌ను గుర్తు చేసుకున్నారు. పోలీసులు వారి కార్యకలాపాలను భగ్నం చేయడానికి మాండ్లా, డిండోరీ, బాలాఘాట్, రాజ్‌నంద్‌గాం, దేవ్‌రీ (మహారాష్ట్ర) జిల్లాలో ఎక్కడికక్కడే గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. అడవులలో జనవాహిని అమరులను స్మరిస్తుంటే పోలీసులు రోడ్లను దిగ్బంధనం చేశారు.

---

### ☆"అమరులను స్మరించండి, నెత్తుటి ఋణం తీర్చుకోండి"☆

భారత నూతన ప్రజాస్వామిక విప్లవ వైతాళికులు కామ్రేడ్స్ చారుమజుందార్ 50వ వర్ధంతి, కన్హయ ఛటర్జీ 40వ వర్ధంతి సందర్భంగా విద్యార్థి విప్లవ వేదిక వర్తమాన విప్లవోద్యమంలో అమరులైన వారి స్మృతిలో ప్రదర్శనలను నిర్వహించింది. భారత జైళ్లలో మగ్గుతున్న వారిని విడుదల చేయాలనీ డిమాండ్ చేసింది. త్రుణముల్-బీజేపీ జెండాలను తగులపెట్టి 28 జులై రోజు విద్యార్థులు పూర్వ విప్లవ నినాదాన్ని ఎత్తిపడుతూ శపథం చేశారు. "అమరులను స్మరించండి, నెత్తుటి ఋణం తీర్చుకోండి". సమావేశం చివరన కార్మిక వర్గ అంతర్జాతీయ గీతం 'ఇంటర్నేషనల్'' ఆలపించారు. ❍

(50వ పేజీ తరువాయి.....)

చేస్తున్నాయి. వివిధ స్పెషల్ ఏరియా/స్పెషల్ జోన్/రాష్ట్రాల ప్లీనాల సమీక్షలు, కర్తవ్యాలపై తమ కేడర్లకు ఎడ్యుకేషన్ అందించారు. పార్టీ డాక్యుమెంట్లు – 'భారతదేశంలో ఉత్పత్తి సంబంధాలలో మార్పులు–మన రాజకీయ కార్యక్రమం' (ఎంఓపీ), 'భారతదేశంలో జాతుల సమస్య–మన దృక్పథం', 'కేంద్రకమిటీ రాజకీయ నిర్మాణ సమీక్ష' (సీసీ పీఓఆర్)పై ఎడ్యుకేషన్‌ను కింది వరకు అందించేందుకు వ్యక్తిగత అధ్యయనం, అధ్యయన శిబిరాలు, శిక్షణా తరగతుల ప్రక్రియ కొనసాగుతున్నది.

నష్టాలను దృష్టిలో పెట్టుకుని వాటి నివారణకై 2022 జనవరిలో మన పార్టీ పొలిట్‌బ్యూరో (పీబీ) ఒక సర్క్యులర్ విడుదల చేసింది. శత్రు వ్యూహాత్మక ఎత్తుగడల పథకాన్ని అధ్యయనం చేయడంలో, అర్థం చేసుకోవడంలో, మన ఆచరణలో కొనసాగుతున్న బలహీనతలను, లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడానికి, అధిగమించడానికి నిర్దిష్టంగా, సంఘటనల వారీగా కింది నుంచి సమీక్షలు జరిపి గుణపాఠాలు తీసుకోవాలని, వాటిని దృఢంగా అమలు చేయాలని పిలుపునిచ్చింది.

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కోబాడ్ ఘేండీ పార్టీకీ, ఎంఎల్ఎం విప్లవ సిద్ధాంతానికి, విప్లవోద్యమానికి ద్రోహం చేసి 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం–ఎ ప్రిజన్ మెమొయిర్' పేరుతో విడుదల చేసిన పుస్తకానికి జవాబునిస్తూ కేంద్రకమిటీ ఒక సైద్ధాంతిక బుక్‌లెట్ విడుదల చేసింది. కోబాడ్ పుస్తకాన్ని ఒక విద్రోహి దస్తావేజుగా ఖరారు చేసింది. ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది. పార్టీ కేంద్రకమిటీ సభ్యుడిగా ఉంటూ అరెస్టయ్యాక విప్లవ విద్రోహిగా మారిన కోబాడ్‌ను నెగెటివ్ టీచర్‌గా తీసుకోవాలని మన కేంద్రకమిటీ పిలుపునిచ్చింది.

ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమ చరిత్రలో సాంస్కృతిక రంగంలో తనదైన రీతిలో విప్లవాత్మక పాత్రను నిర్వహించిన, ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించుకున్న జననాట్యమండలి చరిత్రను పార్టీ ప్రచురించింది. పార్టీ ప్రచార, ఆందోళనా కార్యక్రమాలలో కొంత మార్పు వస్తున్నది. సోషల్ మీడియాను కొంతవరకు వినియోగించుకుంటున్నది. పార్టీ కేంద్ర పత్రికలను, ఆయా రాష్ట్రాల పత్రికలను సకాలంలో విడుదల చేయడంలో సాపేక్షికంగా మెరుగుదల ఉంది. పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాల ముగింపుగా సావనీర్, అవామీ జంగ్ ప్రత్యేక సంచికతో పాటు వివిధ రాష్ట్రాల పత్రికల ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి.

ఈ సంవత్సర కాలంలో మన కేంద్రకమిటీ అంతర్జాతీయ విప్లవ కార్మికోద్యమ రంగంలో వివిధ రూపాలలో తన కృషిని విస్తరించింది. 'నవంబర్ 24 యాక్షన్ డే'పై భారత ప్రజాయుద్ధ సంఘీభావ అంతర్జాతీయ కమిటీ (ICSPWI) పిలుపుకు, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం, తదితర విప్లవ దినాలకు అంతర్జాతీయ మద్దతు కూడగట్టడానికి కృషి చేసింది. మార్చి 29 ఎన్‌పీఏ 53వ స్థాపనా వార్షికోత్సవాల సందర్భంగా ఫిలిప్పీన్స్ విప్లవోద్యమానికి సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ యుద్ధంపై మన పార్టీ వైఖరిని ప్రపంచ ప్రజల ముందుంచింది. ప్రపంచ కార్మికవర్గ దీక్షా దినం 'మే డే' (మే 1) సందర్భంగా మన కేంద్రకమిటీ విడుదల చేసిన ప్రకటనపై వివిధ దేశాలలోని 13 ఎంఎల్ఎం పార్టీలు తమ ఆమోదం తెలపడంతో అది సంయుక్త ప్రకటనగా మారింది. జులై 1న భారత ప్రజాయుద్ధ సంఘీభావ అంతర్జాతీయ కమిటీ (ICSPWI) సమావేశానికి, జులై 2–3లలో జరిగిన ఎంఎల్ఎం పార్టీల అంతర్జాతీయ సమావేశానికి మన కేంద్రకమిటీ సందేశాన్ని పంపింది. మన పార్టీ డాక్యుమెంటు 'కార్మికవర్గ అంతర్జాతీయ సంస్థ నిర్మాణంపై మన పార్టీ వైఖరి'ని ఆ సమావేశాల ముందుంచింది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా ఎంఎల్ఎం పార్టీలు సమైక్య కార్యాచరణకు పూనుకుంటూనే, అంతర్జాతీయ సంస్థ నిర్మాణంపై ఉమ్మడి అవగాహనను రూపొందించుకునే దిశలో కృషిని కొనసాగించాలి

**పీఎల్‌జీఏ:** ఈ సంవత్సర కాలంలో మన పార్టీ నాయకత్వంలో గెరిల్లా ప్రాంతాలలో పీఎల్‌జీఏ బలగాలు భీషణ శత్రు ప్రహార్ దాడిని సాహసోపేతంగా తిప్పికొట్టడానికి తరతమ స్థాయిల్లో గెరిల్లాయుద్ధం కొనసాగించాయి. ఝార్ఖండ్‌లో మనోహర్‌పుర్ ఎంఎల్ఏ సెక్యూరిటీ గార్డులపై దాడిలో ఇద్దరు బాడీగార్డుల నిర్మూలన, మూడు ఏకే రైఫిల్స్ స్వాధీనం, ఒడిశాలో నువాపాడ–పాతధార సర్‌ప్రైజ్ ఆంబుష్‌లో ఇద్దరు ఏఎస్ఐలతో పాటు ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్ల నిర్మూలన, ఏడుగురు జవాన్లను గాయపరచడం, మూడు ఏకే రైఫిల్స్ స్వాధీనం వంటి కొన్ని ముఖ్యమైన గెరిల్లా చర్యలు జరిగాయి. దండకారణ్యంలో వివిధ గెరిల్లా చర్యలలో 9 మంది పారామిలిటరీ, స్పెషల్ పోలీసులను ఖతం చేయగా, 34 మంది పారామిలిటరీ, స్పెషల్ పోలీసులను గాయపరిచారు. గత సంవత్సర కాలంలో వివిధ గెరిల్లా ప్రాంతాలలో పీఎల్‌జీఏ బలగాలు నిర్వహించిన గెరిల్లా చర్యలలో 13 మంది పారామిలిటరీ, కమాండో, స్పెషల్ పోలీసులను నిర్మూలించి, 54 మంది పారామిలటరీ, కమాండో, స్పెషల్ పోలీసులను గాయపరిచారు. ప్రజా వ్యతిరేకులైన ఐదుగురు రాజకీయ నాయకులను, 34 మంది పోలీసు ఇన్‌ఫార్మర్లను, ఇద్దరు విప్లవ విద్రోహులను, ఒక ప్రజా శత్రువును నిర్మూలించారు. గెరిల్లాయుద్ధంలో సాధించిన ఈ విజయాలు విప్లవోత్సాహాన్ని పెంపొందించడానికి, శత్రు దాడిని ఒక మేరకు నిలవరించడానికి తోడ్పడ్డాయి.

**ఐక్యసంఘటన:** దేశంలో గత ఐదు సంవత్సరాలుగా కొనసాగుతున్న అనేక ప్రజా ఉద్యమాలు దేశవ్యాపిత 'ప్రజా ఉద్యమ వెల్లువ'గా రూపొందుతాయని 2021 జనవరిలో మన కేంద్రకమిటీ అంచనా వేసింది. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా దేశ రాజధాని దిల్లీ కేంద్రంగా ఒక సంవత్సరానికి పైగా జరిగిన రైతాంగ పోరాటంలో మన పార్టీ శక్తిమేరకు భాగమైంది. దేశంలోని

కార్మికులు, విద్యార్థులు, ప్రజాస్వామిక శక్తులు, యావత్తు పీడిత వర్గాల, సెక్షన్ల, జాతుల ప్రజల మద్దతుతో రైతాంగం సమరశీలంగా కొనసాగించిన పోరాట ఫలితంగా మోదీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ పోరాట విజయం ఐక్యసంఘటనా రంగంలో మన పార్టీకి ఒక మంచి అనుభవాన్ని అందించింది.

రాజ్యహింసకు వ్యతిరేకంగా, కార్పొరేట్ కంపెనీల రక్షణ కోసం మోహరించిన లక్షలాది పోలీసు బలగాలను, క్యాంపులను ఉపసంహరించాలని, భీమాకోరేగాం వంటి పలు కుట్ర కేసులలో జైళ్లలో బంధించిన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, 'ఉపా' వంటి క్రూరమైన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు విప్లవోద్యమ ప్రాంతాలలో నిరవధికంగా మిలిటెంటు పోరాటాలు పెల్లుబికాయి. ప్రత్యేకించి 'జల్-జంగల్-జమీన్'పై ఆదివాసుల, పీడిత ప్రజల అధికారం కోసం, ఆదివాసీ ప్రాంతాలలో 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్‌ను అమలు చేయాలనీ, గ్రామసభలకు అధికారాలు ఇవ్వాలనీ, మూలవాసుల-ఆదివాసుల ప్రాంతాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ, అటవీ సంరక్షణ చట్టం-1980ని నీరుగార్చే ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా, ఆదివాసీ ప్రాంతాలలో 'మావోయిస్టులను నిర్మూలించే' పేరుతో విచక్షణారహితంగా జరుపుతున్న డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా, 'బస్తర్‌లో నరసంహారాలు ఆపండి', 'వీటికి బాధ్యులైన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించండి' అని డిమాండు చేస్తూ అనేక చోట్ల వేలాది మంది ప్రజలు పోరాడుతున్నారు. ప్రత్యేకించి దండకారణ్యంలో ఆదివాసీ ప్రజలు విశాల ఐక్యసంఘటనా వేదిక ఏర్పరచుకుని దాని ఆధ్వర్యంలో సిలింగేర్‌లో పోలీసు క్యాంపులకు, అత్యాచారాలకు, హత్యాకాండలకు వ్యతిరేకంగా మిలిటెంటు పోరాటం ఒక సంవత్సర కాలంగా నిరంతరాయంగా కొనసాగుతోంది. దీనికి మద్దతుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రమంతటా సంఘీభావ ఉద్యమం విస్తరించడమే కాకుండా దేశంలోనూ, అంతర్జాతీయంగానూ మద్దతును కూడగట్టడంలో ఒక నమూనాగా నిలిచింది. పోడుభూముల పరిరక్షణ కోసం తెలంగాణలో ఆదివాసులు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారు. అటవీ ప్రాంతాలలో ఫారెస్టు అధికారుల దాడులకు వ్యతిరేకంగా ప్రజలు కదిలారు. కొన్ని ప్రాంతాలలో అటవీ భూములు, బంజరు భూముల స్వాధీన పోరాటాలకు పార్టీ నాయకత్వం వహించింది. రైతుల సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజలను పోరాటాలలోకి కదిలించింది. ఈ పోరాటాల క్రమంలో సాయుధంగా రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకునే రాజకీయాలను వేర్వేరు రూపాలలో ప్రజలకు అందించేందుకు పార్టీ కృషి చేసింది.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకుని వర్గ పోరాట జ్వాలలను సృష్టించడానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పెద్దెత్తున మాస్‌వర్క్ చేయడం తప్పనిసరి అవసరం. పీడిత వర్గాల, సెక్షన్ల, జాతుల ప్రజలను రాజకీయంగా జాగృతం చేసి సంఘటితం చేయకుండా, వర్గ పోరాట జ్వాలల్ని రగిలించకుండా పార్టీ-పీఎల్‌జీఏ-ఐక్యసంఘటన బలోపేతం కావు, విప్లవ విజయం ఉండదు, కార్మికవర్గ అంతర్జాతీయ కర్తవ్యాలను సమరశీలంగా నిర్వహించలేం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమీకరణ, పోరాటాలు, శత్రుదాడికి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన-సాయుధ ప్రతిఘటన, ప్రజాయుద్ధం లేకుండా ప్రజా విజయాలను వేటినీ కాపాడుకోలేం. దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా ద్వారానే అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి సాయుధ వ్యవసాయక విప్లవం ఇరుసుగా కలిగిన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయగలం. తద్వారానే దోపిడీ పీడన అణచివేత వివక్షలకు తావులేని నూతన ప్రజాస్వామిక భారతదేశాన్ని స్థాపించగలుగుతాం. ఈ అవగాహనతో ఆత్మవిశ్వాసంతో దృఢంగా ముందుకు సాగుదాం

☆ దండకారణ్యం, బిహార్-ఝార్ఖండ్, తూర్పు బిహార్-ఈశాన్య ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా చేసే లక్ష్యంతో పని చేయండి!

☆ ప్రజాపునాదిని పెంపొందించండి!

☆ పార్టీనీ, పీఎల్‌జీఏ, విప్లవ ప్రజా నిర్మాణాలను బలోపేతం చేయండి!

☆ సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!

☆ గెరిల్లాయుద్ధాన్ని-ప్రజాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయండి!

☆ శత్రు వ్యూహాత్మక 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడించండి! విప్లవోద్యమాన్ని పురోగమింపజేయండి!

☆ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా మిలిటెంటు పోరాటాలు నిర్మించండి!

☆ బూటకపు 'న్యూ ఇండియా' కాదు! నూతన ప్రజాస్వామిక ఇండియా కావాలి!

☆ కార్మికవర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి!

☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!

☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

**విప్లవాభినందనలతో**

**కేంద్ర కమిటీ**

**తేదీ : అగస్టు 13, 2022**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

# 2022 సెప్టెంబర్ 21 నుండి 27 వరకు పార్టీ 18వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో, దృఢ సంకల్పంతో నిర్వహించుకుందాం!

## ప్రజాపునాదిని పెంచుకుంటూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేద్దాం! శత్రు వ్యూహాత్మక 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడిద్దాం!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

మన దేశంలో కుళ్లిపోయిన అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేయడం, ప్రపంచవ్యాప్తంగా సోషలిజం-కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో కృషి చేయడం - ఈ మహత్తర లక్ష్యాల సాధనకై దృఢసంకల్పంతో కృషి చేస్తున్న మన పార్టీనీ, విప్లవోద్యమాన్ని నిర్మూలించే ఉద్దేశంతో శత్రువు అమలు చేస్తున్న 'సమాధాన్'-ప్రహార్ దాడులను ధైర్యసాహసాలతో ఎదుర్కొంటూ ఈ సంవత్సర కాలంలో 124 మంది కామ్రేడ్స్ అమరులైనారు. వీరిలో 30 మంది మహిళా వీరయోధులు వున్నారు. ఈ అమరులలో మన కేంద్రకమిటీ, పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రామకృష్ణ (అక్కిరాజు హరగోపాల్, సాకేత్), కేంద్రకమిటీ సభ్యులు, మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ ఎస్‌జెడ్‌సీ కార్యదర్శి కామ్రేడ్ దీపక్ (మిలింద్ తేల్‌తుమ్డే), డీకే ఎస్‌జెడ్‌సీ సెక్రటేరియెట్ సభ్యురాలు కామ్రేడ్ నర్మద (ఉప్పుగంటి నిర్మల), బీజే సాక్ సెక్రటేరియెట్ సభ్యులు కామ్రేడ్ రూపేష్ (సందీప్ యాదవ్), 13 మంది జెడ్‌సీ/డీవీసీ/డీసీ సభ్యులు, 30 మంది ఏసీ/పీపీసీ సభ్యులు, 25 మంది పార్టీ/పీఎల్‌జీఏ సభ్యులు, 27 మంది ప్రజా నిర్మాణాల కార్యకర్తలు ఉన్నారు. మరో 25 మంది కామ్రేడ్స్ వివరాలు అందవలసి ఉంది. వీరితో పాటు దేశవ్యాప్తంగా బహిరంగ ప్రజా ఉద్యమాలలో పనిచేసే పలువురు విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామిక ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, విప్లవ సానుభూతిపరులు, మిత్రులు కన్నుమూసారు. పార్టీ 18వ వార్షికోత్సవ సందర్భంగా, మన పార్టీ ప్రియతమ సంస్థాపక నాయకులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హాయ్ చటర్జీలతో పాటు, ప్రజల విముక్తి కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరులందరికీ కేంద్రకమిటీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లర్పిస్తున్నది.

పెరూ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ గొంజాలో, ఫిలిప్పైన్స్ ఎన్‌పీఏ అధికార ప్రతినిధి కామ్రేడ్ కా ఓరిస్, గలీసియా మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ సంస్థాపక నాయకుడు కామ్రేడ్ మార్టిన్ నయాలతో పాటు పలువురు నాయకత్వ కామ్రేడ్స్ అమరత్వం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి చాలా నష్టాన్ని కలిగించింది. అమరులు నెలకొల్పిన కార్మికవర్గ ఆదర్శాల నుండి ప్రేరణ పొందుతూ, వారి నిస్వార్థ త్యాగాలను ఎత్తిపడుతూ, వారు నడచిన విప్లవ మార్గంలో దృఢంగా నిలబడి అంతిమ లక్ష్యం సాధించే వైపుగా ముందుకు సాగుతూ చివరి శ్వాస వరకు పోరాడుదామని శపథం చేద్దాం.

ఈ సంవత్సర కాలంలో పోరాటంలో గాయపడిన వీరయోధులందరి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తోంది. వారు త్వరగా కోలుకుని ప్రజాయుద్ధ మైదానంలోకి దుముకుతారని కేంద్రకమిటీ ప్రగాఢంగా విశ్వసిస్తోంది. ఈ కాలంలో మన పార్టీ సీనియర్ కామ్రేడ్, పొలిట్ బ్యూరో సభ్యులు, తూర్పు రీజినల్ బ్యూరో కార్యదర్శి కామ్రేడ్ కిషన్ దా, సీసీ సభ్యులు కామ్రేడ్స్ షీలా దీ, కంచన్ దా, కృష్ణమూర్తి, జశ్‌పాల్ జీ అరెస్టులు జరిగాయి. వీరి అరెస్టులు భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేసే పనిని నెగెటివ్‌గా ప్రభావితం చేస్తున్నాయి. వీరంతా కారాగారాలను పోరాట కేంద్రాలుగా మార్చుతూ విప్లవ పతాకను సమున్నతంగా ఎత్తిపడుతున్నారు. ఆ కామ్రేడ్స్ అందరికీ కేంద్రకమిటీ విప్లవ జేజేలు తెలుపుతున్నది. వారు త్వరగా జైళ్ల నుండి విడుదలయ్యేలా వీలైన అన్ని ప్రయత్నాలు చేస్తామని భరోసా ఇస్తోంది.

కేంద్రకమిటీ పార్టీ 17వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాల్లోని నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా శత్రు 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఎదుర్కొంటూ విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేసేందుకు కర్తవ్యాలను రూపొందించింది. ఈ కర్తవ్యాల సాధనలో గడచిన సంవత్సర కాలంగా విభిన్న రంగాలలో మనం సాధించిన అభివృద్ధిని, ఫలితాలను చూద్దాం.

**పార్టీ:** 2021 జనవరిలో మన కేంద్రకమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంపై ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా పై నుంచి కింది వరకు మన పార్టీ, పీఎల్‌జీఏ, విప్లవ ప్రజా నిర్మాణాలు కృషి చేసాయి. పార్టీ పంథాపై, ఎత్తుగడలపై ఆధారపడి పై నుండి కింది వరకు పార్టీ శ్రేణులన్నింటినీ, పీఎల్‌జీఏను, విప్లవ ప్రజా నిర్మాణాలను సమైక్యపరిచేందుకు, వాటిని అశేష ప్రజానీకంలోకి తీసుకెళ్లేందుకు, బలమైన సంఘటిత శక్తిగా మార్చేందుకు కొంత కృషి చేసినాం. అయితే పార్టీని సమైక్య భావం, సమైక్య కార్యాచరణలతో, క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో, పారుబోతుతనాన్ని అరికట్టడంలో కమ్యూనిస్టు విలువల్ని పెంపొందింపజేయడంలో చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉంది.

ఈ సంవత్సర కాలంలో పార్టీ సంఘటితీకరణ క్యాంపెయిన్ కొనసాగింది. వివిధ పార్టీ కమిటీలు నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా సర్క్యులర్లు విడుదల చేసి సంఘటితీకరణ కార్యక్రమాన్ని అమలు

(తరువాయి 48వ పేజీలో.....)